
విశాలాంధ్ర అంతటా విజయ విహారం చేస్తున్న చిత్రం!





సుందర్‌లాల్ నహతా సమర్పించు
రాజ్యం ప్రొడక్షన్స్
రంగేళిరాజా
నిర్మాతలు
శ్రీధరరావు - రాజ్యం
దర్శకత్వం
సి. యస్. రావు B.A (LITT)
MOULIS

సచిత్ర మాసపత్రిక

63/1, సౌత్ వెస్ట్ బోగ్‌రోడ్,
టి. నగర్, మద్రాసు-17.
ఫోన్ : 442001

విడి ప్రతి వెల
1 రూపాయి

ఏడాది చందా
పన్నెండు రూపాయలు

సంపుటి 9
మార్చి 1971
సంచిక 3

సంస్థాపకులు :
కీ॥ శే॥ **వి. వి. రాఘవయ్య**

మేనేజింగ్ ఎడిటర్:
శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

Edited and Published by Smt. V. Leelavaty and Printed by K. Damodaram at Sri Kala Printers, 83, Lake view Road, Madras-33

ముఖచిత్రం
పి. యస్. ఆర్. పిక్చర్స్
'విక్రమార్క విజయం'లో
నటసార్వభౌమ ఎస్. వి. ఆర్.

తొలి మాట

I am Raghaviah of Jyoti అని అంటూ వుండే శ్రీ రాఘవయ్యగారి మరణ వార్త విని వారి అభిమానులు, పత్రికాభిమానులు పత్రిక నడుపుటకు తోడ్పడు వివిధ రంగముల వారు, స్నేహితులు, బంధువులు అందరూ వారి, వారి సానుభూతిని లేఖల ద్వారా, Personal గాను వ్యక్తపరచినారు. వారందరికీ నా కృతజ్ఞతలు.

చాలామంది మిత్రులు, బంధువులు, అభిమాన పాఠకులు రచయిత (త్రు) లు రాఘవయ్యగారు లేకపోయినా మీరు నిర్వహించండి, మీకు మావలన పొంద గలిగే సహాయాన్ని తప్పక అందివ్వగలమని ప్రోత్సహించారు. ఆ ధైర్యంతోనే, నేను నా వ్యక్తిగత దుఃఖాన్ని ఒక ప్రక్కకు నెట్టి యీ సాధనకు పూనుకొన్నాను. అందుకు అందరూ ఎల్లప్పుడూ ఇదే విధమయిన ప్రేమానురాగములతో సహకరించగలరని నమ్ముచున్నాను.

వారు లేనప్పటికీ, లేని లోటు లేకుండగ వారి 'బిడ్డ" అయిన జ్యోతిని కాపాడి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలన్నదే నా ఆశయం. దానికి అందరూ నాకు చేయూత నివ్వగలరని విశ్వసిస్తున్నాను.

శ్రీ ధనికొండగారన్నట్లు వారికి మానవుల ఆహ్వానముకంటే మృత్యుదేవత ఆహ్వానాన్ని మన్నించడం పయినే ప్రీతిగలిగి ఉంటుంది. అందుకే ఎప్పుడూ నాకు 74 సం॥ల ఆయుష్షు అనే మనిషి 42 సం॥లకే సరిపెట్టుకొన్నారు.

ఈ సంచికకు తొలి పలుకు యీ విధముగా నేను వ్రాయవలసి వచ్చినందుకు నా బాధను తెలియ జేయుటకు నాకున్న భాషాజ్ఞానము చాలదు.

ఇంతకు ముందు వాగ్దానాలు చేసి చేయటములో అంత Progress చూపించ లేక పోయారు, దానికి సం॥గా వారు అస్వస్థతగా ఉండుటయే.

ఏప్రియలు నుండి ప్రతినెలా మొదటి తేదీకే జ్యోతి వెలువడుతుంది. జనవరిలో మొదలు పెట్టామన్న సినిమా ప్రత్యేకత ఏప్రియలునుండి చూడబోతున్నారు.

మీ అందరికీ చిరపరచితులు, అభిమానులు, తెలుగు, హిందీ, రంగములలో ఆరి తేరినవారు. దానిని ప్రఖ్యాత డైరెక్టరు శ్రీ ప్రత్యగాత్మగారు నిర్వహించ బోతున్నారు, అమరజ్యోతి శీర్షికలో.

ఇలాగే జ్యోతిని ప్రతి మాసము క్రొత్త, క్రొత్త అలంకరణలతో అలంకరించి మీ ముందుంచగలందుకు సర్వత్రా పాటుపడెదను.

ఉత్తరాలు

శ్రీమతి లీలావతిగారికి,

నమస్కారం!

ఏమని రాయాలో అసలు అర్థం కావడంలేదు. ఎవరూ ఎన్నడూ కలలో ఊహించని, ఊహించుకోలేనిది జరిగింది. పైనున్నవాళ్ళం మేమంతా మీ దుఃఖంలో భాగం పంచుకోగలమే కాని మీ బాధని తీసెయ్యలేం కదా.

మిమ్మల్ని బాధపడవద్దనీ, ధైర్యంగా వుండమని చెప్పడం కూడా అన్యాయం. బాధ సహజం. జరిగినదంతా మర్చిపోవడం కూడా అసంభవం. కాని సాధ్యమైనంతవరకు మరిచిపోతున్నట్టు అనుకోవాలి. భగవంతుడు (ఒకవేళ వుంటే) కూడా తిరిగి పూడ్చలేనంత నష్టం జరిగింది. ఒక సాటి ఆడదానిగా నేను మీ బాధని అర్థం చేసుకోగలను. మీకు చెప్పగలిగే పాటి దాన్ని కాను. కాని మీరు మరీ కృంగిపోకుండా రాఘవయ్యగారు వెలిగించిన 'జ్యోతి'ని శాశ్వతంగా వెలిగేటట్టు చెయ్యండి.

'బీనాదేవి' అసలు మొదటిసారి పత్రికలో కనిపించడం రాఘవయ్యగారి చలవే. కేవలం పత్రికాధిపతులుగా కాక మిమ్మల్నిద్దర్నీ మాకు వ్యక్తిగతంగా తెలుసు కాబట్టి మేము ఎంత బాధపడ్డామో ఎలా చెప్పను? అసలు మేమిద్దరం వద్దామనుకున్నాం. కాని మీరు చాలా దూరంలో వున్నందువల్ల, మా యింట్లో పరిస్థితులు అనుకూలించక రాలేకపోయాము.

మీ పిల్లలు క్షేమం అనుకుంటాను. మీరు వాళ్ళకి రాఘవయ్యగారు లేని లోటు తెలీకుండా పెంచగల మనస్థయిర్యం తెచ్చుకోవాలి. అది తీరని లోటు అయినా తగ్గించగలిగితే చాలు.

నేనొక రచయిత్రిగా కాక ఒక స్నేహితురాలిగా రాస్తున్నాను.

మీరు ఎప్పుడు ఏ పరిస్థితిలో ఏ అవసరం వచ్చినా, అది ఎలాటిదయినా సరే, మీకు 'బీనాదేవి' అనే స్నేహితురాలు వుందని మర్చిపోకండి.

రాఘవయ్యగారి ఋణం మేము తీర్చుకోలేనిది.

జరిగినదానికి దోసెడు సానుభూతి తప్ప ఏ విధంగానూ మీ లోటు భర్తీ చేయలేను.

ఇట్లు
మీ స్నేహితురాలు
వీణాదేవి
అమలాపురం.

'జ్యోతి' సంపాదకులకు.

నమస్కారములు!

'జ్యోతి' అట్టమీద బొమ్మ చూసి ఎంతో మురిసిపోయి. ఆత్రంగా గబగబా చూసేద్దామనుకున్న నేను మొదటి పేజీలోనే ఆగిపోయాను. ఫిబ్రవరి 24 వరకూ వారి నిర్యాణ వార్త నాకు తెలియనే తెలియదు! మొన్నాడు రామకోటిగారి దగ్గరకు వెళ్తే 'మన రాఘవయ్యగారిక లేరు' అని గాద్గదికంగా పలికారు:

అశేషాది 'జ్యోతి' పాఠకుల్లో నేనూ ఒకడిగా రాఘవయ్యగారిని ఎరుగుదును. వారి చేయూతతో ఎందరెందరో రచయితలూ, రచయిత్రులూ వెలుగులోకొచ్చారు. మంచివాళ్ళకీ 'పుణ్యాత్ములకీ చావు త్వరగా వస్తుందంటారు' అది ప్రత్యక్షంగా చూశాము. అయితే భౌతికంగా వారు దూరమైనా, మనందరిలో వారు చిరంజీవి, అమరజీవి!

ఉన్నవ వెంకట హరిగోపాల్,
విశాఖపట్నం.

శ్రీమతి లీలావతమ్మగారికి.

నమస్కృతులు.

కొన్ని కారణాల వలన మిత్రులు రాఘవయ్యగారు పరమపదించారన్న విషయం చాలా ఆలస్యంగా తెలిసింది.

నేను మీకు సానుభూతి చెప్పుకోవటానికి కూడ నన్ను నేను సముదాయించుకోలేని స్థితిలో వున్నాను. ఎందుకంటే రాఘవయ్యగారి అకాల మరణం నాకు వ్యక్తిగతంగా ఎంతో తీర్చలేని భర్తీ చేయలేని లాస్. ఎందుకంటే నన్ను రచయితగా నలుగురూ గుర్తించారంటే అదంతా మిత్రులు రాఘవయ్యగారి సహకారమే.

మద్రాసు వెళ్ళాక ఉత్తరాయణం జరిగింది మాకు. చివరి ఉత్తరంలో 'స్పెషల్ యిష్యూ'లో బిజీగా వున్నాను - మళ్ళీ వ్రాస్తాను అని వ్రాస్తారు.

ఆ ఉత్తరంకోసం యీ క్షణంకోసం ఎదురుచూస్తుండగా నాకీ దుర్వార్త తెలిసింది నమ్మశక్యంగాని వార్త. నమ్మజాలని వార్త. నిజంగా లీలావతమ్మగారూ - నేను మీకు ఎలా సానుభూతి చూపాలో ఎలా నా హృదయంలోని బాధ చెప్పుకోవాలో తెలీటంలేదు. ఎందుకంటే నన్ను ఓదార్చేవాళ్ళు లేరు. మూగగా నేను బాధపడాల్సిందే.

మీరు ధైర్యంగా వుండాలి. జ్యోతి బంతి రోల్ అవుతూనే వుండాలి.

రాఘవయ్యగారి ఆత్మకు శాంతి చేకూరాలి.

నమస్కృతులతో—
మజుందార్.

వెళ్ళిపోయిన ఆ వసంత ఛాయలో

వెక్కిరిస్తోంది ఒకనాటి ఆ అందమైన నవ్వే
నక్కిచూస్తూ వెక్కిరిస్తోంది అందరాని పువ్వే!
చింపివేస్తూంది ఆ వెలితే నా హృదయాన్ని
నింపివేస్తూంది ఆ తలపే నాతో అంధకారాన్ని!
నిజంగా తెలియలేనప్పుడు వున్నాను నీలోనే అని
సమంగా తెల్సుకున్నా నిప్పుడు గాలిలో దీపాన్ని అని!
నన్ను విడిచి వెళ్ళిపోయావు కదూ ఎంతో దూరంగా
కన్ను తెరచి మూసేసరికి మిగల్లేదు నాకు నువ్వుగా!
కలబడ్డాను ఇపుడె కష్టాలతో విసురుగా!
నిలబడ్డాను మిగిలిన నీ జ్ఞాపకాల ఆసరాగా
వస్తాను నీ కోసం వెతుకుతూ ఎన్ని జగాలైనా!
చెప్తాను మరువలేను నిన్నని ఎన్ని యుగాలైనా
చేశావు నువ్వే వాస్తవాలుగా నా మధురోహల్ని!
చేశావు నువ్వెళ్ళిపోయి నివాసంగా నాకు చీకటి గుహల్ని,
వచ్చేస్తా నీతో భరించలే నీ భయంకర బాధని!
చెప్పేస్తా వీడ్కోలు, భరించలేని విపరీత వ్యధకి
నవ్వుతున్నావా నా అశక్తత చూసి!
అవును నే అందుకోలేను నీ వేగాన్ని,
బ్రతుకుతాను నిన్ను తలుచుకుంటూ!
నీ చిహ్నాలని చూసుకుంటూ!
బతుకుతాను నిన్ను నాలో మలుచుకుంటూ.
ఆ నా వసంత మేర్పరచిన ఛాయలో....

—రచన: సత్యభామ


ఆకలి
సుమన్

సింహాద్రి నడుం విరిగిన తడికెను తన్నాడు విసురుగా అది వెనక్కి విరుచుకు పడింది. రాజమ్మ నులక మంచం మీదనుంచి లేచి కూర్చుంది.

''కూడు ఏమైనా వుందే'' అడిగాడు సింహాద్రి.

''నేదు'' రాజమ్మ ఠకీమని జవాబిచ్చింది. సింహాద్రికి సహనం చచ్చిపోయింది.

''పొద్దున శేరు నూకల కూడు పొద్దుకూకేలకి మింగేసేవే?''

''ముగ్గురం తినగా యింతుంటే పోరగాడు తిన్నాడు.''

సింహాద్రి ఏమీ అన లేదు. కడుపులో మండుతోంది. పైసా లేదు. కాంట్రాక్టర్ ఎదవ పొద్దోడిసిన కాడ్నుంచి పని చేయించుకొని 'రేపురా' పొమ్మన్నాడు.

''కుండలో ఏమన్నా వుందేమో సూడే'' ఈసారి సింహాద్రి మెత్తగా అన్నాడు.

''నేదు. నేను అబద్ధం ఆడతానా?'' రాజమ్మ ధీమాగా అంది.

సింహాద్రి రాజమ్మ వంక ఓ సారి చూశాడు. తర్వాత మూలగా గోనెసంచి పరచివున్న కుండని తీసి చూశాడు.

రాజమ్మ గుండె ఝల్లుమంది.

''దొంగనంజా నేదన్నావే?''

''పోరగాడికని వుంచాను'' రాజమ్మ గొణిగింది.

''అది పేరుతో మవ్వు మింగటానికి''

''కాదు అడికే.''

సింహాద్రికి కడుపు మంటతో పాటు కోపం మండింది. రాజమ్మ జుట్టు పట్టుకొని వీపు మీద గుద్దాడు. ''సంపేశాడ్రోయ్'' అని రాజమ్మ ఏడుపు మొదలు పెట్టింది.

''ఏడిశావంటే యింకొకటేత్తాను.''

రాజమ్మ నోరు మూసింది.

కుండలో అన్నం పళ్ళెంలో వేసుకున్నాడు సింహాద్రి. రాజమ్మ సింహాద్రి మీదకు దూకినట్లుగా వెళ్ళి పళ్ళెం అందుకొని ''యిది పోరగాడికే నువ్వు తింటానికి నేదు'' అంది గట్టిగా.

సింహాద్రి నిలబడి రాజమ్మ చేతిలో పళ్లెం లాక్కోబోయాడు. రాజమ్మ పళ్లెం వీపువెనుక దాచుకుంది.

''యిత్తావా? నంపేయనా''' సింహాద్రి అరిచాడు.

''సంపేయ్-నేను యివ్వను.'' రాజమ్మ దృఢంగా అంది.

సింహాద్రి పళ్లెం అందుకోబోయాడు. రాజమ్మ అందనీయలేదు. పళ్లెంతో గుడిసెలో రెండో మూలకు దూకింది. సింహాద్రి రాజమ్మజుట్టు అందుకున్నాడు. రాజమ్మ పళ్ళెంతో వెనక్కి లాక్కుంది. సింహాద్రి ముందుకు గుంజాడు.

రాజమ్మ చేతిలో పళ్లెం జారి తడిక దగ్గర విరుచుకు పడింది. ఇద్దరి యుద్ధాన్ని ప్రేక్షకుడుగా చూస్తున్న కుక్కపిల్ల అన్నపు

మద్దమీదకు దూకింది. సింహాద్రి కుక్క మీదకు దూకి బలంగా ఒక్క తన్ను తన్నాడు డొక్కలో. అది గట్టిగా మూల్గి వెనక్కి గెంతింది వెళ్తూ అన్నపుముద్దను నోట కరుచుకుపోయింది.

రాజమ్మ వంక చూశాడు సింహాద్రి. రాజమ్మ కళ్ళల్లో కసి వుంది.

"ఏమే దొంగలంజా—మొగుడుకు పెట్టటంయిష్టంలేదగాని కుక్కకేత్తావటే?" సింహాద్రి మళ్లా జుట్టు అందుకున్నాడు. విసిరి వెనక్కి తోశాడు. రాజమ్మ గోడకు కొట్టుకొని చతికిల పడింది. గుడిసెలో అటు యిటు చూసి ఏడుపు లంకించుకుంది సింహాద్రికి జాలి కల్గలేదు. లేచి మళ్ళా రాజమ్మ జుట్టు పట్టుకొని మట్టిగోడకేసి కొట్టాడు. రాజమ్మ గోడకు జారగిలబడింది. వక్షంమీద పైట జారిపోయింది. మళ్లా కొట్టటానికి లేచిన సింహాద్రి ఆగిపోయాడు. వక్షోజాలవంక చూశాడు ఎత్తుగా బలంగా వున్నాయి. ఒక్కసారి నరాలు జివ్వు మన్నాయి. గుండెలో వగరపొంగలు కిమ్ము తున్నాయి.

"ఎదవనంజ—యిదొక ఏసం" తిట్టి బయటకు వచ్చాడు విసురుగా, "సిగ్గులేని నంజ" అనుకున్నాడు గొణుక్కొంటూ.

గుడిసెలో తురకలు సురకలుగా వున్న చీకటి బయట చిక్కగా విశాలంగా వుంది.

గుడిసెలన్నీ దాటి మెయిన్‌రోడ్డుమీదకు వచ్చాడు సింహాద్రి. రోడ్డుమీద చీకటిని తరిమి గుడ్డి మునిసిపాలిటీ గుడ్డిదీపాలు కాపలా కాస్తున్నాయి. విసురుగా నడవ సాగాడు సింహాద్రి. రోడ్డు ప్రక్కగా ఎన్నో దుకాణాలు.........మిఠాయిలు పళ్లు, కాఫీ హెూటళ్ళు—మనుషులు ఈగల్లా వాటి మీద మూగుతున్నారు.

దాహం వేస్తోంది. ఆకలి మండుతోంది కడుపు మెలికలు తిరుగుతోంది. కాళ్ళల్లో నీరసం వచ్చింది ఆగిపోయాడు సింహాద్రి, మేక ఒకటి అరటిగెలవంక చూస్తోంది. ఆశతో కొంచెంసేపు అలాగే చూసి గెల మీదకు దూకి కాయల్ని నోట కరుచుకు పారిపోయింది. కొట్టువాడు వెంటబడ్డాడు.

సింహాద్రి చూస్తున్నాడు. దోమల్లా మూగుతున్న మనుషులు—మేకమూపులు. మేకమూపుల్లో ఆకలి. 'తను కూడా మేక లాగ పరుగులంకించుకుంటే'? వెంటనే చుట్టూ వున్న మనుషులు గుర్తుకు వచ్చారు సింహాద్రికి. యీళ్లు పట్టుకొంటారు. పోలీసోళ్ళకు పట్టిత్తారు, ఆళ్ళు దొంగనాయాళ్ల సంపేత్తారు.

నెమ్మదిగా అడుగులు వేయసాగాడు. కాళ్ళల్లో నీరసం ఎక్కువైంది. మనుషులు సింహాద్రిని తీసుకొంటూ అడ్డం వచ్చి నందుకు బూతులు తిడుతూ పోతున్నారు. సింహాద్రి తూలుతున్నాడు.

* * *

ఎదురుగా రైలుస్టేషను—

జనాల్లోపడి తోసుకొంటు ప్లాట్‌ఫారం మీదకు వచ్చాడు సింహాద్రి.

ఐదు నిమిషాల్లో రైలు వచ్చేస్తుంది. ప్లాట్‌ఫారంమీద మనుషులు పట్టాలవంక చూస్తున్నారు. ఎర్ర తలగుడ్డల టోపీలు బారుగా మోకాళ్ళమీద కూర్చున్నారు. వాళ్ల చూపులు పట్టాలవంకే వున్నాయి.

ఐదు నిమిషాలలో రైలు వచ్చేస్తుంది. ఐదే నిమిషాలు-రైలువ స్తే కూలి దొరుకు తాది. ఈ పూట ఆకలి వుండదు.

ఇంకా నరాలు తోడుతూనే వున్నాయి సింహాద్రికి. ఐదు నిమిషాలు చాలు-వచ్చే స్తోంది రైలు-దూరాన ఎక్కడో కెవ్వున అరిచింది. సింహాద్రి నెమ్మదిగా తచ్చాడుతూ తడబడుతూ కూలీల వరుసలో కూర్చు న్నాడు.

వెంటనే సింహాద్రిమీద ప్రక్క కూలీ చూపులు పడ్డాయి వాడు ప్రక్క కూలీతో కళ్ళతో చెప్పాడు. వాడు లేచాడు.

సింహాద్రి దగ్గరగావెళ్ళి అడిగాడు "ఎవడ్రా నువ్వు"

సింహాద్రి బిక్కముఖం వేశాడు.

"లైసెన్సు వుండాలి—ఏది నీకు" అతను మీదకు వస్తూ అన్నాడు.

సింహాద్రి ఏదో చెప్పబోయేంతలో అతను సింహాద్రిని తోశాడు. మిగత కూలీలు వచ్చి కలయబడ్డారు. వాళ్ళు సింహాద్రిని బూతులు తిడుతూ అటు యిటు తోశారు. బయట కుక్కమీద ఊరకుక్కల్లా పడ్డారు తన్నారు. సింహాద్రివెళ్ళి దూరంగా పడ్డాడు. మళ్లా లేచి నిలబడి సర్దుకొనేసరికి కూలీ లందరు మళ్లావరుసలో కూర్చొనివున్నారు. ప్లాట్‌ఫారంమీద వాళ్ళు వినోదం చూస్తు న్నట్లు చూస్తున్నారు.

సింహాద్రి నీరసంగా పట్టాల వంకచూసి మళ్ళా ఎదురుగా చూశాడు.


గుండె ఝల్లుమంది. ఎదురుగా పోలీసు యినస్పెక్టర్. కాకీ గుడ్డల్లో చేతిలో నల్లటి కర్ర.

సింహాద్రి తల దించుకొని భయంగా మళ్లా తలెత్తాడు. యినస్పెక్టర్ తన వంకే చూస్తున్నాడు. ఎందు కట్టా సూత్తాడు? తనేం సేశాడు? టేషనుకి లాక్కెల్తాడా?

పోలీసు యినస్పెక్టర్ మీదనుంచి చూపు మరల్చాడు. అక్కడ ఓ యు వ కు డు. వయసు పాతిక లోపుగా వుంటుంది. ప్రక్కనే వున్న ఆడపిల్ల వంక చూస్తు న్నాడు. ఆడపిల్లకేసే నవ్వుతున్నాడు. ఆడ పిల్ల కూడ నవ్వి ఏమీ తెలియనట్లు తల దించుకొంటూంది. మె లి క లు తి రి గి పోతోంది.

"ఎదవనాయాళ్ళ — ఎదవ చదువు— లేచి వచ్చిన పిట్టలేమో" అనుకున్నాడు సింహాద్రి.

యినస్పెక్టర్ గుర్తుకువచ్చాడు. అతను యింకా సింహాద్రివంకే చూ స్తు న్నా డు. "టేషనుకి లాక్కుపోతాడేమో—కేసులు దొరకని రోజున యిట్టాగే సేత్తాడు ఈళ్లు.



రౌడీలకంటే కేడీగాళ్ళు'' సింహాద్రిలోపలే తిట్టాడు.

రైలు వస్తోంది. అరిచింకి గట్టిగా రేసు కుక్కలా స్టేషనులో జొరబడింది. క్షణం సేపు కేకలు—గల్లంతు.

''అమ్మో నా పరుసు'' గట్టిగా అరిచారు ఎవరో. సింహాద్రి చూశాడు జనాల్లో నుంచి యువకుడు ఆడపిల్ల వంకచూడటం మాని అరుస్తున్నాడు జేబులు వెతుక్కొంటున్నాడు.

పోలీసు యిన్స్పెక్టర్....రూళ్ళకర్ర—జైలు—కటకటాలు........

సింహాద్రి పరుగు తీశాడు-మనుషుల్ని తోసుకొంటూ—పడదోస్తూ రోడ్డు మీద పడ్డాడు. వెనుకనుంచి అరుపులు.

''పట్టుకోండి, పట్టుకోండి''

''అయ్యో నా పరుసు''

'రౌడీగాడు''

పోలీసు విజిలు గిపెడ్తోంది.

ఇంకా పరుగెత్తాడు. బలం కొద్దీ పరుగుతీస్తున్నాడు. ఎదురుగా వస్తున్న లారీలు, రిక్షాలు, కార్లు యివేమీ కనబడటంలేదు.

చాల దూరం పరుగెత్తిన తర్వాత ఓ చోట ఆగాడు. ఒళ్ళంతా చెమటలు పట్టింది.

చల్లబడుతోంది. అసలు తినేందుకు పరుగెత్తాడు కేడీ నాయాలులాగ తను దొంగతనం చేయలేదుగా చేయకపోయినా యినస్పెక్టర్ పట్టుకుపోతాడు. తననే చూస్తున్నాడు.

అసలే అకలి-ఆకలి గుర్తుకొచ్చింది సింహాద్రికి.

ఒళ్లు చల్లబడిపోయింది కడుపు యింకా లోపలకు పీక్కుపోయింది. శరీరంలో నీరసం-కాళ్లు లాక్కుపోతున్నాయి గుండె ఎండిపోతోంది

చచ్చిపోతాడేమో! యింకా పది నిమిషాల్లో చచ్చిపోతే? దూసుకుపోతున్నాయి. రిక్షాలు—మనుషులు........

కుక్క కరచుకుపోయిన అన్నం—రాజమ్మ రొమ్ములు-యినస్పెక్టర్ చూపులు కూలీల తిట్లు....ఆకలి.

'ఓ లమ్మో నేను సచ్చిపోతానో''

అరుపు రాలేదు—అది మూల్గు కాదు-గొంతులోనుంచి ఏమీ రాదే? అసలు తను సచ్చాడా? సత్తేరాజమ్మ ముండమోత్తుందా? ఎవడినన్నా తగులుకొంటుందా?

''ఏయ్ ఎవరు నువ్వు?''

సింహాద్రి కళ్ళు తెరిచాడు. ఎదురుగా

అందమైన వ్యక్తి నిలబడి వున్నాడు. నోటిలో సిగరెట్ వెలుగుతోంది. పుల్ సూట్ కేస్ వుంది. సింహాద్రి చటుక్కున లేచి "బాబూ మీ పెట్టె మోసుకొస్తాను. ఓ పావలా యిప్పించండి బాబూ '

'ఎక్కడికి పట్టుకొస్తావ్ యిదే యిల్లు '

తర్వాత ఆ వ్యక్తి సింహాద్రివంక ఎగాదిగా చూసి "లోపలకురా పని చెప్తాను." అన్నాడు సింహాద్రి అతన్నిఅనుసరించాడు. గేటు తోసుకొని లోపలకు వెళ్లాడు. వెనుకే వెళ్ళి వరండా దగ్గరే ఆగిపోయాడు సింహాద్రి. ఆ వ్యక్తి వరండాలో వుండగానే లోపల్నించి ఓ అందమైన యువతి హుషారుగావచ్చి అతన్ని చుట్టేసి "యిన్ని రోజులకా వచ్చేది—నేను ఎంతగా ఎదురు చూస్తున్నానో తెలుసా?"

రెండు చేతులు అతని భుజంమీద వేసి గట్టిగా హత్తుకొంటూ పెదవులకేసి అందించుతోంది పెదవులు అతను వెనక్కి సంజ్ఞ చేశాడు. ఆమె చటుక్కున చేతులు వదలి దూరంగా జరిగి అటు చూసింది. అక్కడ సింహాద్రి నిలబడివున్నాడు.

"వీ డెవడు?" చీదపురుగుని చూసినట్లు చూసి అంది.

సింహాద్రి మనసు చివుక్కుమంది.

"నేనే తీసుకువచ్చాను పని వుండి" అతడు జేబులోనుంచి ఓ కాగితంతీసి. ఏదో రాసి డబ్బుతీసి సింహాద్రికి యిస్తున్నాడు" అవతల బజారు షాపులో పట్టుకురా. రాగానే పీకు డబ్బులు యిస్తాను."

సింహాద్రి చీటీడబ్బు అందుకునివెనక్కి తిరిగాడు. వెనుకనుంచి మాటలు వినబడుతున్నాయి.

"ఏమిటి హుషారుగా వున్నావు ఎవరూ లేరా?" అతను అడుగుతున్నాడు.' 'ఆయన క్యాంపుకు వెళ్ళాడు. పనివాళ్ళకు సెలవు" ఆమె హుషారుగానే చెప్పింది.

"అయితే మనిద్దరిదే రాజ్యం అన్న మాట."

కలిసి పకపక నవ్వారు.

సింహాద్రికి వెగటుగా వుంది. "డబ్బు తిరిగి యిచ్చేస్తే?"

ఆకలి-నాల నీరసంగా వుంది. "అళ్ళు ఎటువంటోళ్ళు అయితే నాకేటి? ఈ పని చేస్తే అ బాబు రూపా యివ్వకపోడు."

రోడ్డుమీద చకచక అడుగులు వేయసాగాడు. కాళ్లు వెంటరావటంలేదు. అయినా వేగంగా యీడ్చుకుపోతున్నాడు. కాసేపుంటే ఈ నీరసం ఆకలి వుండవు.

'అసలు ఈ డబ్బుతో గుడిసెకుపోతే?'

అడికి తను గుర్తా!

"ఒరేయ్ సిమ్మాద్రీ దొంగతనం సేత్తావురా!"

ఛత్ సేయకూడదు.

పది నిమిషాల్లో షాపుముందు ఆగాడు. అద్దాలకేసులో రంగు రంగుల సీసా

-టున్నాయి. సింహాద్రి వాటివంక ఆకలిగా చూశాడు.

షాపువాడు యిచ్చిన సీసా తీసుకొని వెనక్కి తిరిగాడు. ఈ సారి యింకా వేగంగా నడవసాగాడు. కొన్ని నిమిషాలలో ఈ ఆకలి వుండదు. ముందు పోలెమ్మ కొట్టులో బజ్జీలు నమలాలి. ఏడిగా కరకర లాడ్తాయి.

సింహాద్రి చకచక అడుగులు వేసుకొంటూ గేటు తోసి వరండాలోకి వచ్చాడు. అక్కడ ఎవ్వరూ లేరు. లోపల హాల్లోకి వెళ్ళాడు. అక్కడ ఎవ్వరూ లేరు. పిలిచాడు "బాబు గోరూ" ఎవ్వరూ పలక లేదు. ప్రక్కగదిలో లైటు వెలుగుతోంది. మాటలు వినబడుతున్నాయి. ఆ గొంతులు గుర్తుపట్టి మళ్ళా పిలిచాడు. జవాబు లేదు. తలుపులు తెరుచుకోలేదు.

సింహాద్రి తలుపులు తోశాడు.

నాలుగు పెదవులు విడిపోయాయి. మంచంమీద వెల్లకిలా పడుకున్న యువతి మీదకు రగ్గు లాక్కుంది, అతను సర్దుకొని లేచాడు.

సింహాద్రి నరాలు జివ్వుమన్నాయి. రగ్గు కప్పుకున్నా ప్రక్కనుంచి స్థనాలు కనబడుతున్నాయి తెల్లగా రాజమ్మ యిట్టాగే వుంటుందా? వుండదు. ఈ పిల్ల బాగుంది. యాపిల్ కాయలావుంది.

"బ్రూట్—బుద్ధి లేదురా—గెటౌట్" అరిచాడు అతను. సింహాద్రి తేరుకొని వెనక్కి తిరిగాడు.

"సీసా అక్కడ వుంచి వెళ్ళు."

సీసా నేలమీదవుంచి బయటకు వచ్చాడు సింహాద్రి లోపల తలుపులు గడియపడ్డాయి.

చాలసేపు అక్కడే నిలబడి బయటకు బయల్దేరాడు సింహాద్రి. గొప్పోళ్ళంతా దొంగనాయాళ్ళు—అవును బాబూ తవరు తాగొచ్చు. పాపం సేయొచ్చు. కాని గొప్పోళ్ళు. మాలాటోళ్ళు—ఏంసేసినా పాపవే.

ఆ పిల్ల బాగుంది—ఆ బాబు అదృష్టం అసలు మొగుడు ఏంసేత్తాడో—

రోడ్డుమీదకు వచ్చాడు.


కడుపులో ఆకలి అయినా ఏమీ తినాలనిపించటంలేదు, యిపుడు కాళ్ళలో నీరసం వుంది కాని నడవగలడు రోడ్డు మధ్యగా హుంషారుగా వేగంగా నడుస్తున్నాడు.

ముఖాన లారీ వెలుతురు చిమ్మింది కళ్ళకు చేతులు అడ్డంపెట్టి పక్కకు దూకాడు. లారీ అటే దూకింది.

కొన్ని సెకన్లలో అంతా చీకటి—రాక్షసి రొద—హారన్ కీచుగొంతుక—సింహాద్రి అరిచాడు" అయ్యో సచ్చాన్రోయ్"

అది భారతీయ ఆహార సంస్థవాళ్ల లారీ.●

[నట్ హామ్సన్‌కు కృతజ్ఞతతో]



మాదిరెడ్డి సులోచన

(గత సంచిక తరువాయి)

పెద్ద తోటలా కనిపించే గురుకులములో లోపల యిండ్లు కనిపించాయి. గేటు ప్రక్కనే ఉన్న అతిథి గృహములో కూర్చున్నారు. అక్కడే నిక్కరు, చొక్కా వేసుకున్న ఒకమ్మాయి వీరిని చూచి లోపలికి వెళ్ళింది. పది నిమిషాలకు తిరిగి వచ్చి, తన వెంట తీసుకు వెళ్ళింది. చెట్ల ప్రక్కగల దారిగుండా నడిచి, వంద గజాల దూరం వెళ్ళి ఎడమకు తిరుగగానే "స్వాగతం" అని హిందీలో వ్రాసి

ఉంది. ఆ బోర్డు యింటి తలుపుకు కట్ట బడి యున్నది. ఆ తలుపు చూపి లోపలికి వెళ్ళమని చెప్పింది—ఆ అమ్మాయి. అందమైన చేనేత తెర తొలగించుకొని లోపల అడుగు పెట్టారు. మెత్తని తివాచీలు. చక్కని సోఫాలు, గోడలకు దేశ నాయకులవి, పెద్ద మనుషుల ఫోటోలు వ్రేలాడుతున్నాయి. తెల్లని దుస్తులు ధరించిన స్త్రీ-విధవరాలిలా కనిపించింది. తెల్లని మేని ఛాయ. వలభై ఎనిమిది యాభై సంవత్సరాలు ఉండుండ వచ్చు.

''ఆమె ఈ గురుకులాన్ని నడుపుతుంది. 'అమ్మాజి' అంటారు. వెళ్ళి నమస్కరించు.

సుధీర్ చెప్పగానే నమస్కరించింది. ఆమె ప్రతిగా చేతులు జోడించి చల్లని మందహాసము చేసింది. సుశీల హృదయంలో ఓ శీతల పవనము ప్రవేశించింది. ''రామ్మా! కూర్చో. పేరేమిటి?'' సుశీల వెళ్ళి ఆమె ప్రక్కన కూర్చుంది.

''సుశీల' అని తన పేరు చెప్పింది.

''చాలా బావుంది. సుశీల పేరుకు తగ్గ గుణాలున్నాయని సుధీర్‌గారు చెప్పారు. ఇక్కడ ఉండటం యిష్టమేనా?''

ఇష్టమేనన్నట్లు తలాడించింది.

''గురుకులమంతా చూపిస్తాను.'' అని ఆమె లేచింది.

ఇంతలో ఒక అమ్మాయి వచ్చి ''అమ్మాజీ! వంట మనిషి వంట ఏమి చెయ్యాలని అడుగుతుంది?'' అని చెప్పింది.

''ఇప్పుడే వస్తాను.' ఆమె తల పైకి ముసుగు లాగుకొని వెళ్ళింది. లోపలి గదిలో నుండి ఒక అరవై ఏళ్ళ వృద్ధుడు, నెరిసిన గడ్డం. తలపై జుట్టుముడి. చెక్క పావుకోళ్ళు, మెడలో జంధ్యం, కావిరంగు పంచతో బయటికి వచ్చాడు. సుధీర్ గౌరవంగా లేచి నమస్కరించాడు,

''కూర్చో; కూర్చో!'' అని చెప్పి బయటికి వెళ్ళిపోయాడు.

''ఇతను ఆమె భర్త. బాబాజీ!'' అన్నాడు.

''మరి ఆమె విధవలా కనిపించిందేం?'' ఆశ్చర్యంగా చూచినది సుశీల.

''పోయిన సంవత్సరం వార్షికోత్సవం నాడు చక్కగా పుణ్ స్త్రీగా ఉంది. ఇప్పుడు ఇరువురూ సన్యాస ఆశ్రమము స్వీకరించారట....అదిగో అక్కడ కనిపించే బంగళా ఉందే. అది వీరి కుమారునిది. కుమారునికి ఈ రెండు మూడు సంవత్సరాలలో అంతా తర్పీదుచేసి కాశీ వెళ్ళి పోతారట.' వారి ఆశయాలు చాలా నచ్చాయి. అమ్మాజి వచ్చి సుశీలను పిలిచింది.

''మీరు చూస్తారా సుధీర్?'' అన్నది.

''వెళ్ళిరండి. నేను చాలాసార్లు చూచానుగా?'' ఇద్దరూ బయటికి వచ్చి, కుడి వైపునున్న మెట్లు దిగి కొంచెం క్రిందుగా

నిర్మించబడిన రేకుల షెడ్డువైపు వెళ్లారు. మాట పన్నెండు అడుగుల పొడవుతో, యాభై అడుగుల వెడెల్పుతో వుంది షెడ్డు దానిలో చెక్క బల్లలు వేసివున్నాయి. బల్లకు, బల్లకు మధ్య గజం స్థలం వదిలి వేశారు. బల్లక్రింద పెట్టెలు, పైన తల వద్ద ప్రక్క చుట్టలున్నాయి. అమ్మాయిలంతా చెడ్డీలు షర్టులు వేసుకొని వున్నారు. అందరిలో పెద్దవారు మాత్రం తెల్లని చీరలు, జాకెట్లు వేసుకుని ఉన్నారు. అమ్మాజిని చూడగానే అందరు మర్యాదగా లేచి నిలచున్నారు. అటునుండి వంట శాలకు వెళ్లారు. రెండు పెద్ద హౌజులలో నీళ్ళున్నాయి. నలుగురు అమ్మాయిలు దొండకాయలు తరుగుతున్నారు. నలుగురు గోధుమ రొట్టెలు చేస్తున్నారు. వంట మనిషి కావచ్చు. పెద్ద పెనము పెట్టి. తడవకు అయిదు రొట్టెలు కాలుస్తుంది. దాని ప్రక్కనే భోజనశాల. దానిలో బట్టలు అరవేసుకునే తాళ్ళున్నాయి. దానిప్రక్కనే బావి వుంది. నలుగురు బిందెలతో నీళ్ల తీసుకెళ్ళి వంటింటిలో హౌజులతో పోస్తున్నారు. ఇద్దరు నీళ్ల చేదుతున్నారు. కొళాయి ఉండగా నీళ్లెందుకు చేదుతున్నారో అర్థం కాలేదు. అటునుండి ఓ ఎత్తయిన అరుగుమీద తీసుకు వెళ్లింది.

"ఇది ఆర్య సమాజం గురుకులం సుశీలా! రోజూ ఉదయమే యిక్కడ సంధ్యావందనము జరుగుతుంది. సెలవు దినాల నాడు పర్వదినాలనాడు, హోమము జరుగుతుంది. ఇక్కడ అమ్మాయిలకు గృహస్థ జీవనంసుఖంగాగడిచే విద్యలన్నీ నేర్పబడాలని నా ఆశయము. మా కోడలు కాపురానికి వచ్చి ఆరో సంవత్సరము. ఇంకా రొట్టెలు చెయ్యటం రాదు.


ఎంత అపహాస్యం! వారానికి ఒకసారి వంతుల వారిగా గదులూడ్చడము. రొట్టెలు చెయ్యటమూ, కూరలు తరగటమూ, నీళ్ళు తోడటమూ వడ్డన చేయుటము, ఒక్కొక్క జట్టుకు కేటాయింపబడుతుంది. సాధారణంగా చిన్న పిల్లలకు బియ్యం ఏరే పని తప్ప వేరే పని వుండదు. ఆ వచ్చే ఆమెను 'భగినిజీ' అంటారు. పెద్ద పిల్లలపై ఆజమాయిషి చేస్తుంది. పన్నెండు సంవత్సరాల క్రితం తల్లి పెంచలేక వదిలి వేసింది.ఇక్కడే చదివింది. రా కోమలా!ఈ అమ్మాయే మన క్రొత్త వార్డెను. కోమల నిజంగా కోమలంగానే వుంది.సన్నని కలువ తూడులలాంటి చేతులు, గులాబి రంగు శరీరం. పొడుగ్గా, చిన్న పాదాలు, చిన్న అరచేతులు, తెల్లని బట్టలు ముట్టుకుంటే కందిపోతుందేమో అన్నట్టుంది. ఆమె వచ్చి వినయముగా సుశీల భుజం తట్టింది ఇద్దరూ చూపులతోనే పలుకరించుకున్నారు.

'రా అటు వెళదాము." ఇద్దరూ ఆమె కుమారుడుండే.ఇంటివైపు వెళ్లారు. ఇంటి ముందు మొక్కలకు చిన్న పిల్లలు నీళ్ళు తెచ్చి పోస్తున్నారు. అయిదు సంవత్స



రాల పిల్ల, మూడు సంవత్సరాల పిల్లలూ వాకిట్లో మంచంపై కూర్చుని ఆటలాడుతున్నారు. బొద్దుగా, ముద్దుగా ఉన్నారు.

"ఇది నా కుమారుని యిల్లు వారు వేరుగానే వుంటారు. సంసారుల పొరుగు వద్దని నేను వేరుగా వుంటాను." తిరిగి ఇద్దరూ సుధీర్ ఉన్న స్థలానికి వచ్చారు అప్పటికే ప్రకృతి చీకటి ముసుగు కప్పుకుంటుంది. మెట్ల ప్రక్కన గదిలో సుశీల పెట్టె పెట్టారు. అందులో అదివరకే



ఇంకో మంచం ఉంది. అది ఇంకో వార్డె నుది. కోమలకు వేరే గది, చక్కని పందిరి మంచము. తివాసి, మెత్తని కుర్చీలు ఉన్నాయి.

"జాగ్రత్తగా చూసుకోండి అమ్మాజీ! మిమ్మల్ని నమ్మి వదిలి వెళ్తున్నాను."

సుధీర్ లేచాడు.

"ఆ సంగతి వేరే చెప్పాలా సుధీర్ గారూ! మీరు నిశ్చింతగా ఉండండి."

"వస్తాను సుశీలా! మీరేం దిగులు పెట్టుకోవద్దు, ఇదిగో ఈ రూపాయలుంచు. ఇదిగో నా అడ్రసు. మీకేం కావల్సి వచ్చినా నాకు ఉత్తరం రాయండి" అడ్రసు కాగితం యిచ్చాడు. ఆమె కళ్ళు నిండు కున్నాయి. అతని వెనకాల రెండు అడుగులు వేసింది.

"చాలా కృతజ్ఞురాలను! నన్ను మనిషిని చేశారు. ఇది ఎప్పుడూ మరిచి పోను నా జీవితం ఇలాంటి మలుపు తిరుగుతుందని అనుకోలేదు."

"చూడండి. జీవితంలో అనుకోనివి అనేకం జరుగుతాయి. మీరు ఇంతగా కృతజ్ఞతలు చూపటం నన్ను చిన్న బుచ్చ

టమే అవుతుంది. మళ్ళీ వారం రోజులకు వస్తాను.''

''మీకంటే చిన్నదాన్ని. మన్నించటం దేనికి?'' కళ్ళు తుడుచుకుని అడిగినది.

''వయసులో చిన్నవారయినా, మిగతా విషయాలలో పెద్దవారు కావచ్చుగా?'' అన్నాడు నవ్వుతూ.

''అంత మాటనకండి.'' వంగి పాదాలంటబోయింది. మధ్యలోనే భుజాలు పట్టి ఆపాడు.''

ఇదేం పని? ఇంత మార్ధవముగా, మంచిగా ఉంటే ప్రపంచములో బ్రతుకలేము' ఆమె చేయి నొక్కి వదలి ముందుకు కదిలాడు. అతను కారువరకు వెళ్లాక వెనకకు తిరిగింది. అమ్మాజీ నిల్చుని ఉన్నది.

''అతను నీకేం కావాలి?'' ఆరాగా అడిగినది.

''ఏం కాదు! దేవుని వంటివాడు'' అన్నది వచ్చే కన్నీటిని ఆపుకుంటూ.

''చుట్టాల అమ్మాయి అని చెప్పారే అతను.''

''దూరం చుట్టరికం ఉందిలెండి!'' అని తప్పించుకుంది,

ఇంతలో గంట వినిపించినది.

''సంధ్యావందనము గంట. వెళ్ళి కోమలతో అక్కడికి వెళ్ళు.'' నెమ్మదిగా కోమల దగ్గరికి వెళ్ళింది. అప్పటికే అమ్మాయిలందరూ ముందు గ్లాసులు పెట్టుకుని అరుగుమీద, చుట్టూ కూర్చున్నారు. వీరిద్దరు వెళ్ళారు. కోమల అందరికి సుశీలను పరిచయం చేసింది! నమస్కరించి, పద్మాసనం వేసి, చేతులు నిటారుగా మోకాళ్ళవద్ద ఆన్చి, చూపుడు వేలు బొటన కలిపి కూర్చున్నారు. కోమల కూర్చుని తన ప్రక్కకు సుశీలకు స్థలం చూపించి, ఆమె కూర్చోగానే అందరూ ''ఓం కేశవాయ ఆభిష్టయ'' అంటూ మొదలు పెట్టారు.

పది నిమిషాలలో సంధ్య ముగియగానే, మరో గంట కొట్టారు. పిల్లలందరూ పరుగు, పరుగున పోయి, తమ కంచాలు, గ్లాసులు తీసుకుని, భోజనశాల వైపు వెళ్ళారు.

''మరి నీకు కంచము కావద్దూ?'' సుశీల నడిగింది.

''నేను తెచ్చుకోలేదు.'' బిక్కమొహం వేసింది.

''ఫరవాలేదులేదులే అయిదు రూపాయలుంటే యివ్వు. భండాగారంనుండి తెప్పిస్తాను.'' అన్నది.

సుశీల పెట్టెలోనుండి అయిదు రూపాయలు తీసి యిచ్చింది. పది నిమిషాలకు, ఓ అల్యూమినియం కంచము, అలాంటిదే చిన్న గిన్నె, ఓ యిత్తడి గ్లాసు తెచ్చారు. వాటిని శుభ్రముగా తోముకుని పిల్లలకు ఎదురుగా, ముగ్గురు వార్డెన్లు కూర్చున్నారు. వడ్డన ప్రారంభమయింది. పెద్ద

వారికి మూడు, చిన్నవారికి రెండు రొట్టెలు వేశారు. గరిటెతో ఒక్క గరిటెడు కూర వడ్డించారు. పిల్లలు మరల మంత్రము చదివి తినటం మొదలుపెట్టారు. కోమల అడిగే ప్రశ్నలకు జవాబులు చెప్తూ తింటున్న సుశీల కల కలం చూచి తలెత్తింది.

' భగినీ! వడ్డించేవారు మిగిలిన రొట్టెలు తమ స్నేహితులకే వడ్డిస్తారు ''

"అవును భగినీ' దాచి తరువాత తింటారు." ఇంకో గొంతు.

''రీటా! అక్కడ యెన్ని రొట్టెలున్నాయి?'' కోమల అడిగింది.

''నూటా పదిమంది ఉన్నారు. ముప్పై రొట్టెలున్నాయి. అందరికి యెలా వడ్డించను భగినీ?''


"అన్నింటిని నాల్గు నాల్గు ముక్కలు చెయ్యి. అందరికి వడ్డించు.'' ఆపె కంఠ స్వరం వింటూనే శీత ముఖం మాడ్చుకుని, ఒక్కో రొట్టెను నాల్గు ముక్కలు చేసి, తపీమని కంచాలలో వెయ్యసాగింది. చిన్న మాడిపోయిన ముక్క కూడా క్రింద వెయ్యకుండా తిని, ''కంచాలు శుభ్రంగా నాకినట్టు చేసి లేచారు. తలొక చోట కూర్చుని వాటిని తోమి, కడిగి పెట్టుకున్నారు. వాళ్ళు అలా కడుగుతుండగానే మరో గంట అయింది. అందరూ తమ మంచాలుగా ఉపయోగించుకునే బల్లలమీద కూర్చుని పుస్తకాలు తీశారు. కోమల, యింకో వార్డను సుమన్, యిద్దరూ చెరొక బెత్తం పుచ్చుకొని పెద్దలో తిరుగ సాగారు. ఆ క్రమ శిక్షణను మెచ్చుకోకుండా ఉండలేకపోయింది సుశీల.

ముప్పావుగంట అలా గడిచిందో లేదో మరోగంట వినిపించింది. అందరూ లేచి లైనుగా నిల్చుని పైకి వెళ్లారు. మెత్తని పరుపుమీద కృష్ణాజినం వేసుకుని రెండు ప్రక్కలా దిండు పట్టుకుని బాబాజి కూర్చున్నారు. కొద్ది దూరంలో చిన్నమంచంపై అమ్మాజి పడుకున్నది. అందరూ దగ్గర దగ్గరగా కూర్చున్నారు. వారికి ఒక ప్రక్కన వార్డెనులు కూర్చున్నారు.

"పిల్లలూ! మీరంతా లేత మొగ్గల వంటి వారు. మీ హృదయాలు వికసించలేదు. మన సమాజములో యెన్నో అన్యాయాలు అక్రమాలు, మూర్ఖపు పనులు, మూర్తి పూజలు జరుగుతున్నాయి. దానిని అరికట్టవలయుననే కొందరు మహనీయులు కొత్త సమాజమును స్థాపించారు. అదే ఆర్యసమాజము'' హిందీలో సాగుతుంది ఉపదేశం. అతని కొడుకు, కోడలూ పీటుగా ముస్తాబై వచ్చారు.

''అమ్మాజీ! మేము సినిమాకు వెళుతున్నాము పిల్లలున్నారు.'' అని చెప్పి వెళ్ళిపోయింది కోడలు. వెనకాలే కొడుకు వెళ్లిపోయాడు పైె సవరించుకుంటూ.

"కోమలా! వెళ్ళమ్మా'' అమ్మాజీ ఆజ్ఞ వింటూనే కోమల వెళ్ళిపోయింది.



“యెక్కడికండీ?” సుశీల అడిగినది!

-సుమన్ మూతి ముడిచి గుసగుసలాడింది

ఆ మాత్రం అర్థం చేసుకోలేవూ ఆ వన్నెలాడి సినిమా కెళ్ళింది కోమల పిల్లలను చూడాలి”

సుమన్! కొత్త, ఆమెకు తెలియదు నీకు తెలియదా యిక్కడి నియమము! బాబాజి హిందీలో మందలించాడు మన పెద్దలు డబ్బు కూడబెట్టడంతప్ప మరేమీ నేర్వలేదు కాళ్ళకు కడియాలు, చేతులకు నికంకాణాలు మెడకు గొలుసువేసి, స్త్రీ పశువులా బంధించేవారు వారి పద్ధతులే యువతరంవారు అనుకరిస్తున్నారు మీరంతా విద్యావంతులై ఆ మూల యెవరూ నిద్రబోతున్నారు? సుమన్ చూడు”

సుమన్ వెళ్ళి చూచింది ఒకరేం ఖర్మ అందరూజోగుతున్నారు అందరూజోగుతున్నారు బాబాజీ!

వంటల అజమాయిషీ యెవరిది? చకోరిదనుకుంటాను అందరికి పొట్టలు పగుల పెడుతుంది అందుకే నిద్ర బెత్తంతో రెండు అంటించు సుమన్! బాబాజి ఎర్రగా చూచాడు అందరివంకా. అందరూ కళ్ళు నులుముకుంటూ వీపులు చక్కగా పెట్టి కూర్చున్నారు

నేను యెప్పటిలాగే తిండి పెట్టాను బాబాజీ ఇప్పుడు సమయములో తొమ్మిది న్నర దాటింది ''

'చకోరీ! నీకు యెదురు జవాబులు చెప్పవద్దని చాలాసార్లు చెప్పాను అమ ర్యాద పిల్లవు ''

'వెళ్ళి పడుకోమనండి వారికి మంచి విషయాలు వినవలెనని లేదు'' అమ్మాజి చెప్పింది వెంటనే పిల్లలు బిలబిలమంటూ అమ్మాజి, బాబాజి పాదాలు అంటి క్రిందికి పరుగుతీశారు

''సుమన్ బేలూ! ఈ మందు కాస్త వీపులకు రాయి ' అమ్మాజి దగ్గరకు వెళ్ళింది సుమన్

'ఇలా రా!'' బాబాజీ పిలిచాడు సుశీలను దగ్గరకు వెళ్ళింది సత్యార్థ ప్రకాష' యిచ్చి చదువుమన్నాడు

పదకొండు గంటలకు సుమన్, సుశీల తమ గదిలోకి వచ్చి పడారు సుమన్ మళ్ళీ లేచింది ' పద, పిల్లలు సరిగ్గా పడు కున్నారా, తలుపులు వేసుకున్నారా లైట్లు ఆర్పారా ఇవన్నీ చూచి రావాలి' అన్నది ఇద్దరూ వెళ్ళి అన్నీ పరిశీలించి వచ్చి పడుకున్నారు

సరిగ్గా నాల్గు గంటలకు అలారం మ్రోగింది సుమన్ లేచి వెళ్ళి గంట కొట్టింది కోమల పిల్లలను లేపడానికి వెళ్ళింది మరో పది నిమిషాలలో పెద్ద లైను తయారయింది చంకలో బట్టల మూట, చేతిలో చెంబు పిల్లలందరూ కళ్ళు నలుపుకుంటూ వచ్చారు సుశీల హడావుడిగా ఓ చీర, బౌజు, టవల్‌లో చుట్టుకుంది తనకు చెంబు లేదు

ఫరవాలేదు పద, ' అన్నది సుమన్

కోమల ముందూ సుమన్, సుశీలలు వెనుకగా, ఏవో మంత్రము చదువుతూ దగ్గరలో ఉన్న చెరువుకేసి వెళ్ళారు దగ్గర అంటే యించుమించు ,అరమైలు. ఓ పెద్ద బండమీద కోమల కూర్చుంది. ఆమె చుట్టూ బట్టలు పెట్టి, చెంబులతో నీరు తీసుకుని అందరూ తలో మూలకు వెళ్ళారు

''సుమనీ! నువ్వు సుశీల చూచుకోండి. కొంచెము నిద్రబోతాను రాత్రి పిల్లలు పడుకోనివ్వలేదు ''

కోమల చల్లటి బండమీద పడి నిద్ర బోయింది అందరూ చెంబులు తోమి కడిగి, ముఖాలు కడుతున్నారు ఆ చీకటి లోనే బటలు ఉతుకుతున్నారు తరవాత చెరువులోకి దిగి ఈతలు మొదలుపెట్టారు పట్టపగలు అయింది సుమన్, సుశీలలు కూడా తయారు అయ్యారు సుమన్ కోమల బట్టలు ఉతికింది

కోమక్కా-లే అందరూ తయారవు తున్నారు ''

కోమల లేచి హడావుడిగా, ముఖం కడుక్కొని అందర్ వేరేతో ఈత కొట్టి వచ్చి పొడి బట్ట లేసుకుంది ఈతోగా

''రానీ కంచము పెట్టాము.'' సుమన్ పిలిచింది.

అందరికి గుప్పెడు మెతుకలు చిన్న గిన్నెలో పప్పు అనబడే నీళ్ళలాంటి పదారము వడ్డించారు. నీళ్ళు అన్నంలో పోసుకుంది. వేడి నీళ్ళు పోసుకున్నట్టే ఉంది. ముద్ద దిగడం లేదు. అందరు తనవలెనే బాధపడుతున్నారా అనిచూచింది. పాపం! అపురావురుమంటూ తింటున్నారు. తలన్నా యెత్తటం లేదు.

కొంచెము ఉప్పు అడిగి వేయించుకుని భోజనము కానిచ్చినది. పైన చెట్ల నీడలో కొన్ని క్లాసులు, షెడ్డులలో కొన్ని క్లాసులు జరుగుతాయి. ప్రత్యేకముగా ఉపాధ్యాయినులు లేరు. కోమల అన్నీ ఇంగ్లీష్ క్లాసులు తీస్తుంది. అమ్మాజి ఓ పంచితులు వస్తారు. మిగిలినవి తీరికనుబట్టి అమ్మాజి, బాబాజీ చెప్తారు. కొన్ని చిన్న తరగతులకు పెద్ద తరగతి పిల్లలే ఉపాధ్యాయినులు. తెలుగు మొత్తము సుశీల కిచ్చారు. మొదటి రోజు కాబట్టి, గుణింతాలు అవి, ఇవి చెప్పి పాఠము అయిందనిపించినది. రెండు గంటలకు విరామము గంట కొట్టారు. పిల్లలు చెట్టుక్రిందే గుమిగూడినారు, చకోరి రెండు బుట్టలు పట్టుకొచ్చి వారి యెదురుగా దింపింది. ఇంకో ఖాళీ బుట్టతో మరో అమ్మాయి వచ్చింది. ఇద్దరు కలిపి బుట్టలోని అరటి పండు. ఒక్కొక్క చేతీపి తొక్కవలచి, ఒక్కొక్క అమ్మాయికిచ్చి పంపుతున్నారు తొక్కవలచక యిస్తే అదికూడా తింటారని భయమా? ఒక్క అరటి పండు తినటం ఎంతసేపు? అందరూ మంచి నీళ్ళకు క్రిందికి వెళ్ళిపోయారు. ముగ్గురి వార్డెన్స్‌కి మాత్రం తొక్కవలచక ఇచ్చింది. చకోరి. రెండో అమ్మాయి తొక్కల బుట్ట మీద వార్తా పత్రిక కప్పి తీసుకు వెళ్ళింది.

"తొక్కలు అంత జాగ్రత్తగా తీసుకెళుతుందేమిటి?'' సుశీల అడిగింది. ఆ అమ్మాయి తెలివికి జాలి తలచినట్టు.

"అవి రాత్రికి కూర వండుతారు'' సుమన్ చెప్పింది. అపనమ్మకంగా చూచింది సుశీల.

''నిజమే. సుశీలకు కొత్త కదూ? రాత్రికి రుచి చూద్దుగాని పద. చందాదారుల పట్టిక తయారు చేయాలి ''

ముగ్గురూ 'అమ్మాజి' గదిలోకి వెళ్లారు. కోమల కొన్ని కాగితాలు తీసుకుని బయటికి వచ్చింది.

''సుమన్ కొంచెము నా అవసరా నర్తు'' అమ్మాజి పడుకుని సుమన్ను పిలిచింది. ఆమె అక్కడే ఆగి పోయింది సుశీల కోమల దగ్గర కొచ్చింది.

"కాస్త ఈ లిస్టులో ఉన్న పేర్లు చెప్పు. నేను రిజిష్టరులో యెక్కిస్తాను.''

సుశీల చెప్పుతూ ఓ పేరదగ్గర ఆగి పోయింది. సధీర్ సంవత్సరానికి వెయ్యి

జడలు కాగానే అందరూ, తమ, తమ బల్లలమీద పాఠాలు చదువుతూ కూర్చున్నారు. ఊరేగ్చేవంతున్న వారు మాత్రం తలలకు టవలు చుట్టుకొని చీపురు పుచ్చుకుని బయలు దేరినారు. చకోరి బియ్యమూ పప్పు తీసుకుని వంట యింటి వైపు బయలుదేరినది పేరున్నర పప్పు, పది సేర్ల బియ్యమున్నాయి,

"చాలా చకోరీ? ఇంకేమయినా వండుతారా?" చకోరి పెద్దగా నవ్వింది.

"అదిగో అక్కా! ఆ కలయితే ఆ గడ్డి తినొచ్చు. నేను పదిసేర్లు యిస్తాను. కొందరున్నారు. అమ్మాజి అనుగ్రహము సంపాదించాలని రోజుకో అర్ధసేరు తక్కువ ఇస్తారు. వారిని చూచి ఓహో! అంటుంది. ఈ పప్పులో పసుపు పోసి. రంగు నీళ్ళలా చేస్తారు. చింతపండు వంటికి మంచిది కాదు. మిరపకాయలు రోగాలు తెస్తాయి మసాలాలు కడుపులో మంటలు లేవదీస్తాయి. మీరే చూస్తారు. నేను చెప్పితే తమాషాగా కనిపిస్తుంది'! అన్నది బియ్యం కడిగి వంటా మెకిస్తూ.

"మరి ఇంత యిష్టము లేనిదానివి ఇక్కడెందుకున్నావు చకోరి?"

"ఖర్మ! అమ్మలేదు. నాన్న పిన్ని పెట్టే బాధలు చూడలేక ఇక్కడ వుంచారు" చకోరి మాటలు పూర్తికాక ముసుపే 'అమ్మాజీ' పిలుస్తుందని ఓ అమ్మాయి కబురు తెచ్చింది.

"వెళ్ళక్కా. కోడలికి వంట సహాయమో, తనకు కాళ్లు ఒత్తుడో చెయ్యాలి?" చకోరి మాటలకు నవ్వుకుంటూ, పైకి వెళ్ళింది.

'రామ్మా సుశీలా! నీకు వంట బాగా వచ్చునని విన్నాను, నా కోడల విషయం చెప్పానా? కాస్త వెళ్ళి సహాయం చెయ్యగలవా? నీ కిప్పుడేం పని లేదుకదా?" లేదని తలూపి, కొడుకు ఇంటికి వెళ్లింది అప్పటికే కోమల 'అమ్మాజి బాబాజికి వంట చేయడంలో లీనమయింది.

"రా అమ్మాయా! మొదట పిల్లలకు స్నానాలు చేయించుకో." కోడలు ఆజ్ఞాపించింది. పిల్లలకు స్నానాలు చేయించి బట్టలు వేసి వంట యింట్లోకి వచ్చింది

"ఇదిగో అమ్మాయి మూడు స్టౌవులున్నాయి. ముప్పావు గంటలో వంట అయిపోవాలి. కూర, పప్పు, రొట్టెలు అన్నం చాలు. అదుగో పప్పు ఉడుకుతుంది. మా వారికి ఖారం నూనె దండిగా ఉండాలి సుమా." అంతే, ఆమె వెళ్లి డ్రాయింగ్ రూమ్‌లో భర్తతో బాతాఖాని వేసుకుంది. తన నేర్పునంత చూపి వంట చేసింది, అనుకున్న సమయానికి పూర్తి చేసింది.

"వెళ్తాను." అన్నది కోడలితో.

"వెళ్ళు. ఇప్పుడే మీ భోజనాల గంట అయింది." ముఖాన పట్టిన చెమట తుడుచుకుంటూ త్వరగా భోజనశాలలోకి వెళ్ళింది.

సుమన్ అందరిని వరుసగా నిలబెట్టింది. సూర్యోదయం అయ్యేసరికి అందరూ గురుకులం చేరారు. బట్టలు ఆరవేసి వచ్చారు.

తొందరగా సంధ్యావందనముచేసి చెట్టు క్రింద మూగారు. చిన్న పిల్లలకు పెద్ద పిల్లలు జడలు వేస్తున్నారు. ఒకమ్మాయిది ఒత్తయిన జుట్టు. దానికి తోడు వంకీలు తిరుగుతూ పొడ, పొడలాడుతున్నది. చకోరి ఆ పిల్ల తలను దువ్వుతూ విసుక్కుంటుంది. సుశీల అక్కడికి కెళ్ళింది.

"ఎందుకలా విసుక్కుంటున్నావు?" నెమ్మదిగా ప్రశ్నించినది.

"విసుక్కోక ఏం చెయ్యమంటారండీ! వీళ్ళు నెలకు ముప్పై రూపాయలు తీసుకుని సగం కడుపుకు కూడు, నెలకు నాల్గు ఉపవాసాలు, వారానికి ఓసారి తలకు నూనె ఇస్తారు సబ్బులు, సకా తెచ్చేటప్పుడు ఓ నూనె సీసా తెప్పించుకోమని చెప్తాను. అవి తెప్పించుకోదు. ఈ జుట్టును అదుపులోకి తెచ్చి, జడ వేసేసరికి నా ప్రాణం పోతుంది. పైగా ఓ పిల్లడు, నేను వేస్తేనే నచ్చుతుందట...."

"సుశీలా! ఇటు రా! చకోరి పక్కకు మ్యాలిస్తు. ఈ అమ్మాయిలకు తల దువ్వు," కోమల పిలిచింది.

రూపాయల చందా యిస్తున్నాడు. అందు కేనా తనకు వీళ్ళు ఉద్యోగం యిచ్చింది.

"ఊఁ ఆగిపోయావు. గంట కాక ముందే పూర్తి చెయ్యాలి," కోమలి హెచ్చరించింది.

"అక్కా! పిల్లలవద్ద ఫీజులు తీసు కుంటారు కదా? మరి చందాలు దేనికి?"

"మనలాంటి అనాధలను పోషించ టానికి అదంతా పెద్దవ్యాపారం. నెమ్మ దిగా అర్ధం చేసుకుందువు గానిలే"

"ఇద్దరూ పని పూర్తిచేసి. మంచినీళ్ళు తాగ్రేసరికే గంట అయింది. తరువాత రెండే పిరియడ్లున్నాయి. వ్యాయామము గంట అన్నారు. సుమన్ వెళ్ళి ఓ చిన్న గది తాళం తీసింది. కొందరు కర్రలూ, లేజిమ్‌సా, బంతులూ తీసుకుని, వారి షెడ్డు ముందు వ్యాయామము మొదలు పెట్టారు.

"అమ్మాజి, బాబాజి, సికింద్రాబాద్ వెళుతున్నారు. మిమ్మల్ని వంట చెయ్య మన్నారు కోమక్కా" సుమన్ చెప్పింది.

కోమల విసుక్కుంటూ వారి వంట యిల్లు చేరింది. రొట్టెలకు పిండి కలిపి, పెసర పప్పు కుంపటిమీద పడవేసింది. బంగాళా దుంపలు, టమాటాలు తీసింది. దోసకాయలు పచ్చడికి తీసింది. పచ్చి మిరపకాయలు, కందగడ్డ మజ్జిగ పులుసు లోకి తీసింది.

"ఇన్ని అధరువు లెందుకక్కా?"

"నయం. పంచదార కంట్రోలు బ్రతికి పోయాము లేకుంటే, జాజిర్ గడ్డహల్వాం రవ్వ కేసరో, ఖీరో, రత్నపురి గడ్డతో హల్వానో రోజూ చెయ్యాల్సి వచ్చేవి."

"అక్కా! వంట తరువాత, గీత నాన్నగారు వచ్చారు. తీసుకెళ్ళాలి," సుమన్ వచ్చింది.

"అక్క ఎందుకు? గీత వెళ్ళ లేదా?" సుశీల సుమన్ వంక చూచింది.

"సుశీలమ్మ తల్లీ! వారం రోజులు ఇక్కడివాతావరణం జీర్ణించుకుని తరువాత ప్రశ్నలు కురిపించు. పెద్ద అమ్మాయి తల్లి తండ్రులు వస్తే కోమక్క. మధ్య వారి బంధుజనం వస్తే నేను, చిన్న పిల్లల ఆత్మీయులు వస్తే నీవు వారి వెంట వెళ్ళి. వారి, వారు తెచ్చిన వస్తువులు చూచి. అమ్మాజికి చూపించి, ఆమె తృప్తి చెందిన దాంట్లో కొంత భాగం, అంటే వాళ్ళిస్తేనే సుమా, మనము మెయ్యాలి"

సుశీల పక, పక నవ్వింది. "సుమాక్క నువ్వు వెళ్ళరాదూ?" కోమల అడిగింది.


"పోనీ గీతను ఒక్కదాన్నే పంపనా! ఆ వచ్చిన వారు మ్రింగేటట్టు చూస్తారు బాబూ!"

"ఆ కావలా వెధవ సి. ఐ. డి. అమ్మాజి రాగానే అంటిస్తాడు. వెళ్ళమ్మా! సుమన్ వెళ్ళి పోయింది.

త్వరగా యిద్దరు వంట ముగించి వచ్చేసరికి గీత పెద్ద పండ్లబుట్ట మిఠాయి డబ్బా సబ్బులు పట్టుకుని వచ్చింది.

"భగినీ! చాలా వున్నాయి, ఇక్కడే ఉంచనా?" ఆ పిల్ల ముఖం మలిన మయింది.

"ఫరవాలేదు, పెట్టెలోనివి బుట్ట



దాచి, చుట్ట యెటన్నా పారెయ్యి. తీసు కెళ్ళు" కోమల వైపు కృతజ్ఞతా పూర్వ కంగా చూచింది గీత. కొంత మిఠాయి, ఆరు బత్తాయిలు వారి ముందు ఉంచినది.

"ఇదిగో గీతా! మా ముగ్గురికి మూడు చాలు. ఇవి తీసుకో!" అనగానే అన్ని తీసుకుని వెళ్ళిపోయింది.

"అదేమిటి కోమక్కా! మనసతీ భగిని ఉండగా, పాపం సగం మింగేది." సుమన్ అన్నది.

అందరు భోజనాలకు కూర్చున్నారు. తలపై ముసుగేసుకుని అమ్మాజీ వచ్చింది.

"కోమలే." అని పిలువగానే కోమల లేచింది.

"అతిధులు ఎవరయినా వచ్చారా?" అన్నది.

"అవును. గీత బంధువులు ఎవరో వచ్చారు."

"ఈ రోజు అతిధులు కలిపే రోజు కాదని తెలియదా?" ఆమె కంఠము తీవ్రంగా ఉంది.

"తెలుసు కాని, వారు దూరం నుండి వచ్చారు. చాలా ప్రాదేయపడ్డారు,"

"ఏదో పెద్ద బుట్ట తెచ్చారట," క్షణం ఆలోచించింది. కోమల తల వంచుకుని జవాబు చెప్పింది.

"లేదు. సబ్బులు, నూనే చిన్న వస్తువులుంచే బుట్టతో తెచ్చుకోమని సుమన చెప్పింది."

"మీకు నా బాధ అర్థంకాదు. మూర్ఖులు తల్లి, తండ్రులు తెస్తారు. ఈ పిల్లలు తింటారు. అడ్డమైన రోగాలు వస్తే గురుకులం పేరు పాడవుతుంది. కోమలా నువ్వు చాలా స్వేచ్ఛ యిస్తున్నావు పిల్లలకు....ఆ మూల యెవరదీ? కవిలూ! ఆ కూర అలా పారవేశావేం? రుచులు కావాలి!" అని గొణుకుంటూ వెళ్ళి వెళ్ళిపోయిందామె. (సశేషం)

యాజమాన్యం తదితర వివరాలు

"జ్యోతి"

ఫారం 4 [8 వ నిబంధన ప్రకారం)

ప్రచురణ స్థలం	:	మద్రాసు
ఎంతకాలాని కొకసారి	:	మాసపత్రిక
ముద్రాపకుని పేరు	:	కె. దామోదరం
జాతి	:	భారతీయుడు
విలాసం	:	33, లేక్ వ్యూరోడ్, మద్రాసు-33.
ప్రకాశకుని పేరు	:	శ్రీమతి వి. లీలావతి
జాతి	:	హిందు
విలాసం	:	63/1, సౌత్ వెస్ట్ బోగ్ రోడ్, టి. నగర్, మద్రాసు-17.
సంపాదకుని పేరు	:	శ్రీమతి వి. లీలావతి
జాతి	:	హిందు
విలాసం	:	63/1. సౌత్ వెస్ట్ బోగ్ రోడ్, టి. నగర్, మద్రాసు-17.
పత్రిక యజమానులు	:	శ్రీమతి వి. లీలావతి 63/1, సౌత్ వెస్ట్ బోగ్ రోడ్, టి. నగర్. మద్రాసు-17.

పై విషయాలు నాకు తెలిసినంతవరకు వాస్తవమైనవని తెలియచేయుచున్నాను.

మద్రాసు-17. (సం) వి. లీలావతి

కుక్క బుద్ధి మనుషులు

కుక్కలు రెండు కొట్లాడుకుంటూంటే
తరగని-రోషంతో పోట్లాడుకుంటూంటే
మనిషిగా 'ఛీ' అనాలనిపించి
అనడం నా ధర్మంగా ఎంచి
ఛీ ఛీ అంటున్నాను.
పరువు అనే పెసరట్టు కోసం
కుక్కల్లా బ్రతుకుతున్న ఆ మనుషులు
సభ్యత-అసభ్యత చింతన లేక
మర్యాద-అమర్యాద ఆలోచన లేక
గౌరవం-అగౌరవం యోచనే లేక
మాటా-మంచీ సంగతే లేక
రోడ్డుమీద తిరిగే వీధపశుజాతి కుక్కల్లా
'భౌ' అంటే 'భౌ' అంటూ - 'కై' అంటే 'కై' అంటూ
ఒకరిమీది కింకొకరు
విరుచుకు పడిపోతూంటే
కఱచి పట్టుకుంటూంటే
మనిషిగా - తోటి మానవునిగా
ఆదరభావంతో-సోదరభావంతో
ఆ కొట్లాడుకొనే శునకాల్లాంటి మనుషులకు
ఛీ అంటూ మందలిస్తున్నాను.
అరచానని నన్నే కరవడానికి ప్రయత్నిస్తే
నేనేం చేయబోను - నేనేం చేయలేను
చల్లగా మెల్లగా తప్పుకుంటాను.

— మనశ్రీ



సంస్కారానికి సరిహద్దు

కుమారి ఘట్రాజు సుధ




సరిగ్గా పంద్రెండు గంటలు కొట్టింది దూరంగా వున్న టవర్ క్లాక్. బయట ఎండ మండిపోతోంది. వచ్చే పోయే వా‿తో హాస్పటల్ చాలా రద్దీగా వుంది. అందులో ఈ రోజు విజిటర్స్ డే. అన్ని హాస్పిటల్స్‌లో లాగా ఏక్సిడెంటులవాళ్ళ ఏడ్పులు, ఆపరేషన్లు, ఎమర్జెన్సీ హడావిడి లేదు పేషంట్లు తాలూకవాళ్లు వస్తున్నారు పోతున్నారు. వచ్చేప్పుడున్న సంతోషము అత్రుత వెళ్ళేప్పుడు మచ్చుకైనా ఒక్కళ్ళలో కూడా లేదు. కొందరి ముఖాల్లో మాత్రం మొండి ధైర్యం కన్పిస్తోంది వాళ్ళ గుండె ఎప్పుడో రాయి అయిపోయింది

పాపం! ఈ వాతావరణానికి అలవాటు పడని వాళ్ళ బాధ వర్ణనా తీతం! అవ్యక్తం గాని మూగ ఆ వేదన అణువణువూ దహిస్తూంటే, ఆ ఆ వేదనాగ్నికి ఆవిరి అయిపోతున్న మనస్సు నిగ్రహించుకోలేక కుమిలిపోతూ డాక్టరు చెప్పబోయే ఉపశమన వాక్యాలకోసం ఎదురుచూస్తున్నారు.

డాక్టర్ కృష్ణమోహన్ వచ్చిన వాళ్ళనందరిని ఓపిగ్గా వోదార్చి పంపేస్తున్నాడు. తను మాత్రం ఏం చెయ్యగలడు? శరీరానికి వచ్చే వ్యాధులు కుదిరినంత త్వరగా మానసిక వ్యాధులు కుదరవుగా! అది ఎటువంటి కేసో తెల్సుకోవడానికే టైము పడుతుంది ఒకొక్కసారి! పేషంటు విజయ సారధికోసము అతని తాతగారు వచ్చి వెళ్లారు. వారం రోజులనుంచి చూస్తున్నాడు, సారధి విషయము ఒక పట్టాన అంతు పట్టడంలేదు. పలకరిస్తే పలకడు. ఉలకడు. అసలు జవాబు చెప్పడు. పరధ్యానంగా వుంటాడు. బహుశా అతని మనస్సు పరలోకాల్లో విహరిస్తుంటుంది కాబోలు. పిచ్చివాడిలా కేకలు వెయ్యడు, గోలచెయ్యడు, గతించిన జ్ఞాపకాలతో సమాధి అయిపోయాడు. అందంగావున్న నర్సుల్ని. ఇలాంటి కేసుల్ని అతినేర్పుతో ఓర్పుగా, బాగా చూసే వాళ్ళని పెట్టి చూశాడు. ఎలాగైనా సారధినిదైనిక జీవిత మాధుర్యం చవి చూపించాలని తాపత్రయ పడుతున్నాడు. కాని ఎటువంటి వారికి లొంగని అలౌకిక ప్రపంచములో విహరిస్తున్న సారధి ఒక్కరికీ అందలేదు. అంతు పట్టలేదు.

ఎదురుగా వున్న కుర్చీలో సారధి కూర్చున్నాడు. నర్స్ ప్రియం వద కృష్ణమోహన్ అడిగినపుస్తకంఅందించి అక్కడే నుంచుని, కృష్ణమోహన్ చూస్తున్న కాగితాలలోకి తదేకంగా చూస్తున్నది. ఎవరితోను సంబంధం లేనివాడిలా కళ్లు మూసుకొని ధ్యానముద్రలో వున్నట్లు కూర్చున్నాడు. ఎవరి ఆలోచనల్లో వాళ్లు నిమగ్నమైపోయారు. ఇంతలో స్ప్రింగ్ డోర్ తలుపులు తెరుచుకొని అందమైన యువతి వయ్యారంగా లోపలికి వచ్చింది. చిరునవ్వు ఆమె లేత పెదవులమీద చిందులు

ప్రేమించడం అందరి చేత కాదు.
ప్రేమించే ఆత్మస్థైర్యం మహాబలం వున్నవాడే ప్రేమించాలి.
పెదవి విప్పి మనసులోని మాట బయట పెట్టలేని పిరికివాడికి
ప్రేమ ఏమిటి?



త్రొక్కుతోంది! కృష్ణమోహన్ ఆలోచనా నిమగ్నుడై ఆమె రాకను గమనించలేదు. నర్స్ ప్రియంవద పెదవులు స్వాగతపూర్వకంగా నవ్వాయి: తన వెనక మనిషి అలికిడికి సారధి చివ్వున వెనక్కి తిరిగాడు. పిచ్చిగా ఆమెని చూడసాగాడు, తళుక్కుమన్న కాంతి అతని కన్నులలో మెరిపింది. తటాలున తను కూర్చున్న కుర్చీలోంచి లేచాడు—

"నువ్వు....నువ్వు....నన్నునమ్మించి నా....నోరు నొక్కేశావు, నన్ను మోసం చేశావు. నువ్వు....వుత్తదగా కోరువి, దయలేని పాషాణానివి. రాక్షసీ" వుద్రేకంగా గట్టిగా కేకలు వేయసాగాడు సారధి.

క్షణకాలంలో అక్కడఆక్రమించిన నిశ్శబ్ద వాతావరణము భగ్నమయ్యింది. మూగవాడిలా పడివున్న సారధిలో ఒక్కసారి వెల్లువలాగా చైతన్యవంతమైన వుద్రేకంగా మాటలు వెలువడుతున్నాయి.

కృష్ణమోహన్ తల ఎత్తేప్పటికి సారధి ఆ యువతి జబ్బలను గుచ్చి పట్టుకొని బలంగా వూపుతున్నాడు. బెదిరిపోయిన ఆమె, చెదరిన మనస్సుతో, అతని వూపు నాపుకోలేక, నిస్సహాయురాలై ఓడిపోయిన సిపాయిలా అతని చేతులమధ్య వుండిపోయింది. కృష్ణమోహన్ కొద్దిసేపట్లో ప్రియంవద సహాయముతో ఆమెను విడిపించి సారధిని బలవంతాన అతని గది

లోకి త్రోసి తలుపు వేశాడు. సారధి గట్టిగా ఏడుస్తూ కేకలు వేస్తున్న శబ్దము వినిపిస్తోంది. తెల్లగా పాలిపోయిన ముఖంతో ఆమె తూలిపోతూ. ఆసరగా వచ్చిన కృష్ణమోహన్ పై వాలిపోయింది. అనుకోని ఈ ఆకస్మాత్ సంఘటనతో ఆమె స్పృహ కోల్పోయింది.

అర గంట తర్వాత కాస్త తేరుకొన్న ఆ యువతిచేత బలవంతంగా కాఫీ త్రాగించాడు కృష్ణమోహన్ ఆమె ముంగురులు సవరిస్తూ 'ఎందు కొచ్చావు రాధీ" అన్నాడు లాలనగా కృష్ణమోహన్

"మిమ్మల్ని ఇంటికి ఇంటికి తీసుకెళదామని, కారు తీసుకొచ్చాను" ఆగి ఆగి జవాబిచ్చింది రాధిక.

'పిచ్చివాళ్ళు వున్మాద స్థితిలో అలా ప్రవర్తిస్తుంటారు నువ్వు ఇదేం మనసులో పెట్టుకోకు. వెడదాం పద" అంటూ రాధిను బయలుదేర తీశాడు. కృష్ణమోహన్.

ఈ హఠాత్ సంఘటనతో నడవడానికి కూడా వీలులేనంతగా నీరసించి పోయిన రాధిక లేచి నిలబడింది. కాని మరుక్షణమే ఆమె తూలిపోతున్న సంగతి గ్రహించిన కృష్ణమోహన్ ఆమెను పట్టుకొని మెల్లిగా నడిపించుకొంటూ కారు వున్న చోటికి తీసుకొచ్చాడు. సారధి కిటికీలోంచి బయటికి చూస్తే వచ్చే పోయేవాళ్ళు కన్పిస్తారు. కిటికీ దగ్గర నుంచున్న సారధి వెళ్ళిపోతున్న రాధికా కృష్ణమోహన్‌లను చూడటంతోనే

"రా... ధీ....వెళ్ళిపోతున్నావా" అతి దీనాతిదీనంగా అరుస్తూ తల కిటికీ కడ్డీలకు కొట్టుకుంటూ ఏడవసాగాడు.

అతని అరుపుకి వెడుతున్న ఇద్దరూ వెనక్కి తిరిగి చూశారు. రాధిక కన్నులలో కన్నీరు క్రమ్ముకోవటంతో ఎదురుగా వున్న కారు మసక మసగ్గా కనిపించింది. వచ్చే దుఃఖాన్ని అతి ప్రయత్నము మీద, డ్రిగమింగుకుంటూ ఏలాగో కారులోకివచ్చి కూర్చుంది. కారు డ్రైవ్ చేస్తున్న కృష్ణమోహన్ ముఖంలో గంభీర్యం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. అతని మెదడులో తళుక్కున వింత ఆలోచన మెరుపులా మెరిసి మాయమయ్యింది. సారధి డైరీలో విషయాలు అతని మెదడ్ని కుమ్మరి పురుగులా దొలవసాగాయి: రాధికకి ఆ డైరీలు చదవడానికి ఇవ్వాలని మనస్సులో కృతనిశ్చయంచేసుకొంటూ ప్రక్కనకూర్చున్న రాధిక మీదకి తన చూపులు త్రిప్పాడు. ఆమె కళ్ళు మూసుకొని వెనక్కి జారగిలబడి కూర్చుంది. ఆమె కన్నులలో కన్నీరు ఆపడానికి ప్రయత్నం చేసినా ఆగక అవి ధారళంగా కారిపోతున్నాయి. ఏదో మాట్లాడాలను కొన్న కృష్ణమోహన్ మారు మాట లేకుండా మౌనం వహించాడు.

* * *

ఆ మర్నాడు—

కృష్ణమోహన్ హాస్పిటల్‌కి వెళ్ళిపోయాడు. బెడ్ మీద తీరిగ్గా పడుకొని.

కృష్ణమోహన్ యిచ్చిన సారధి డైరీలు చదవసాగింది రాధిక. అన్నీ అతి సామాన్యంగా వున్నాయి. యదాలాపంగా ముందు పేజీ త్రిప్పింది.

"రాధికా. నా ప్రణయ దేవతా——" తన పేరు. ఆ సంబోధనకు ఆమె ఉలిక్కి-పడింది. క్షణకాలాంతరము మళ్ళీ చదవటము మొదలు పెట్టింది.


"రాధికా. నా ప్రణయదేవతా! సారధి జీవితానికి నీవే సారధివి! ఇన్నాళ్ళ నా నిరీక్షణా, ఆరాధనా ఈ రాధ కోసమే! దూరంగా వున్నప్పుడు చూశాను. చేరువ అవగానే చెప్పలేని ఈ ఆనందాన్ని నా మనస్సు మోయలేకున్నది. ఆ జింక కళ్ళు జిగేలు మనే చూపు, నా కాళ్ళకి నీ చేరువుగా లాక్కెళ్ళుతున్నాయి. కాని ఎందుకో ఈ పెదవులు బిగుసుకు పోతున్నాయి. మనస్సులోని మాటని, ఆ మందిరంలోనే వుంచి తాళము వేస్తున్నాయి ఏం చెయ్యను, ఎలా చెప్పను? ఏ దేవతలైనా దయ తలచి, నన్ను కనికరించి నా మనసులోని మాటని నీకు తెలుపుతే బాగుండును. రాధ . నీ పాట ఎంత తియ్యగా వుంది!

"రాధ" చదువుతున్న రాధిక తృళ్ళిపడింది ఆ సంబోధనకి. తననే ఆ పిలుస్తోంది. ఇదంతా తన గురించే వ్రాస్తున్నది. రాధికకి తన గుండె కొట్టుకుంటున్న దడదడ శబ్దము వినిపిస్తోంది. తన ఆలోచనలని ఒక ప్రక్కకి నెట్టి మళ్ళీ చదవటము మొదలు పెట్టింది.

"రాధ...ఈ పాటలే లేకపోతే మనము కలిసే వాళ్ళమే కాదు కదూ! నీ పాటలో నా మాట కలిపి ఎన్ని రాగాలు పాడానో! ఆ రాగాలలో నా అనురాగాన్ని పొదవి నీకు నిశ్శబ్దంగా అంకితము చేశానో, నీకు ఎలా తెలుస్తుంది? నా కంటే నువ్వు బాగా పాడుతావు నేను నీకు పాట డైరెక్టు చెయ్యడ మేమిటి? మన వాళ్ళకి అసలు మతిలేదు! నువ్వే నా కున్న మతి పోగొడుతున్నావు. నీ పాటలోని రాగాలు గట్లు తెగిన సెలయేరుల్లా గలగల పారుతూ మెలికలు తిరిగి. ప్రతి మెలిక దగ్గరా నన్ను చుట్టేస్తున్నాయి. నీ పాట రాగాలకి, రాగ రంజితమైన ఆ స్వరానికి నేను నాగు పాములా బందీనై పోయాను! నా నిండు గుండెలో జ్యోతిలా వెలిగి పోతున్నావు! నా గుండెల్లోకి ఒక్కసారి....అంటే ఒక్కసారి త్రొంగిచూడు, నీ పాటతో నా గుండెల గోడలు ప్రతిధ్వనిస్తున్నాయి. బహుశా నీవూ యిదేస్థితిలో వున్నావేమో కదూ! ఎలాగైనా నీకు రేపు చెప్పేస్తాను!

రాధిక క్షణకాలము వూపిరి బిగపట్టింది దగ్గిర దగ్గిర చాలా పేజీల్లో యిలాంటి వర్ణనలే! అప్రయత్నంగా రాధిక కళ్ళు ముందు పేజీలు చదువసాగాయి.

"రాధీ నా మదిలో మమత ఎలా పొంగి పొరలుతోందో తెలుసా? గట్లు తెగి పారేస్థితికి వచ్చింది. ప్రతిరోజూ నా కలలో కనికరించేదేవి! నీ కలలో ఎప్పుడైనా కనీసము క్షణకాలమైనా కనిపించానా? ఈ


కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్® వల్ల ఆరోగ్యము కలుగును
ఫోస్ఫోమిన్
• శక్తిని పెంపొందించును.
• ఆకలిని అధికము చేయును.
• సహన శక్తిని హెచ్చించును.
• శరీరము యొక్క రోగనిరోధక శక్తిని ఎక్కువచేయును.
SQUIBB
Phosfomin
VITAMINS ELIXIR
SQUIBB®
SARABHAI CHEMICALS
® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్.
ఇన్కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్
మార్కుకు చిహ్నం: దీని లైసెన్సుడు
ఉపయోగదారులు కరంచంద్ ప్రేంచంద్
ప్రయివేట్ లిమిటెడ్
ఫోస్ఫోమిన్...
ఆకుపచ్చని పండ్ల రుచిగల
విటమిన్ టానిక్
Shilpi HPMA-35A/70 Te

ప్రేమ సంద్రాన్ని, దరి తెన్ను తెలియని అనురాగ అలలో చిక్కుకున్న నావని, ప్రేమతో చేయూతనిచ్చి. నీదరి చేర్చు కుంటావు కదూ! నీవు పాడే ప్రతి పాట లోని మాటలు ఎంత పుణ్యం చేసు కున్నాయో, కాసేపయినా నీ పెదవుల మీద పవ్వళిస్తాయి! నేను కూడా ఒక పల్లవి నైతే ఎంత బాగుంటుంది? ఎందుకో నావి పేరాశ ఏమో ననిపిస్తూంది''

ఎంతటి ఉత్కృష్టమైన ప్రేమో అను కొంది రాధిక, చాలా పేజీలు అలానే వున్నాయి. మరింకొక పేజీలో క్రొత్త విశేషాలు!

''రాధీ....రమ్మనగానే బీచ్ కి వచ్చావు. నీలో కూడా ఏదో కోరిక వుండి వుంటుంది. లేకపోతే పిలవగానే రావడానికి ఎందుకు ఒప్పుకొంటావు?? కాని నువ్వు నోరు విప్పి నేను ఆశించిన ఒక్క మాట కూడా అనలేదు. ఎప్పటిలా నవ్వుతూ మాటాడి వెళ్ళిపోతున్నావు. రోజూ కంటే నాలో పరిధ్యానం పాలు ఎక్కువవుతోంది. అది నీ వల్లనే-నిన్నే నేను ధ్యానిస్తున్నది.నాకు ఏమైనా జరిగితే బాధ పడే హృదయము నీకుంది అన్న నగ్న సత్యాన్ని ఈ రోజే తెలుసుకొన్నాక ఆ సంతోషము పట్ట లేకుండా వున్నాను. నీవు పాడుతున్న పాటలోని మధురిమ నాస్వాదిస్తూ, మైమ రచి చెయ్యి నా ఎదురుగా వున్న మైక్ మీద వేశాను. లూజ్ కనెక్షన్ వుండేమో వైర్ లో షాక్ కొట్టింది. గభాల్ని చెయ్యి తీసి వెనక్కి జరిగాను. నీ పాట ఠక్కున ఆగింది. నీ గొంతులో ప్రస్ఫుటమైన ఆత్రుత, ఆరాటము నా వేదనకి ఆజ్యంలా తోడై మండుతోంది రాధీ. ఈ మంటలకి నా మనస్సు మైనంలా కరిగి పోతోంది. కనీసము ఈ మంటలసెగ అన్నా నీకు తగులుతోందో లేదో!''

మరింకొక రోజు ముందుకు పోయింది రాధిక.

రాధీ-ఎందుకలా వున్నావు. ఈ రోజు పాడే పాట మనిద్దరము ఆఖరిసారి పాడే పాట అని నేను కలలో కూడా అనుకో లేదు. ఆ పాటలో ఆవేదన, దుఃఖము ప్రస్ఫుట మౌతున్నాయి, పాటలోని భావా లకి అనుగుణంగా మన గొంతులు అభిన యిస్తున్నాయి. దుఃఖాన్ని ప్రతిబింబిచే చోట నీ గొంతులో భావాలు చక్కగా స్పష్టమెయ్యాయి! ఇప్పటి వరకు పాడిన పాటల్లో ఈ పాట ఎంత అద్భుతంగా పాడావని! ఈ పాటని డైరీలో నీ గుర్తింపుగా వ్రాసుకోకుండా వుండలేను.

''మబ్బుల మాటున దాగిన జాబిల్లి
మమతల మాటున దాగిన నా చెలి''

పాట అప్రయత్నంగా రాధిక పెదవులు పాటలోని మాటలతో కదిలాయి, ఆమె కంఠము ఎవరో నొక్కిపట్టినట్లు అయ్యింది ఎటువంటి శబ్దము బయటికి వెలువడ లేదు___

యాంత్రికంగా ముందున్న వాక్యాల మీదకి తన దృష్టి మరల్చింది. రాధికా నీవు

చెప్పే విషయాలేవీ నా తల కెక్కడము లేదు. మీ నాన్నగారి ట్రాన్స్‌ఫర్ గురించే నేను ఆలోచిస్తున్నా. ఆఖరికి నేను చెప్పా లనుకొంటున్న నా కోరిక చెప్పకుండానే మరుగున పడుతోంది.

"సారధిగారు. మనం ఇలా మళ్లీ పాడే అవకాశము జీవితములో ఎప్పుడైనా వుంటుందా''—నీవు అడిగే ప్రశ్న, నా కోరిక ఒకటే! నేను నీకు ఏమని జవాబివ్వను. నేను మూగవాడ్ని రాధికా! మాటామంతీ లేకుండా బండరాయిలా నీ ఎదురుగా కూర్చున్నా! నా ఎదురుగా ఈ చల్లగాలికి కూర్చుని కబుర్లు చెపుతున్న నిన్ను. గభాల్న నా రెండు చేతులతో నిన్ను గాఢంగా గుండెలకి హత్తుకొంటే- నేను చెయ్యలేను. అదే నాలోని బలహీనతేమో! నేను ఒట్టి పిరికివాణ్ణి. అది కాక నీకు నాకు మధ్య ఎన్ని అంతస్తులు? ఆస్తి, అంతస్తు, కులం, మతము, అందము యింకా ఇలాటివి ఎన్నెన్నో. నీవు ఎంతెత్తు అయిన హిమాలయ శిఖరంపైద, ఆకాశానికి అంటుతున్న శిఖరాగ్రంలో వున్నావు. నేను ఆ పర్వతానికి అడుగున. ఎంత దూరం మనిద్దరిమధ్య ఎన్నికష్టాలకైన, ఎంత నష్టానికైన ఓర్చి నిన్ను చేరుకోవాలని నేను ఆరాట పడ తున్నా! ఈ సముద్ర ఘోషలాంటి ఆవేదన కనీసము ఒక్కమాటలో నైనా నీకు చెప్పలేక పోతున్నా. నా బలహీనత మీద నాకే అసహ్యమేస్తోంది.'' యింకొక పేజీ త్రిప్పింది రాధిక—

"రాధిక వెళ్ళిపోయింది! పోతూపోతూ నాలో మండుతున్న అగ్నిగుండాన్ని ప్రజ్వలించి, మరీ పోయింది.రాధిక వెళ్లిపోయాక పాడాలనే వుత్సాహం నాలో రోజు రోజుకీ చచ్చిపోతోంది. ఏమిటో ఈ మనుషులకి పిచ్చి—రాధిక వెళ్లాక పాడిన పాటలు చాలా బాగుంటున్నాయని అందరూ మెచ్చుకొంటున్నారు. వాళ్ళకోసము పాడానా? అవి నా రాధిక కోసము! అసలు రేడియో ఎప్పుడైనా వినడానికి తీరిక వుంటుందో లేదో! అసలు నన్ను గురించి ఎప్పుడైనా వినడానికి తీరిక వుంటుందో లేదో! అసలు నన్ను గురించి ఎప్పుడైనా తలుచుకొంటుందో లేదో!

చాలా పేజీలు ఖాళీగా వున్నాయి. కొన్నాళ్లు డైరీలు వ్రాయడము మానేసి వుంటాడు అనుకొంది రాధిక. యింకొక డైరీ తీసింది. అన్ని పేజీలు ఖాళీగానే వున్నాయి. చివరి పేజీలు తప్ప—

డిసెంబరు 12 వ తేది—

రాధీ-నువ్వు వెళ్ళిన ఏడాదికి హైద్రాబాదు వస్తున్నా! పాటకచేరీ చెయ్యడానికి పాటకచేరీ కంటే ముందు నిన్ను చూస్తాననే సంతోషము మనసు నిండా నిండి పొరలుతోంది. యింత హాయిగా నా మనస్సు ఈ మధ్య ఎప్పుడూ లేదు.

డిసెంబరు 13 వ తేది—

కచేరికి వచ్చిన వాళ్ళలో నువ్వు లేవు. నా కళ్ళు అణువణువు కచేరి స్థలాన్ని పరి



శీలించి, నిరాశని బహుమతిగా నాకు వ్రాసి గాయి. అసలు నేను పాట కచేరి చేస్తు న్నట్లు నీకు తెలిసి వుండదు. అందుకే మీ యింటికి ఫోన్ చేశాను. సరాసరి మీ యింటికి రావడానికి మనస్కరించటము లేదు.


ఆ సాయంత్రము—

రాధిక మనస్సు గతించిన జ్ఞాపకాలల్లో డైరిలోని సాయంత్రముతో లీనమై పోయింది.

బహుశా ఐదు గంటలై వుంటుంది. చల్ల గాలి సేద తీరుస్తోంది. నీరెండ నిర్మ లంగా ప్రవేశిస్తోంది నీవు వస్తా వని పబ్లిక్ గార్డెన్‌లో ఆశగా చెట్టు క్రింద ఎదురుచూస్తూ కూర్చున్నాను. నీవు చెప్పిన టైముకి అరగంట ముందే వచ్చాను. మ స్సులోని ఆరాటాన్ని అణచలేక! సరిగ్గా నీవు చెప్పిన టైము దాటి పదినిమిషాలు అయింది. ఫంక్ఛ్యుయాలిటికీ ప్రాధాన్యమిచ్చే నీవు లేట్ చెయ్యడమేమిటి? నీవు రావేమో ననే గుబులు గుండెల్ని అజ్ఞాతంగా కొరు కుతోంది! నిరీక్షణకి నిండు తనము వచ్చింది. నీవు రాలేదు. రాలేదన్న విసుగు విరక్తిలోకి మారే సమయంలో దేవతలా గేటు దగ్గర కనిపించావు. ఎదురు వచ్చిన నన్ను చూచి చిరునవ్వు నవ్వాయి నీ పెద వులు. నా జన్మ సార్థకమయ్యిందను కొన్నాను. క్షణంలో నీవు రెండు చేతులు జోడించి "నమస్కారం" అన్నావు. నేను నవ్వాను.

"బస్ టైమ్‌కి దొరకలేదు." సమయానికి రాకపోయినందుకు కారణము వివరిస్తున్నట్లు. 'ఫర్వాలేదంటూ' నేను పచ్చటి గుబురు చెట్లమధ్య వున్న లాన్‌లోకి దారి తీశాను. నా వెంట నువ్వూ వచ్చావు. యిద్దరము చెట్టు క్రింద చతికిల పడ్డాము. నువ్వు తలవంచు కొని కూర్చున్నావు నేను నిన్ను తదేకంగా చూస్తున్నాను. కనీసము ఈ రోజైనా నీతో చెప్పాలి.... నేను చెప్పేస్తాను నిన్ను ప్రేమిస్తున్నా మాట్లాడే లోపలే నువ్వు సంభాషణకి వుపక్రమించావు.

'సారధిగారు చాలా రోజుల తర్వాత మిమ్మల్ని ఈ రోజు చూడటం పడినందుకు



నాకు చాలా సంతోషంగా వుంది, మీకు ఒక్కసారి అయినా ఈ వూరు రావాలనిపించలేదూ! మర్యాద మన్ననతో నిండి వున్న నీ స్వరం నాకు నవ్వు వచ్చింది జవాబులేక! నన్ను చూడాలని నీకూ అనిపించిందన్న మాట. నా మనసు ఎందుకో నిండుగా వుంది.

"పోనీలెండి యిప్పుడైనా వచ్చారు" నీ సన్నని పెదవులు నవ్వు తున్నాయి నీ తలలోని సంపెంగల సుమపరిమళాలు గాలికి తేలి నా దరి చేరుతున్నాయి. ఈ సంధ్యా సమయాన్ని నా జీవితంలో మరిచిపోలేను! ఎంత మధురంగా వుంది! నీ కన్నులలో ప్రేమవాహినులై ప్రవహిస్తోంది! నా కళ్ళు భ్రమిస్తున్నాయేమో, కాలం కదలకుండా నిలిచిపోతే ఎంత బాగుంటుంది!

పర్సులోనుండి కవరు నా చేతికి అందిచ్చావు. అందులో ఏముందో చూడాలనే ఆత్రం, బహుశా వీటినే చెప్పలేక వ్రాసిన ప్రేమలేఖ అనుకొని నవ్వుకుంటూ కవరు విప్పాను! పసుపు వ్రాసిన ఈ శుభలేఖ! సెంటు వాసన గుప్పున కొడుతోంది. నా ఆశలు, ఆశయాలు తల్లక్రిందులయ్యాయి. రాధికా నీ ప్రక్కనున్న వరుడెవరు చూడటానికి నాకు మనస్కరించటం లేదు." నన్ను ఎత్తయిన కొండ మీద నుండి అధ: పాతాళానికి విసిరేసి నట్లుగా వుంది! ఇందాకటి ఆనందము అణుమాత్రం కూడా నాలో మిగుల లేదు! పెళ్ళి ఎప్పుడో చూశాను. సరిగ్గా మూడు

రోజుల వ్యవధి వుంది. బలవంతాన లేని ఆనందాన్ని ముఖానికి పులుముకోవాలని వ్యర్థ ప్రయత్నం చేస్తున్నా. నీ పెళ్ళి కార్డు కవరులో పెడుతుంటే అప్రయత్నంగా నా చేతులు వణికాయి.

''నా పెళ్ళికి రారు'' రాధిక అడిగింది.

శూన్యంలోకి చూస్తూ రాధిక ప్రశ్నకు జవాబు ఇవ్వలేదు. రాధికను నేను అపార్థం చేసుకొన్నానేమో: లేకపోతే రాధిక నన్ను ప్రేమించి, నాలోని బలహీనత లాంటి దానికి లొంగి తనలో ప్రేమని బహిర్గతం చెయ్యలేక పోయిందేమో! యింకా నా మనస్సు ఆమె మీద అనురాగంతో నాకు అనుగుణంగా ఆలోచిస్తున్నా, నేను వెర్రివాణ్ణి! మండుతున్న మనసు. మరుగుతున్న ఆశలు, బయట వాతావరణంలో మార్పుని నేను గ్రహించలేదు. మసగ్గా చీకటి క్రమ్ముకుంది. మా యిద్దరి మధ్య స్నేహ బంధము. ఆమెలో వుద్వేగాన్ని రేపివుంటాయి. రాధిక కన్నుల్లో అశ్రువులు, కర్చీఫ్‌తో తుడుచుకొంటూ ఆమె లేచింది.

''వెళ్ళి వస్తాను నమస్తే'! ఆమె చేతులు జోడించింది. మంచులో తడిసిన మల్లెలా వున్న కళ్ళల్లోకి సూటిగా చూడలేని నేను తలవంచుకొని బస్‌స్టాపు దాకా దించి వచ్చాను. ఇదే మా జీవితాలకి ఆఖరి సమాగం! రెండు రోజుల్లో రాధిక పరాయి స్త్రీ అవుతుంది; నేను ఈ బాధ భరించలేను ఆ రోజే బయలుదేరి మెడ్రాస్ వచ్చేశాను.

ఆ వూరు వదిలి వచ్చినా, నా తలలో ఆలోచనలు నన్ను ఎక్కడికీ పారిపోనివ్వకుండా ముప్పిరి గొన్నాయి. అనీగ రాధిక గురించే! నాలానే ప్రేమించి నాకు చెప్పలేక పోయిందేమో! లేకపోతే ఆ కన్నీరు—

అవ్యక్తంగాని బలహీనత మమ్మల్ని విడదీస్తోంది. విధి వంచించిందనుకొనే బదులు నన్ను నేను వంచించుకొన్నాను. నాలోని పిరికితనం నా ఆనందాన్ని బలిగొంది! ఆడ పిల్ల నోరు విప్పి ఏం చెబుతుంది! నేనే చెప్పలేకపోతే! అందరిలో వున్న బలహీనత కొంతలో తెగువచేసి త్రెంచుకొంటుంది. నాలో కూడా ఆ తెగువ ఆ చొరవ వుంటే ఎంత బాగుండేది! పెళ్ళికి వస్తానని ఎదురు చూసి, రానందుకు ఏమనుకొందో!

నా బాధ నలుగురితో చెప్పుకొంటే, హర్షించి సానుభూతి చూపగలిగే విశాల హృదయం ఎందరి కుంది? నేను పంపిన బహుమతి. శుభాకాంక్షలు అంది వుంటాయి!

ఈ రోజు నుండి రాధిక జీవితంలో నూతనధ్యాయం' ఇక ఆమెను తలచే అర్హత కూడా లేదు! జీవితంలో ఇదే ఆఖరి అధ్యాయం! త్వరగా ముగిసి పోతే బాగుండు! ప్రేమించడానికి అర్హత ధైర్యం వుండాలి! చూస్తూ చూస్తూ ప్రాణం తీసుకోలేను! నిజాన్ని నమ్మలేను. ప్రేమా-పిచ్చీ ఒకటే అంటారు. ఇందుకే కాబోలు!

పిచ్చి ఎక్కి తేనే బాగుంటుంది! పాత జ్ఞాపకాలు నా మనసుని గుచ్చి గుచ్చి తూట్లు పొడుస్తున్నాయి. నేను ఏం చెయ్యలేని నిస్సహాయ స్థితిలో వున్నా. మనసు ముక్కలయ్యాక శాంతి, హాయి ఎక్కడ?——

ఆ తర్వాత సారధి డైరీ వ్రాయలేదు.

చదువుతున్న రాధిక, సారధి బాధలో లీనమై పోయి, కన్నులు నుండి కన్నీరు కురుస్తున్నా ఆ ప్రేమ యత్నమే చెయ్యకుండా అలానే పడుకొంది.


* * *

రాధిక అయిదు, ఆరు రోజులనుండి ఆలోచనలతో సతమతమౌతోంది. కృష్ణమోహన్ ఈ డైరీలు చదివే వుంటాడు. అతని ఎదురుగా నిలబడాలంటేనే ఎందుకో భయంగా వుంది! కృష్ణమోహన్ రాధిక పరిస్థితి తెలిసి వుండి గమనించనట్లు వూరుకొన్నాడు. రాధిక చేసే ప్రతి పనిలో పరధ్యాన్నం తొట్రుపాటం ప్రస్ఫుటమౌతున్నాయి. రాధిక ప్రతికదలికా పరీక్షగా గమనిస్తూనే వున్న కృష్ణమోహన్, అతనికి తెలియని విషయం గూర్చి, ఎన్నోరకాలుగా వూహిస్తున్నారు. ఈ మధ్య అతని మనస్సు ఒకే ఒక విషయం మీద తీవ్రంగా ఆలోచిస్తూంది - సారధి డైరీల్లో రాధిక ఎవరో కాదు, తన అనురాగాన్ని, అప్యాయతని చూరగొంటున్న తన అర్ధాంగి!

ఏ పురుషుడూ సహించలేడు తన భార్యని యింకొకడు ప్రేమిస్తూన్నాడంటే అసలు కలలో కూడా లిప్తకాలం భరించ లేడు. ఆ ప్రేమతో పిచ్చి వాడైనటువంటి వాడిని తిరిగి తనే మామూలు మనిషిగా చెయ్యాలి. తన వల్ల నవుతుందా? తన కర్తవ్యం నిర్వర్తించాలి!

నేను అతి సామాన్యమైన మనిషిని. నాకు హృదయ ముంది. దానికి సంస్కారం సహృదయత జాలి వున్నాయి. కాని అవి కొన్నికొన్ని విషయాల్లో కరువౌతావేమో! స్వార్ధం సంస్కారాన్ని, సహృదయతని జయిస్తుంది, స్వార్థానికీ, సంస్కారానికీ, నా కర్తవ్యానికి మధ్య నేను నలిగిపోతున్నాను! నేను వేటిల్లో దేనికి ప్రథమ స్థానమివ్వాలి? సంస్కారం, సహృదయతతో, నాతోటి మనిషిని. మానవత్వముతోకూడిన మానవుడిగా నా కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. అది కాక సారధి పరాయివాడు కాదు. తన స్నేహితుడు ఒక నాటి చెలికాడు! కాని....కాని స్వార్థం నాకూ, నా ప్రేమకి పరీక్ష పెడుతోంది. ఎంత విశాల హృదయమున్నా——నలుగురిలో నా నైతిక విలువ దిగజారిపోతుందేమోనన్న భయం! రాధిక నా భార్య అగ్నిసాక్షిగా వేదమంత్రాల వాగ్దానలతో వివాహమాడిన వధువు! పెద్దల ఆశీర్వాదాలు, శుభాశిస్సుల అక్షింతలు తమ యిద్దరిమధ్య మధురమైన మమతల వంతెన వేశాయి! తీవ్రమైన ఆలోచనలతో తల పగలకొట్టుకుంటున్నా ఒక రకంగా స్థిరనిశ్చయానికి వచ్చాడు!

రాధిక చల్లని చూపు కరువయితే సారధి



పిచ్చి కుదరదు సరికదా, యింకా ఎక్కువౌతుంది' అవసరమైతే దీనికోసం నేను భార్యను త్యజించాల్సి వస్తుందేమో ననే భయం: ఆ దుర్భరమైన బాధ ఆ వేదన తను భరించలేడు.—కాని -తను అదే ఆ వేదనతో అలమటిస్తున్న మనిషిని, తన కర్తవ్యం విస్మరించి మరచిపోలేడు! అతని నిశ్చయం నిమిషంసేపు కూడా నిలువలేదు. అతని మనస్సు పరిపరి విధాల పోతోంది! ఒక వేళ రాధిక సారథిని ప్రేమించిందేమో! అలా అయితే తనని ఎందుకు వివాహం చేసుకుంది? ఈ నాలుగేళ్ళ వైవాహిక జీవితంలో రాధిక ఏనాడూ అనుమానించడానికి ఆస్కారం యివ్వకుండా నటించిందా? మొన్న హాస్పిటల్‌కి వచ్చినప్పటినుండి రాధిక పూర్తిగా మారిపోయింది. మనసులేని వగవగ ఎవరికీ శాంతి నివ్వదు. ఈ విషయం ముఖాముఖి రాధికని అడిగి తేల్చుకోవాలనే స్థిర నిశ్చయంతో, సరిగ్గా నాలుగు రోజులు మథనపడి, యింట్లో అడుగు పెట్టాడు కృష్ణమోహన్.

ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ ఎదురు వచ్చే రాధిక ఎదురు రాలేదు. సరాసరి ఆ

సమయానికి వంటయింట్లో వుంటుందని వూహిస్తూ వెళ్లాడు. ఆమె అక్కడ లేదు. ఇల్లు అంతా నిశ్శబ్దంగా వుంది. మేడమీద గదిలోకి వెళ్లాడు. గదిఅంతా మసగ్గావుంది. వెలుతురులేదు. రాధిక చేతిలో వున్న పుస్తకంలోకి దీక్షగా చూస్తోంది. లైటు వేసుకోకుండా అసలు ఆ చదువు ఏమిటి? అసలు చదువయితేగా, రాధికనాలుగురోజుల్లో మారిపోయింది. ఆ చలాకీతనం, చిలిపితనం యిప్పుడు మచ్చుకైనా లేవు. బహుశా తను ప్రేమించిన సారధికోసము తపిస్తోందేమో!

కృష్ణమోహన్ బూట్లచప్పుడు, ఆమెని చైతన్యపరచలేకపోయాయి. కృష్ణమోహన్ వస్తూనే లైటు వేశాడు. గది అంతా వెలుగుతో విరాజిల్లుతోంది. లైటువేసిన చప్పుడుకి రాధిక తలెత్తిచూసి తలదించుకొంది.

"రాధి" అన్నాడు కృష్ణమోహన్ ఆ పిలుపులో ఎటువంటి ఆప్యాయత, అనురాగం లేవు. అతని స్వరం చాలా నిర్వికారంగా వుంది. రాధిక తల ఎత్తలేదు.

"సారధి డైరీల్లో రాధిక, నువ్వు ఒకరేనని నాకు తెలుసుగాని తెలియవల్సిన విషయం యింకా ఒకటుంది."

ఏమిటన్నట్లు తలెత్తి చూసింది రాధిక. ఆమె కన్నులు కృష్ణమోహన్ చూపుల్ని ఎదుర్కొనాయి. రాధిక కన్నుల్లో బాధ సుడులు తిరుగుతోంది. ఆమెను అలా చూస్తూ అడగలేని కృష్ణమోహన్ చూపులు త్రిప్పుకొంటూ—

"నువ్వు....సారధిని ప్రేమించావా?

వెన్నెల్లో విందు

ఒక సినిమా తార కొంతమంది ప్రముఖుల్ని విందుకు ఆహ్వానించింది. ప్రముఖులతోటి సెక్రెటరీలు. జాయింట్ సెక్రెటరీలు, అండర్ సెక్రెటరీలు కూడా విచ్చేశారు. అనుకొన్న విందు పార్టీ బడ్జెట్ తారుమారయింది తారకు. క్షణం ఆలోచించి వూరుకుంది.

పాప్ మ్యూజిక్‌తో వెన్నెల్లో విందు ప్రారంభమైంది. పదార్థాలున్న పాత్రలు సెకండ్లమీద తరిగిపోతున్నాయి. తారకు భయం వేసింది.

"వెన్నెల్లో విందు మనిషి ఆనందిస్తాడా? లేక జంతువా?" సరదాగా అందర్నీ చూస్తూ అంది తార.

"మనిషి ఆనందించినట్లు జంతువు ఎలా ఆనందిస్తుంది?" ఎవరో అతిథి చమత్కరించాడు.

"నిజం! అవి ఆకలి తీరగానే ఆహారం తీసుకోవటం మానేస్తాయి." అర్థం కానట్లు అంది.

అంతే! చేతుల్లో వున్న స్పూన్లు ప్లేట్లలోకి జారాయి. గ్లాసుల్లో నీళ్ళు ఖాళీ అయ్యాయి. బ్రేవ్‌మన్న త్రేపులు ఒక్కొక్కరు పదిమార్లు అనసాగారు.

—వ్యాస్‌చంద్

ఎందుకు పెళ్ళి చేసుకోలేదు''

'నేను ప్రేమించలేదు; లేకపోతే మిమల్ని ఎందుకు పెళ్ళి చేసుకొంటాను?' అందామనుకొంది. కాని ఆమె గొంతు పెగలలేదు. గొంతులో నరాలన్నీ ఒక్కసారిగా బిగుసుకుపోయాయి. ముఖంలోకి నెత్తురుపొంగివచ్చి ఎఱ్ఱకలువలా అయ్యింది. యిది ఎంత సున్నితమైన సమస్య! దీని పరిష్కారం ఏలా? ఏలా? నేను ప్రేమించలేదంటే నమ్ముతారా? మీరు నన్ను అనుమానిస్తున్నారు. లేకపోతే ప్రశ్న ఎందుకు అడుగుతారు? నేను ఏం చెప్పినా మీరు నమ్మలేరు. సారధి డైరీలు అలావున్నాయి. రాధిక మనస్సు తర్కంలోకి దిగింది. అడిగినప్రశ్న ప్రశ్నలానే వుండిపోయింది.

ఎంత సేపటినుండో వుగ్గబట్టుకొన్న సహనం మెల్లిగా కరిగి కోపంలోకి మారింది. జవాబు ఎంతసేపటికి రాకపోయేప్పటికి—

''ఆడవాళ్ళకి అందమైన హృదయాలతో ఆడుకోవటం అలవాటేమో''—

ఎగతాళిగా సాలోచనగా అన్నాడు కృష్ణమోహన్. పౌరుషము, వుక్రోషం ఒకదానితో యింకొకటిపోటీ పడి ముందుకు రాలేక సతమత మౌతుంటే ఏదో చెప్పాలనుకొన్న రాధిక పెదవులు కంపించాయి. ఎటువంటి శబ్దం బయిటికి రాలేదు.

''రాధికా! నువ్వు చెప్పలేవు నాకు తెలుసు. నీ రహస్యం బయిట పడింది. చెప్పడానికిమాత్రం ఏముంటుంది. కాని.... నా జీవితంతో ఆడుకునే హక్కు నీకు లేదు.'' వుద్రేకంతో వూగిపోతున్నాడు కృష్ణమోహన్.

రాధిక అతని దూషణని భరించలేనట్లు రెండు చేతుల్తో చెవులు మూసుకొంటూ, తన శక్తినంతా కూడ గట్టుకొని లేచి నిలబడింది.

''నే....ను....సారధి విషయంలో కేవలం ఆదరం, అభిమానం చూపించాను. కాని....కాని అనురాగం ఆప్యాయత మాత్రం కాదు' అంది. దుఃఖంతో రాధిక గొంతు గద్గదమైయ్యింది. మళ్లీ తనే అంది ఎలాగో గొంతు పెగల్చుకొని—

''నా ఆదరణని సారధి అపార్థం చేసుకొన్నాడు. నేను మిమ్మల్ని మోసగించలేదు. కాని నేను భయపడుతున్నట్లే జరుగుతోంది. చివరి మాటలు అస్పష్టంగా వినిపించాయి కృష్ణమోహన్‌కి, అప్పటికే రాధిక రెండు చేతుల్లో మొహం దాచుకొని ఆ గదిలోంచి పారిపోయింది.

కృష్ణమోహన్ రాధిక మాటల అర్థము తనకి సరిగా అర్థమౌతోందా అని ఆలోచిస్తున్నాడు. రాధిక పడే భయమేమిటో సాలోచనగా ఆలోచిస్తూ రెండు అడుగులు వెనక్కివేసి అసహాగా వెనక వున్న టేబిల్ మీద చేయి వేశాడు. టేబిల్‌మీద వున్న ఫోటో "కీ'' అని చప్పుడు చేస్తూ వెనక్కిజరిగింది. సామాన్యంగా ఆ బల్లమీద పుస్తకాలుకప్ప మరేమీ వుండవు. ఆ చప్పుడు ఆయాన వస్తువు ఏమిటా అని వెనక్కి

తిరిగాడు. పది నెలల పసివాడి ఫోటో నవ్వుతోంది. నువ్వు ఎంత పెద్ద డాక్టరువైనా నన్ను దక్కించుకోలేక పోయావు. అని తన తెలివిని వెక్కిరిస్తూ విలాసంగా నవ్వుతున్నట్లుంది. అతని హృదయం కలుక్కుమంది. అన్యమనస్కంగా బల్లమీదవున్న వస్తువులను పరికించాయి అతని కళ్లు. రాధిక డైరీ పడివున్నది. రాధిక అలా వస్తువుల్ని డైరీలని పైన పడేసే అలవాటు లేదు. ఎంత పరధ్యానంగా లేకపోతే అలా చేస్తుంది, అతని మెదడులో మెరుపులా ఒక ఆలోచన తళుక్కుని మెరిసింది.

'డైరీలు మనసుల ప్రతిబింబాలంటారు. ఒక్కొక్కసారి బయటికి వెళ్ళగ్రక్కలేనిబాధ డైరీలలో లేఖల్లా వ్రాసుకోగలరు. రాధిక చెప్పిన మాటలు నిజమైతే, బహుశా డైరీలో కూడా అవే వుంటాయి. తన సమస్యకి తేలికగా పరిష్కారం లభిస్తుంది,' అనుకొంటూ రాధిక డైరీని తిరగేశాడు.

అన్నీ తనకి తెలిసిన విషయాలే! తన గురించి ఎంత ప్రేమగా వ్రాసుకొంది! కృష్ణా! నా ఆరాధనా ఈ అనురాగం కలిసి హారతిలా వెలిగి, మన యిద్దరి హృదయాలూ ఆ వెలుగులో వెలిగిపోవాలి! కృష్ణా! నిన్ను ఆరాధించే రాధ ఎప్పుడో నీకు ఆత్మార్పణం చేసుకొంది. క్షణకాలం కూడా ఎరుగని బేలను, నీ కోసమై ఎదురు చూస్తే ఈ పరితప్త హృదయానికి, నీవు నా చెంత ఎంత సేపున్నా తృప్తి లేదు.

కృష్ణమోహన్ ముఖంమీద ఒక గర్వరేఖ మెదలింది. తనకి కావాలి వాడి చివరి పేజీలు అనుకొంటూ గబగబా పేజీలు త్రిప్పాడు:

సారధి పేరు కనిపించినచోట 'కృష్ణమోహన్ కళ్ళు ఆగిపోయాయి. రాధిక డైరీని ఏదో తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు చదువసాగాడు.


"సారధిని హాస్పిటల్‌లో అలా చూస్తానుకోలేదు. సారధికి పిచ్చి అంటే మతిపోతోంది. కృష్ణకి ఎలా అయినా చెప్పి సారధి బాగు అవుతాడేమో కనుక్కోవాలి అనుకొన్నా దారిలో. కాని కృష్ణ నాకిచ్చిన డైరీలు! అబ్బ అవి డైరీలు కావు. ఒక మూగ మనసు ఆవేదన! ఆ ఆవేదన నేను అర్థం చేసుకొనేప్పటికి సమయం మించిపోయింది. సారధి! అన్నాళ్ల పరిచయంలో ఒక్కనాడు అంటే ఒక్కనాడు చెప్పి వున్నా నేను ఏం చేసి వుండేదాన్నో! నాకప్పుడు నీ మీద ఎటువంటి అభిప్రాయము లేదు. తోబుట్టువులు లేని నీకు, అది కాక మీ వాళ్ళని వదలి యింత దూరంగా వున్నావనే వుద్దేశ్యంతో సానుభూతి, ఆదరణా చూపిస్తే అపార్థం చేసుకొన్నావా? నీ మృదు మధురమైన స్వరానికి ఎవరుమటుకు లొంగిపోరు. ఆ మాత్రాన్న అభిమానాన్ని ఆదరణనని—అనురాగం ఆప్యాయత అని ఎలా అపోహపడ్డావు? నీ మనస్సులోని అభిప్రాయం సూచన మాత్రంగా నాకు తెలిసివుంటే, దాన్ని మొగ్గలో వుండగానే త్రుంచేసేదాన్ని. నువ్వు నీ ప్రేమ పోసి

పెంచిన కోరిక మహావృక్షమై, పుష్పించి ఫలించకపోతే,నేనుదోషినా? నేనుమాటాడే ప్రతి మాట నీ వూహా ప్రపంచములోనుండి చూస్తే ఆ వేరంగుల్లో కనిపించి వుంటాయి, దానికి నేను ఎంత వరకు బాధ్యురాలని?? అయినా ఎవరు మాత్రం కల గన్నారు ఈ రోజు నీ పరిచయం, నా జీవితాన్ని కలచి వేస్తుంది అని? ప్రేమించడం అందరిచేత కాదు సారథీ! ప్రేమించే ఆత్మస్థయిర్యం మహాబలం వున్నవాడే ప్రేమించాలి. పెదవి విప్పి మనసులోని మాట బయట పెట్టలేని పిరికివాడికి ప్రేమ ఏమిటి? పిచ్చిగాని? ఆఖరికి ఆ పిచ్చే నీ పవిత్ర ధ్యేయంగా చేసుకొని, నా మనస్సుని ఎంత బాధ పెడుతున్నావో నీకేం తెలుసు? ఇవన్నీ చదివిన కృష్ణ ఏమనుకొంటారు? కృష్ణ సంగతి నాకు తెలుసు. ఎలాగూ నన్ను ఈ విషయం అడుగుతారు. ఆ నిశితమైన దృక్కుల్ని తప్పించుకోవటం ఎలా? నేను ఏ విషయం చెప్పినా నమ్మరేమో? సారథీ విషయాలన్ని విశదీకరిద్దామంటే నీకు పిచ్చి! వారికి అనుమానం! బాబూ నువ్వు నాకు మిగిలిన జ్ఞాపకాల గతించిన ఘడియవి! నువ్వు వుంటే ఎలా వుండేదో ఈ పరిస్థితి! మా యిద్దరి అనుబంధము అనురాగాలతో అలరారేది అనుమానాలకి అపార్థాలకి ఆహుతి అయిపోతోంది! ఏ పురుషుడూ సహజంగా ప్రకృతి సిద్ధంగా సహించలేని తన భార్యని యింకొకడు ప్రేమిస్తున్నాడంటే! తను ఎంతో బాధ పడ్డాక గాని నన్ను అడుగరు వా రలాంటి అవమానానికి గురి అవ్వకముందే చచ్చిపోవటం మంచిదనిపిస్తోంది! భగవాన్! నేను ఏం పాపం చేశానని యింత మనోవ్యధ! అటు మనస్థిమితం తప్పిన సారథి ఇటు మండే మనసుతో మరుగుతున్న కృష్ణ! మధ్యలో నేను—ఏటూ తేల్చుకోలేక! ఈ నరకాన్ని నేను భరించలేను. బాబూ! రమ్మని చెయ్యి ఎత్తి పిలిచే నీ ఫోటో చూస్తుంటే నీ దగ్గరికి వచ్చెయ్యాలని నా మనస్సు ఆరాటపడుతోంది! ఈ అమ్మని ఎంత నిర్దయగా వదిలేసి వెళ్ళిపోయావు!"

స్వార్థాన్ని జయించిన మనస్సులో సహృదయత సంస్కారము చోటు చేసుకొన్నాయి. మంచు తెరలు విడిపోయాయి. ప్రతి విషయము వివేకంతో విశదీకరిస్తున్నట్లుంది. మేధస్సుసంఘర్షణలో నలిగి అశాంతి, ప్రశాంతత చేకూర్చుకొంది.

గదిలో మంచముమీద పడుకొని కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్న రాధిక ముఖాన్ని రెండు చేతుల్లోకి తీసుకున్న కృష్ణమోహన్, తన తప్పుకి పశ్చాత్తాప పడుతున్న స్వరంతో "రాధి నేను సామాన్యమైన మనిషిని, నాలోని బలహీనతని జయించలేక నిన్ను అనరాని మాటలు అన్నాను నన్ను క్షమించు...."

అంత ఏడుపులోనూ రాధిక తన చేతిని అతని నోటికి అడ్డుగా పెట్టింది. అనే మాట అసంపూర్తిగానే ఆగిపోయింది.



అతని గుండెల్లో తల దాచుకొన్న ఆమె అలా వుండిపోయింది. ఎన్నడూ ఎరుగని వ్యథతో కన్నీళ్ళుగా కుమిలిపోయిన మనస్సులు లిప్తకాలం శాంతిని పొందుతున్న క్షణాలు.

* * *

చివరి పేజీ అంతా కన్నీటితో పూర్తిగా కడుక్కుపోయింది. అతి ప్రయాసమీద అక్షరాలన్నీ కూడ బలుక్కుంటున్న కృష్ణమోహన్, బాబు ప్రసక్తి, రాధిక నిర్ణయము అతన్ని కలచివేసింది. కన్నీటితో నిండి అతనికనులకి గదిలో వస్తువు లన్నీ అలుక్కుపోయాయి!

"రాధీ! నేను చెప్పేది అర్థమౌతుందా నీ సహాయం లేనిదే పని జరగదు నువ్వు నా మాట వినాలి:"

అప్పటికి అరగంట నుంచి సారథి విషయం వివరంగా చెబుతున్న కృష్ణమోహన్ సూటిగా చెప్పలేక, పరోక్షంగా ప్రబోధిస్తున్నాడు. అప్పటి దాకా ఓపిగ్గా వింటూ కూర్చున్న రాధిక గభాల్న ముఖం త్రిప్పుకొంది. తన చేత కాదు. తను చేయలేదు. హే భగవాన్! నాకీ విషమ పరీక్ష పెట్టకు! కనిపించిని దేవుడ్ని ప్రాధేయపడి ప్రార్థిస్తోంది.

యింత సేపటి ప్రయత్నం వృథా అయినా పట్టిన పట్టుదల వదలని కృష్ణమోహన్ కూర్చున్న వాడల్లా లేచి రాధిక

బుజాలు గుచ్చి పట్టుకొని, ఆమె ముఖం లోకి తొంగి చూస్తూ 'చెప్పు రాధీ'' అని బ్రతిమాలు తున్నాడు.

అతనిని విడిపించుకొని లేచిన రాధిక సోఫాని ఆసరగా చేసుకొని నిలబడుతూ, "సారధి ప్రేయసిగా నటించ మంటారు మీరు. ఎంత త్రిప్పి చెప్పినా మీ మాటల అర్థ మవేగా?' అంది తెచ్చిపెట్టుకున్న నిబ్బరంతో కుండ బ్రద్దలు కొట్టినట్టు మాటల్లో దాగున్న నగ్న సత్యాన్ని బయట పడేసింది.

అవునన్నట్లు చూశాడు కృష్ణమోహన్ రాధిక వైపు,



"మీకు దయ లేదు. మనిషి కాదూ! ఎవరైనా భార్యని పరాయి వాడి ప్రేయసిగా నటించమంటారా? మీ యిల్లాలికే మీరు అన్యాయం చేద్దామనుకొంటున్నారా? బాబు బ్రతికి లేడు కాని, వాడుంటే మీరు యిలా అడగ గలిగే వారేనా???' దుఃఖంతో రాధిక గొంతు పూర్తిగా పూడుకు పోయింది

కృష్ణమోహన్ సాహసాన్ని రాధిక మొండి తనం జయించినా, పట్టుదల మాత్రం తన్ని వదిలిపెట్టి పోలేదు. ఆదో రకమైన ఆవేశం అతనిలో చోటు చేసుకొంది.

ఇదేనా సారధి అంటే వున్న అభిమానం? నీ ప్రేమేయం లేకపోయినా, పరోక్షంగా, అతనిలో ప్రేమ జనించడానికి నువ్వే కారకురాలవు! నిన్ను తలచి, తలచి, తపించి చివరికి మతి స్థిమితం తప్పి నటువంటి స్థితిలో కూడా నిన్నే కోరుకుంటున్నాడు! అతను అలా నిరంతరము నీ కోసం తపిస్తుంటే నీకు తెలిసి సుఖంగా వుండ గలవా? నీ వల్ల ఒక మనిషి ఈ ప్రపంచానికి దూరంగా వెలివేయ బడ్డ వాడిలా. జీవచ్ఛవంలా బ్రతుకుతుంటే నీకు మనశ్శాంతి వుంటుందా??"

పరోక్షంగా ఈ ఘోరానికి కారణం నేను అని తెలుసు కాని, నటించే శక్తి నాకు లేదు. నేను నటిని కాదు. సారధి మీద సానుభూతి వుంది కాని, ఎలా. ఎలా? రాధిక హృదయం ఆక్రోశిస్తుంది? మాటలు బయటికి పెగిలి రావటంలేదు.

అయినా మొండిగా పంతంగాఅంది రాధిక.

'స్నేహలతా కుంజ సౌరభాన్ని ఆస్వాదించే అనురాగ పూర్ణమైన హృదయము కొందరికైనా వుంటుంది. కాని సంసారం లోని సుమ- పరిమళాలను నిస్వార్థంగా పంచి పెట్టే సంస్కారం ఉత్కృష్టమైన మనస్సు ఎందరికుంటుంది? మీరు సరిగా ఆలోచించండి అయినా నాది అంత విశాల హృదయం గాదు.''

రాధిక మొండి తనము కృష్ణమోహన్‌లో విసుగు కలిగించింది. మొండిగా శిలలా నుంచున్న రాధికకి ఎటువంటి మాట అంటే వాడిగా తాగులుతాయా అని ఆలోచిస్తున్నాడు. పోయిన బాబుని మరిపించడానికి యిన్నాళ్ళు తను విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు. తనే గాయాన్ని తెలుసుకున్నాడు! అదే ఆఖరు అస్త్రమైన్నట్లు తన పని సానుకూలమౌతుందనే విశ్వాసంతో తను మంచి పని చేస్తున్నానని ఆత్మతృప్తితో—తెచ్చి పెట్టుకున్న కోపంతో అన్నాడు. ''సారథి వుసురు తగిలే నీ బాబు బ్రతకక లేదు. తెలుసా?'' బెదిరిస్తున్నాట్లుగా వుంది అదేదో నిజమైనట్లు!

రాధిక భయంతో బాధతో పెను తుఫానుకి ఆగలేని లతలా వూగిపోయింది క్షణకాలం! మదిలోని బలహీనతనే బ్రహ్మాస్త్రంలా వుపయోగిస్తే ఏముంది యింక? కృష్ణమోహన్ మాట నిజమేనేమో అనిపిస్తోంది! సారథిని ఆ విధంగా వదిలేస్తే తను చిత్రవధ అనుభవిస్తుంది. తను ఎక్కడున్నా ఆ సంగతి పూర్తిగా తెలుసు. తిక్కగా ఎదురు తిరుగుతున్న మనస్సుని అదుపులో పెట్ట ప్రయత్నిస్తోంది రాధిక.

మెత్తపడుతున్న రాధిక మనస్తత్వం గ్రహించిన కృష్ణమోహన్ ''నువ్వు నా భార్యవి, నాతో పాటు బరువుగా బాధ్యతలు పంచుకోవలసిన దానివి నేను సహృదయంతో అంగీకరిస్తున్నా కాబట్టి నిన్ను ఈ పనికి ప్రోత్సాహిస్తున్నా.', అనునయంగా అన్నాడు.

'నేను మీరు చెప్పినట్లు చేస్తాను. కాని సారథి కోలుకున్నాక నేను నటించానని తెలిసి మళ్ళీ మొదటికి వస్తే?'' అనుమానంతో భయం భయంగా అడిగింది రాధిక.

కృష్ణమోహన్ గుండె నొక్కిపట్టినట్టు అయ్యింది. రాధిక తెలివి తక్కువది కాదు మొహం అటు త్రిప్పుకొని—

''అలా జరగదు'' ఖచ్చితంగా ఆమెకి నమ్మకం కలిగిస్తున్నట్లు పైకి అన్నాడు. కాని అతని అంతరాత్మ ఆక్షణం కూడా వస్తే? రాధీ సారథికోసం నీ జీవితం అంకితమైపోవల్సి వుంటుంది. అది రాధికకి అనుమానం కలుగకుండా అతని ముఖంలో మారే రంగులు ఆమెకి కనిపించ కుండా వుండేందుకు—

'రాధిక అంగీకారానికి సంతోషం ప్రకటిస్తున్నట్లు ఆమెని హృదయానికి హత్తుకొన్నాడు! రాధిక ముఖం అతని విశాల

వక్షస్థలంలో కిమ్మనకుండా దాగింది.

ఆ మర్నాడే సారధిని హాస్పటల్ నుంచి యింటికి తీసుకు వచ్చారు. రాధిక అతనితో ఎలా ప్రవర్తించాలో క్షుణంగా బోధించాడు. సారథి కోసం వాడాల్సిన మందులు తెచ్చి అతి జాగ్రత్తగా ట్రీట్ చెయ్య సాగాడు. రాధిక పాటలే సారధికి ఆయువుపట్టు! పాత పాటలు పాడించి గతస్మృతులు జ్ఞప్తికి వచ్చేటట్లు చేయ సాగాడు.

యిష్టంలేని పని చేస్తున్న రాధిక లోపల అగ్ని పర్వతాలు బ్రద్దలవుతున్నా చిరునవ్వుతో మెదలేది. అది తెలిసి కూడా ఏమి ఎరగనట్లు ప్రవర్తించేవాడు కృష్ణ మోహన్. ఒంటరిగా వున్నప్పుడు రాధిక చివరి ప్రశ్న అతన్ని దహించేసేది. తను తను ఒకవేళ అది అనుకూలించకపోతే రాధికని వదలుకో గలడా? భరించలేని బాధతో కణతలు నొక్కుకునే కృష్ణమో హన్‌ని ఎన్నోసార్లు చూసిన రాధిక నిట్టూర్చడం కన్నా ఏమీ చేయలేక పోయేది.

ఈ మహా వ్యవదికి తోడు బయటవాళ్ళ విసురులు! డాక్టర్ భార్య చేత పేషంటుని ట్రీట్ చేయిస్తున్నాడని! హాస్పిటల్‌లో వాళ్ళకి కృష్ణమోహన్ మీద కబుర్లు చెప్పు డానికి రోజుకున్న ఇరవై నాలుగు గంటలు సరిపోవడం లేదు. లేని పోని రంగులు పూసి, రాధిక విధిలేక కృష్ణమోహన్‌ని పెళ్ళి చేసుకొన్నదని, కట్టుకున్న భర్తని తెలివి తక్కువ వానిగా చేసి, తన ఇష్ట మొచ్చినట్లు ఆటలాడుతోందని యింకా ఇలాంటివి ఎన్నో!

ఒక మంచి పని చెయ్యడానికి సమా జంలోని బలహీనతకు లొంగిపోరు సాహ సికులు ఎవరూ! ఎన్నో రకాలుగా బయట వాళ్ళు తర్కించుకొంటున్నా, వుందబట్టలేక తననే ధైర్యంగా ముఖం మీద అడిగే వాళ్ళకి చిరునవ్వుతో జవాబుచెప్పుతున్నాడు కృష్ణమోహన్! ఏడాదిలో బాగు అవుతాడను కొన్న సారధి ఆరునెలల్లో మామూలు మనిషి అయ్యాడు! రాధిక కృషి, కృష్ణ మోహన్ పట్టుదల విజయాన్ని సాధిం చాయి.

* * *

హాల్లో కృష్ణమోహన్ ఏదో మెడికల్ జనరల్ చదువుకుంటున్నాడు. అతని ప్రక్కన కూర్చున్న రాధిక ఏదో పుస్త కంలో బొమ్మను చూస్తూ యాధాలా పంగా తిరగేస్తోంది. సారధి బయటికి వెళ్ళాడు.

"మీరు సారధికి ఆ విషయం ఎప్పుడు చెబుతారు?'' అంది రాధిక.

"ఏ విషయం?" అంటూ పుస్తకం ముయ్యబోయి మళ్ళీ యింకో పేజీ తిరగ వేస్తూ "ఓహో అదా చెబుదాంలే" అన్నాడు లెక్కలేనట్లు.

"ఎప్పుడు ఈ ప్రస్తావన తెచ్చినా, ఈ విషయం మీద అసక్తి లేనట్లు తప్పించుకో వాలని జూస్తారేం?'' అంది రాధిక ఎలా

గైనా తేల్చుకోవాలనే పట్టుదల ఆమెలో నానాటికి పెరిగిపోతుంటే కృష్ణమోహన్ చాచేటుగా, సాలోచనగా జవాబిస్తాడు ఎప్పుడూ!

కృష్ణమోహన్ కళ్ళు మూకొని తల వెనక్కి వాలుస్తూ భారంగా నిశ్వసించాడు. ఎలాగు జవాబు చెప్పటం తప్పదు అనుకొంటూ.

'ఆ సక్తి నాకు ఎందుకు లేదు. అనుకున్నవి అనుకునట్లు జరిగితే అంతా మంచి. కాని, ఒక వేళ ఈ వ్యవహారం ఎదురు తిరిగితే, అట్టుకునే స్థితి నీకూ నాకూ ముందు వుండాలి రాధీ. అంతటి ఆత్మ స్థయిర్యం, ఆత్మ బలం వున్నాయో లేవో ముందు చూసుకో వద్దూ, అదీ కాక సారధికి కూడా అంత మనో బలం వుండాలి విని సహించడానికి'' అన్నాడు.

కృష్ణమోహన్ మాటలు అర్థం చేసుకో లేనంత అడవి మనిషి కాదు రాధిక. తెగిన తీగలు ఏ విధంగా శృతి చెయ్యలేమో, గతి తప్పిన ప్రేమని ప్రేమించలేము. మెచ్చుకోలేం! ప్రేమరాగం, తల వీణియపై అపశృతి పలికితే తను భరించ లేదు

''సంస్కారానికి సహృదయతకి ఒక హద్దు వుంది హద్దులు అతిక్రమిస్తే అమృతం హాలా హాలం అవుతుంది. కట్టుకొన్న భార్య నిదానం చెయ్యడానికి నేను వస్తువుని కాను, మీరు హరిశ్చంద్రుడు కారు: అయినా సారధికి అన్ని విషయాలూ వివరించనా మూర్ఖంగా ప్రవర్తిస్తా ననుకోను! ఒక వేళ అలా ప్రవర్తిస్తే అతని మా నాన అతను పోతాడు. సంస్కారం పేరుతో నా సంపర్కాన్ని వదులుకోవా లనుకొంటున్నారు మీరు. మీరు స్నేహానికీ, ప్రేమకీ భేదము కనుక్కోలేక పోతున్నారా? మీకు నా మీద అనుమానం వుండబట్టే మీరు.... మీరు యిలా ప్రవర్తిస్తున్నారు.''

అమానుషమైన అవమానం ఆమెలో ఆరని అగ్నిని లేపింది! కృష్ణమోహన్ మొహం బాధతో క్షణకాలం ముడుచుకు పోయింది. రాధిక సంగతి తెలిసి తెలిసి తను అలా అనుకోడు, ఆమె తీవ్రమైన ఆలోచనలు అతన్ని భయపెట్ట సాగాయి. పశ్చాత్తాప పడుతున్న స్వరంతో ' లేదు. రాధి ఈ రోజు చెప్పేస్తాను'' అన్నాడు.

వరండా స్థంభం దగ్గర నీడ కదలినట్లు అయ్యింది. కృష్ణమోహన్ పరికించే లోపలే అడుగుల చప్పుడు, దాని వెనక సారధి చేతిలో పేకట్‌తో ప్రవేశించాడు. తిరిగి తిరిగి అలసిపోయినట్లు వున్నాడు వస్తూనే సారధి చేతిలోవున్న పేకట్ బల్లమీద పడేశాడు. చూడబోతే అతను వాళ్ళ సంభాషణ విన్నట్టే వున్నారు అనుకొన్నాడు కృష్ణమోహన్! ఏం చెయ్యాలో తోచని అతను ఏదో ఒకటి మాట్లాడుతున్నట్లుగా ''ఎక్కడికి వెళ్ళావు? అలా వున్నావేం?' అన్నాడు.

''అబ్బే! ఏం లేదు, బాగానే వున్నాను, తిరిగి తిరిగి అలసిపోయాను అంతే: చల్ల

గాలికి కూర్చుందాంరా అంటూ లాన్‌లోకి దారి తీశాడు.

మెత్తటి గడ్డిలో పడుకొని కృష్ణమోహన్ అటూ ఇటూ దొర్లాడు. అతని దగ్గరే సారధి కూర్చున్నాడు. అతని ముఖంలో స్థిర నిశ్చయం కొట్టవచ్చినట్లు కనపడుతోంది!

'కృష్ణా నా సంగతి అంతా నీకు తెలుసు, నాహృదయంలో నన్ను మనిషిగా మార్చడానికి తాపత్రయ పడ్డావు— మార్చావు. నేను నీ ఋణం తీర్చలేను" కృతజ్ఞతతో నిండిన సారధి కంఠస్వరం క్షణకాలం ఆగింది. కృష్ణమోహన్ తల ఎత్తి చూశాడు.

"నేను నిన్నొకటి అడుగుతాను సూటిగా చెప్పు, రాధిక మీద నీకు ఎటువంటి అనుమానం లేదు కదూ? కేవలం సహృదయంతోనే రాధికని ఈ పనికి నియోగించావు కదూ?" అన్నాడు సారధి.

రాధికమీద నాకు ఎటువంటి అనుమానం లేదు అన్నట్లు తల వూపాడు కృష్ణమోహన్.

"కాని నేను రాధికని ప్రేమిస్తున్నాను"

కృష్ణమోహన్ వులిక్కి పడ్డాడు. అది గమనించీ, గమనించనట్లు తన ధోరణిలో ముందుకు సాగిపోయాడు సారధి—

"రాధిక నీ భార్యని నాకు తెలుసు, నా ప్రేయసి. నా రాధ నాలో అలానే వుంది. నా వూహల్లో నా వూపిరిలా అనునిత్యం విహరిస్తూ వుంటుంది. రాధి నా ప్రాణం. నా ప్రేయసి పొరపాటున, కలలో కూడా క్షణకాలం కూడా మరువలేను. కాని రాధిక నీ భార్య నా ప్రేయసి నాలో సజీవంగా జీవిస్తోంది! ఆ రాధకూ నీ రాధికకీ సంబంధం లేదు కృష్ణా! ఆ నాటి క్షణమే నాకు శాశ్వతమైనది. ప్రతిరాబోయే క్షణం గతించిన ఆ క్షణంలో కరిగి పోవాల్సిందే"

సారధి గట్టిగా నిట్టూరుస్తూ క్షణకాలం ఆగాడు.

కృష్ణమోహన్ యిబ్బందిగా అటూ ఇటూ కదిలాడు!


'కృష్ణా, సంస్కారం గల సహృదయత నీకు వుంది. రాధిక నువ్వు లేక పోతే రోజు నీతో యిలా మాటాడేవాడిని కానేమో! నీలో వున్న ఔన్నత్యంలో ఒకటోవంతు అయినా నాలో వుందో లేదో నాలోని బలహీనత, నీవు స్నేహితుడవని విప్పి చెప్పాను, నన్ను క్షమించు! సంస్కారానికి కూడా ఒక హద్దు వుంది, మనలో ఎవరు ఆ హద్దు దాటినా రెండు హృదయాలు బద్దలౌతాయి."

చివరి మాటలు గద్గదంగా వినిపించాయి కృష్ణమోహన్‌కి, అతను లేచి సారధీ భుజం తట్టుతూ 'ఓ దార్పుగా—

'సారధీ, నీ ప్రేయసి రాధికని ప్రేమిస్తుంటే, మధ్యలో నాకేం బాధ, కాని నాకు నువ్వు మాట యివ్వాలి' అన్నాడు!

ఏమిటన్నట్లు చూశాడు సారధి.

"యిలా తెగిన గాలిపటంలా తిరుగకు.



సాధ్యమైనంత త్వరగా పెళ్ళి చేసుకో! నీ ప్రేయసికీ, నీ మనస్సుకి ద్రోహం చెయ్యమని కాదు నేను చెప్పేది తోడుగా వుంటుంది. కాలంతో పాటు మనమూ ముందుకు పోవాలి! అని కాక నువ్వు అలా వుండి పోతే రాధిక బాధ పడుతుంది తన వల్లననే బాధతో కృంగి కృశించి పోయే అవకాశముంది. అతి సున్నితమైన హృదయం కల ఆమెను బాధ పెడతావా?'' అన్నాడు.

సారధి మీద కృష్ణమోహన్ మాటలు బాగానే పనిచేశాయి. ఈ విషమ సమస్య తేలిగ్గా పరిష్కారం జరిగింది. తేలిగ్గా వూపిరి పీల్చుకొన్నాడు కృష్ణమోహన్. అయిష్టంగానే సారధి కృష్ణమోహన్ మాటలు ఒప్పుకొన్నాడు, రెండు రోజుల క్రితం కృష్ణమోహన్ లేనప్పుడు రాధిక చెప్పిన విషయాలు సారధి మదిలో మెదులుతున్నాయి. కృష్ణమోహన్‌ను మనస్ఫూర్తిగా ప్రేమించింది. ఆమెని తను బాధ పెట్టలేడు. చూస్తూ అక్కడ యింకొక్క క్షణం కూడా వుండలేడు, తనకి కావాల్సింది ఈ రాధికే! పెళ్ళి అయినా పోయినా ఈ రహస్యం తన హృదిలోనే సమాధి అయిపోవాలి, అని స్థిర నిశ్చయానికి వచ్చాడు.

భోజనాంతరము, ఆ రాత్రి తను వెళ్ళిపోతున్నట్లు సారధి రాధకి కృష్ణమోహన్‌కి చెప్పాడు రాధిక సంతోషంగా అతని ప్రయాణానికి అంగీకరించింది సారధిని సాగనంపటానికి రాధిక కృష్ణమోహన్ వరండాలోని ఆఖరి మెట్టు దాకా వచ్చి ఆగిపోయారు వెళ్ళిపోతున్న సారధి చెయ్యి మృదువుగా నొక్కుతూ 'పెళ్ళికి మర్చిపోకుండా పిలువు'' అన్నాడు ''అలాగే' అన్నాడు తల వూపుతూ; రాధిక గుండె కొట్టుకోవటం క్షణ కాలం లయ తప్పింది.

వెళ్ళిపోతున్న సారధిని చూస్తూ అలానే నిల్చున్నారు. మిగిలిన మానవత్వంతో దైవత్వాన్ని సాధించే కృతనిశ్చయంతో కదిలిపోయాడు సారధి

సాగరానికి నదికి చెలియలి కట్ట సరిహద్దు అయి నిలచింది.

స్వార్థానికి, స్నేహానికి మధ్య సంస్కారం సహృదయం చెలియలి కట్టలా నిలిచిపోయాయి సమాజంలో అత్యున్నతమైన సంస్కారానికి కూడా సరిహద్దు వుంది. నిరూపించాయి మానవత్వం సహృదయం!

దిల్ ఏక్ మందిర్

శ్రీమతి లక్ష్మి

భోగ లాలసత్వానికి, సమస్త సుఖాలకీ ఆదిమూలం డబ్బు. అది ఉంటే ప్రపంచంలో చాలా వినోదాలూ, విశేషాలూ, అనేక రకాల పాత్రలూ ఆనందించగల సమర్థులు డబ్బుకి దాసోహం అంటారు.

డబ్బులేని వాడికి ఈ ప్రాపంచికపు మాతాలపైన మోజు కల్గిందో, పిచ్చివాడికి కల్లు తాగించి అమ్మవారి జాతరలో విడిచి నట్టుంటుంది. ఆ సమయంలో వాడి చేష్టలు సరిద్దుదామనుకోవడం సాహసమే కదా!

మత్తువదిలి తన ఉనికి తెలిపి, చేసిన పని సరైనది కాదని పశ్చాత్తాపపడి, అతి అపురూపమైన కోమలి, సౌందర్యరాశి ప్రేమతో లాలించి తన హృదయ సామ్రాజ్యాన్ని దివ్యమైన హుందాతో ఏలే మహా మహారాణి తన భార్య సుశీల, తనబంగారు చిన్నారులిద్దరూ గుర్తుకొచ్చి క్షణికమైన సుఖాలకు బానిసై, బలహీనతకి లోడి పోయి, ఎన్నోసార్లుచేసిన వాగ్దానాలు నిలుపుకోలేక పోతున్నందుకు సిగ్గుపడి విరక్తితో మమత, మానవత్వం ముందు తల ఒగ్గి ఇంటి నించి వెళ్ళిపోయాడు సుశీల భర్త రావ్.

* * *

రావ్‌కి శేఖర్ అనే డాక్టర్ స్నేహితుడున్నాడు. అతనిదొక వింత మనస్తత్వం.

మనిషి, అతనికి వచ్చే బాహ్య రోగాలు ఉద్రేకాలు, నివారణోపాయాలూ అతనికి తెల్సు. మనిషి మనస్సు, మమత, నిశ్వారమైన మానవత్వంకోసం అతని అన్వేషణ ఈ అన్వేషణలో అతను ఇరుకు సందులకీ వెళ్ళాడు. రాజమార్గాలూ చూశాడు మురికి గోడల పూరిగుడిసెలూ, దేవేంద్ర వైభవాన్ని ఊహకి తెచ్చే విశ్రాంతి భవనాలూ అతని అన్వేషణలో ఉన్నాయి. తన పర భేదం లేకుండా, చేతనైన సహాయం చేస్తూ, సేవలు చేస్తూ, వయస్సు బాహ్య సౌందర్యం కప్పే పొరల్లో మునిగి పోకుండా, అతి నిర్లిప్తంగా, జీవితాన్ని గడుపుతున్న రోజుల్లో చిన్ననాటి స్నేహి

తుడు రావ్ తారసపడేసరికి, మండుటెం డలో దాహంతో పోతున్న వాడికి మంచి నీరు దొరికి నట్టయింది శేఖర్‌కి. అతనిలో అంతర్గతంగా ఉన్న అన్వేషణకి, చిక్కు సమస్యలకి సుశీల వ్యక్తిత్వంలో సమా ధానాలు దొరికాయి. అందుచేత డాక్టర్ ఆమెని ఉన్నత వ్యక్తిగా ఆరాధిస్తాడు. ఆమె వ్యక్తిత్వం కోసం, అభిమానించే స్నేహితుడికోసం తన సర్వస్వాన్నీ అర్పిం చడానికి సిద్ధపడ్డాడు-ఒంటరివాడు, నా అనే పూచీ లేని డాక్టర్.

* * *

సుశీల సార్థక నామధేయ. ఎన్ని కష్టా లైనా ఓర్పుతో, చిరునవ్వుతో స్వీకరించి కర్తవ్య నిర్వహణ కోసం ముందంజ వేయగల సహనశాలి. దుఃఖ జీవుల పాలిటి దయామయి. కామాంధకారుల పాలిటి కాల నాగు: గృహిణిగా, తల్లిగా ప్రేమమయి, అనురాగమయి. సుఖశాంతులకు ఆవా నిలయం. ఎన్నికష్టాలైనా భరించి పిల్లలకు విద్యా బుద్ధులు చెప్పించి, చక్కని భావి పౌరులుగా తీర్చి దిద్దడమే ఆమె ధ్యేయం. ఇటువంటి మహాసాధ్వి ఐన సుశీలకు ముఖం చూపించడానికి సిగ్గుపడి వెళ్ళి పోయాడు ఆమె భర్త,

సుశీల తన భావాలకూ, ఆశయాలకూ, నమ్మకాలకూ వ్యతిరేకమైన పరిస్థితుల నెదుర్కోవలసి వచ్చినందుకు భయపడదు. ప్రపంచమెన్ని కారు కూతలు కూసినా తన మనస్సుకు నచ్చిన పని చెయ్యడంలో ఆమె ఎన్నడూ సంకోచించదు. పరిస్థితుల కనుకూలంగా తన మనస్తత్వాన్నే మల్చు కున్న కార్యశీలి-సుశీల.

అందువల్లనే తన హృదయాన్ని చూసి జాలిపడిందికాని, విరక్తి చెందలేదు మమత అప్యాయత, మానవత్వం మీద సంపూర్ణ నమ్మకం ఉన్నది గనుకనే తన భర్త ఏనాటికైనా తిరిగి వస్తాడనే ఆశతో నిరీక్షి స్తూంది.

* * *

రోజులు, వారాలు, నెలలు. సంవత్స రాలూ గడిచిపోతున్నాయి. కాని సుశీల భర్త తిరిగి రాలేదు. రాత్రనక, పగలనక శ్రమించి బిడ్డలను పోషించుకుంటూ,వారికి విద్యాబుద్ధులు చెప్పిస్తూంది. అభిమానవతి. అబలఐన సుశీల శేఖర్ సహాయాన్ని కాదవ లేక, అంగీకరించలేక కొట్టు మిట్టాడు తూంది. శేఖర్ సహృదయం ఆమెకు తెల్సు' సంఘం దృష్టిలో ఆ సహాయానికి అర్థం ఏమిటో కూడా ఆమెకు తెల్సు. కాని ఆమె ధ్యేయం ముందు సంఘానికీ, వ్యర్థమైన మాటలకీ విలువ ఇవ్వ దల్చుకో లేదు.

ప్రపంచంలో ప్రతి స్త్రీ కోరుకొనే అందం, వయస్సు సుశీల పాలిట శత్రు వులే అయ్యాయి.

* * *

రావ్‌ని వెదకడంలో ఎంతో డబ్బు ఖర్చు చేసివిసిగి వేసారిపోయాడు శేఖర్. అతని జాడ తెలియలేదు. చేసే సహాయా

నికి ప్రతిఫలంగా సమాజం విసిరే రాళ్ళు హృదయానికి తగిలి, గాయపడి అబ్బా! అని ఆవేదనతో మూలిగినప్పుడు, ఆబాధను భరించలేక ఒళ్లు తెలియని మత్తులో, మగతలోనూ సంఘం కట్టుబాట్లలోని స్త్రీని చూసి నవ్వుకొనే వాడు తనలో!

* * *

ధనవంతురాలయిన స్త్రీ సమాజంలో పతివ్రతగా గుర్తింప బడుతుంది. డబ్బు, హోదా, కపటంతో కూడిన స్వార్థపరమైన వ్యక్తులు సంఘ సంస్కర్తలు భయపడే వాళ్ళని బెదిరించడం, ఎదురు తిరిగిన వాళ్ళని చెడిపోయిన వారిగా ఏరి పారేయ్యడం, నిజాన్ని అబద్ధంగా, అబద్ధాన్ని నిజంగా నిరూపించడం ఒక స్త్రీకి కనీస మానవ ధర్మంగా సహాయపడే వాళ్ళని పతితులనడం నవసమాజపు లక్షణాలు.

"ఈ శుష్క ప్రపంచానికి, మానవాళికీ అందని ఏ సుదీర్ఘ తీరాలకో పోవాలనిపిస్తుంది. కాని యిద్దరం వెళ్తే ఎలా? పోనీ వారైనా సుఖంగా ఎక్కడో ఒక చోట ఉంటే చాలు" అనుకునేది సుశీల.

* * *

పెద్ద మనిషిగా చెలామణీ అవుతున్న ఒక సంఘ సంస్కర్త చేత మోసగింపబడి, 'ఇదేనా న్యాయం?' అని అడిగినందుకు ఆయన ఆగ్రహావేశాలకు గురి అయి చావు బ్రతుకులలో ఒక అనాధ శేఖర్ హాస్పిటల్ కి వచ్చింది. ఆఖరి క్షణంలో జరిగిన దంతా డాక్టర్ తో చెప్పి ప్రాణం విడిచింది. ఈ విషయం బయటికి పొక్కకుండా ఉండేందుకు డాక్టర్ని డబ్బుతో తూచబోయాడు పెద్దమనిషి. అందుకు అంగీకరించని శేఖర్ చాలా దారుణమైన ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. పెద్ద మనిషి చాలా ముఠాలకి నాయకుడు. కొన్ని కొన్ని ముఖ్యమైన పనులకి పైగ్రామల లోని తన ముఠా వ్యక్తుల్ని రప్పించి అక్కడ కార్యక్రమం జరిపించేవాడు.

ఇంటినుండి వెళ్ళిపోయిన రావ్ కష్టపడి పని చేయడానికి పని దొరకలేదు. నీతి, న్యాయం మొదలైన ధర్మపన్నాలు పాటించడానికి పరిస్థితులు ఎప్పుడూ అనుకూలించలేదు. అందుకే అతను అవినీతికి అలవాటు పడ్డాడు. ఆదరంగా ఆహ్వానించిన ముఠాలో చేరిపోయాడు. హాయిగా అతని అవసరాలు గడిచిపోతున్నాయి. న్యాయం, ధర్మం అనే వాటి ఉనికినే అతను మర్చిపోయాడు.

* * *

డాక్టర్ని హత్య చేయడానికి పథకం వేయబడింది. దురదృష్టవశాత్తూ రావ్ ది అందులో ముఖ్య పాత్ర. అతను ఏమి చెయ్యవల్సిందీ ఆదేశించబడిన తరువాత అతని కిచ్చిన ఆదేశం సరిగా నిర్వర్తించలేకపోతే అతన్నే పూర్తి చెయ్యడానికీ, సరిగా నిర్వర్తిస్తే అంతరంగికునిగా హోదా పెంచడానికి షరతు. ఆ ఊరు వచ్చిన దగ్గర్నించీ భార్య, స్నేహితుడు. పిల్లలు గుర్తుకొచ్చి పిచ్చెత్తిపోతున్నాడు

రావ్. చెయ్యవలసిన పనిపై మనస్సు లగ్నం కావడం లేదు. ఆ ఊరు నుండి ఎంత త్వరగా వెళ్లిపోదామా అన్పించింది రావ్‌కి. ఆ రాత్రి గడవాలి. అప్పటికే సుశీల గురించి కొంత విని శేఖర్‌కి మనస్సులోనే ధన్యవాదాలర్పించుకున్నాడు

రావ్ ఇంతవరకూ చెడిన వాళ్ళనే చెరిపాడు నీతి, నిజాయితీగల వ్యక్తుల దగ్గరికి అతడు చేరడు వాళ్ళని చూస్తే అతనికి సుశీల గుర్తుకువస్తుంది. దానితో ఆ ఆలోచనలకే అంకితమైపోయాడు. ఆ రోజు అతను చెయ్యవలసిన పని హత్య అని తెలిపింది 'ఈ రోజుతో నా భార్యా పిల్లలకి శాశ్వతంగా దూరమైపోతున్నాను' అనుకుని, తన విధి నిర్వహణలో బయలుదేరాడు.

* * *

కటికచీకటి.... అన్యాయాలకూ, అక్రమాలకూ అనువైన అంధకారంలో నెమ్మదిగా ఆ ఇంటి వెనుక ప్రహరీగోడ గెంతి లోపల ప్రవేశించాడు రావ్. ఇంతవరకూ ఎన్ని పాపాలు చేసినా వెనుకాడని రావ్‌కు ఈ రోజు ఏందుకో ఏదో చెప్పలేని ఆవేదన కల్గుతూంది. తన చేతిలో నూరేళ్ళు నిండే ఆ అమాయిక ప్రాణి ఎవరో కదా?!.... నెమ్మదిగా అడుగులు వేస్తున్న రావ్‌కు లోపల నుండి ఏవో మాటలు విన్పించి, గదిముందు ఒక్కసారి ఆగేడు.

"ఎంత విద్యనైనా నీకు నేను చెప్పిస్తాను."

రావ్ ఎంత మారినా ఆ ధ్వనిని పోల్చే శక్తిని మాత్రం కోల్పోలేదు.

"మీ నాన్న ఎప్పుడైనా వచ్చి నిన్ను చూసి గర్వపడి మురిసిపోవాలి. ఏదో ఒక రోజు తప్పక వస్తాడు. అతను వచ్చిన మరుక్షణంలో అతనికి మిమ్మల్ని అప్పచెప్పి నేను ఎక్కడైనా పోతాను. అదే అతనికి శిక్ష. మీరు పెద్దయిన తర్వాతనైనా మీ తల్లి సుశీల సార్థకనామధేయురాలని లోకానికి చెప్పండి. అంతవరకూ ఆ అన్యాయకురాలికి అగచాట్లు తప్పవు, అబల, పతివ్రత . .' ఆ పైన మాటలు వినే పరిస్థితిలో లేడు రావ్. తను విన్న మాటలు, తను చంపవల్సిన వ్యక్తి 'శేఖర్' అని తెలియగానే ఇక జీవితం నిష్ప్రయోజనం అని తెల్సింది, స్పృహ కోల్పోయే స్థితిలో తనని తనే పొడచేసుకున్నాడు. ఆ నిస్వార్థపరుల మధ్య శేఖర్ పరిగెత్తుకొచ్చి, వెంట వెంటనే చికిత్స చేశాడు. అంతే! అన్ని ఎలా జరగాలో అలా జరిగాయి, రావ్ కోలుకున్నాడు. అన్ని మురాలు పట్టుబడ్డాయి. శేఖర్, రావ్, సుశీల, పిల్లలు దూరతీరాలకు ఎటో వెళ్ళిపోయారు



ఒకే ఉతుకులో 3 దశలుగా పనిచేసి..





డెట్ బట్టలను ఎక్కువ తెల్లగా ఉతుకుతుంది

—ఏ యితర పౌడరు కంటె

ఎలా చేస్తుందో ఎందుకు చేస్తుందో చూడండి:

1వ. దశ : డెట్‌లోగల ఒక ప్రత్యేకమైన పదార్థము బట్టలోనికి త్వరగా చొచ్చుకొనిపోయి, బాగా అంటుకొని ఉన్న మట్టిని కూడ సడలిస్తుంది—బట్టలు శుభ్రపడతాయి.

2వ. దశ : డెట్ మట్టిని వదలించిన తరువాత దానిని బట్టకు మళ్లీ అంటుకోకుండా చేస్తుంది—దుస్తులు శుభ్రపడతాయి. శుభ్రముగా ఉంటాయి.

3వ. దశ : డెట్ బట్టలకు అదనపు తెల్లదనమును కలిగిస్తుంది—బట్టలు పూర్వము కంటె ఎక్కువ తెల్లగా ఉంటాయి! (నీలి లేక తెలుపు చేసే పదార్థమును చేర్చనక్కర్లేదు).

డెట్ ను నేడే కొనండి! స్వస్తిక్ ఆయిల్ మిల్స్, బొంబాయి

SHILPI HPMA 38A/70 TEL


ఎందరో
మహానుభావులు
అనుబ్రహ్మంగారి కథ
ఈశ్వర్

'స్వాగతం....సుస్వాగతం'

....అక్షరాలు సరిగ్గా వ్రాయబడి వున్నాయో-లేవో....ఒక్కసారి చదివి చూసుకొని - తృప్తిపడి హాలులోకి అడుగు పెట్టారు బ్రహ్మంగారు.

అ.ర. సమితి కార్యదర్శి (అంటే అభి లాంధ్ర రచయితల సమితి కార్యదర్శి) పూర్ణానందం 'ఘన స్వాగతం' అంటూ బ్రహ్మంగారితో కరచాలనం చేశాడు.

బ్రహ్మంగారు బదులుగా చిరునవ్వు చిందిస్తూ - అనుమానంగా చుట్టూచూశారు.

హాలునిండా కుర్చీలు అమర్చబడి వున్నాయి. స్టేజిమీద మైక్, ప్రత్యేకాస నాలు వగైరా సిద్ధంగా వున్నాయి. కాని, తామిరువురు తప్ప వేరే ఎవరూ లేరు!

"ఏమిటి సార్! ఎవ్వరూ లేరు. టైమ్ మూడు కావస్తూంది. ఆహ్వానాలలో సాయంత్రం అయిదు గంటలకు సభ ప్రారంభం అన్నాం" ప్రశ్నార్థకంగా చూశారు బ్రహ్మంగారు.

"వస్తారుసార్! రాక ఎక్కడికిపోతారు హైదరాబాదు అందులో నారాయణగూడ. మీకెందుకు భయం. అయినా 'ఇండియన్ పంక్చుయాలిటీ' గురించి మీకు తెలియని దేముంది? అహ్హహ్హ" అన్నారు పూర్ణా నందంగారు.

బుర్ర వూపారు బ్రహ్మంగారు.

"నమస్కారమండీ!" జాయింట్ సెక్రటరీ ప్రవేశిస్తూ, ఇద్దరికీ కలిపి, ఒక్కటిగా నమస్కరించాడు.

"ఏడండీ - మన కోశాధికారి?" బ్రహ్మంగరు అతన్ని ప్రశ్నించారు.

"అతని ఇంటివద్దనుంచే వస్తున్నా నండీ. ఇంట్లో సొరకాయలు కోస్తున్నాడు వాళ్ళావిడకు ఒంట్లో బాగోలేదట. కూర వండేసి ఇప్పుడే వస్తానన్నాడు."

"ఇష్! గట్టిగా అరవకయ్యా - ఎవ రన్నా వింటారు. సరే - నువ్వెళ్ళి ప్రార్థన పాడే కోకిలమ్మను రెడీగా వుండమను. లీడర్ దాసుగారు అయిదు గంటలకల్లా వచ్చేస్తారు"

"అలాగే" అంటూ ఈల వేసుకుంటూ వెళ్ళిపోయాడు జా.సె.

"అన్నట్టు ఆహ్వానాలు అందరికీ వెళ్ళాయి కదండీ" బ్రహ్మంగారు పూర్ణా నందంగారిని ప్రశ్నించారు.

"ఎంత మాట సార్! ప్రెసిడెంట్ గారైన మీ కవితల్ని లీడర్ దాసుగారికి అంకితమిచ్చే సందర్భంలో....అమ్మమ్మ ఒక్కడినైనా వదలిపెడతానండీ! అందరికీ పంపించాను."

"మరి ఎవడూ రాలేదేం?"

"వస్తారు సార్! నెమ్మది నెమ్మదిగా వస్తారు. అదిగో....చూడండి ఎవరో

వస్తున్నారు....చచ్చాను....చూడకండి.... సార్! సార్! ఆ వచ్చే అతనికి నాఒంట్లో బాగోలేదని, నేను లేనని చెప్పండి సార్! ప్లీజ్....'' బ్రహ్మంగారు ఏదో అడుగుతున్నంతలోనే చటుక్కున తలవంచుకుని కుర్చీలప్రక్కనుండి మెల్లగా వంగి వంగి నడుస్తూ బాత్‌రూంవైపు వెళ్ళిపోయాడు పూర్ణానందం.

''ఎవరు కావాలండీ'' బ్రహ్మంగారు ఆగంతకుడ్ని ప్రశ్నించారు.

"పూర్ణానందం లేడాండి."

"ఆయనా....ఆయనకు....ఒంట్లో బాగోలేదట....రాలేదండి'' ఇబ్బందిగా చెప్పారు,

"ఇక్కడేం చేస్తున్నారు-ఏదో సభలా వుందే" కళ్ళజోడు సర్దుకుంటూ ఆయన ప్రశ్నించాడు.

''అవునండి— లీడర్ దాసు గారిప్పుడు వస్తారు.''

"అలాగా....అయితే తప్పక వుండాల్సిందే" అంటూ ముందున్న కుర్చీలో కూర్చున్నా రాయన.

దూరంగా కిటికిలోంచి చూస్తున్న పూర్ణానందం గుండెలో రాయి పడింది. బ్రహ్మంగారి వైపు ఆయన సైగ చేశాడు.

బ్రహ్మంగారు ఆ ప్రక్కగా వెళ్ళారు. "ఏం పని చేశారు సార్?''

పూర్ణానందం ప్రశ్న అర్ధంకాక ఏమిటన్నట్లు చూశారు బ్రహ్మంగారు.

"ఆయనకి నేనొక ఏభై రూపాయలివ్వాలి సార్....వెధవ....ఇక్కడికి తగలడ్డాడు. ఈ సభ సభ్యులకు మాత్రమే అని చెప్పండి. మన అ. ర. సమితిలో సభ్యుడిగా చేరాలంటే "పూర్తి" పేరమ్‌'కు పది రూపాయలు కట్టాలని చెప్పండి. వెంటనే పారిపోతాడు.''

పూర్ణానందం ప్లాన్ ఫలించి ఆగంతకుడు వెళ్ళిపోయినా, బ్రహ్మంగారు అదొక అపశకునంగా భావించి మదనపడసాగారు.

టైమ్—మూడున్నర అయింది.

కోశాధికారి జారిపోతున్న పంచె కట్టును సరిచేసుకుంటూ ప్రవేశించాడు ఆయనతో అ. ర. సమితి పాలకవర్గం పూర్తిగావచ్చినట్లే. ఇక సభికులగురించి ఆందోళన మొదలైంది.

బ్రహ్మంగారు అటూ—ఇటు తిరగసాగారు.

మిగతా కార్యవర్గం వారు కూడా. సభికులు ఇంకా ఎందుకు రావడం లేదో నని—ఆలోచించడంలో నిమగ్నులైపోయారు.

ఈ హడావుడిలో కోకిలమ్మగారి ప్రవేశాన్ని ఎవరూ గమనించలేదు. అయినా ఇలాంటి వాటన్నిటికీ బాధపడితే ఆతర్వాత కార్య క్రమాల్లో-ప్రార్ధన, జనగణమన—

సాధడానికీ, ఫోటోలు తీయించుకోవడానికీ అవకాశం దొరకద్దూ? అందుకని ఆమె మెదలకుండా ఒకమూల కూర్చొంది.

"ఆరేయ్ బ్రహ్మం."

అసాధారణమైన ఆ పిలుపుకు బ్రహ్మం గారు పులిక్కిపడ్డారు. ఎదురుగా తన ప్రియ మిత్రుడు చిట్టిబాబు.

"హలో... చిట్టిబాబు.... మై డియర్ పొట్టిబాబు-భలేగట్టి...."

"చాలురా....నాయనా....చాలు నువ్వు కవిబ్రహ్మవవుతావని నేను ఎప్పుడో చెప్పాను కదరా....అది సరే....ఏదీ సభ తాలూకు వాతావరణం" చుట్టూ చూశాడు చిట్టిబాబు.

"తొందరపడకు మరి" అంటూ తన అ. ర. సమితి కార్యవర్గాన్ని మొదట పరిచయం గావించాడు.

"హారేయ్ బ్రహ్మం! మొత్తం మీద నేను రాత్రి బండికి విజయవాడ పోయేడలా చూడు. నీకోసం నా ఆఫీసుపని తొందరగా ముగించుకు వచ్చేశాను."

"అబ్బాయ్! అదే నీతో వచ్చిన చిక్కు. చాలాకాలానికి కలుసుకున్నాం. అందులోనూ ఇల్లాంటి ముఖ్యమైన సందర్భంలో నువ్వు ఆఫీసుపని మీద రావడం. నేను నిన్ను పట్టుకోవడం - ఓహ్! నాకు చాలా సంతోషంగా ఉందనుకో. . ఇదిగో

ఇక్కడ కూర్చో. కార్యక్రమం అయ్యేక విన్ను బండి ఎక్కించే పూచీ నాది.''

చిట్టిబాబు చుట్టూ చూస్తూ కూర్చున్నాడు.

దాదాపు పదిమంది వరకు సభికులు వచ్చి చేరారు.

సమయం నాలుగున్నర అయింది.

పూర్ణానందం పరుగెత్తుకుంటూ వచ్చాడు. సార్....సార్....ఎమ్. ఎల్ ఎ గారు 'ఫోన్' చేసి అందరూ వచ్చారా?'' అని అడిగారు' ''అందరూ వచ్చారు. మీరే వెంటనే రావాలి'' అని చెప్పాను.

''అసలు దాసుగారే ఇంకా రాలేదు కదా'' బ్రహ్మంగారికి సందేహంచెబుతాం''

బ్రహ్మంగారు తల ఆడించారు.

అయిదయినా సభికులు పదినుండి పెరుగక పోయేసరికి బ్రహ్మంగారు గాభరా పడసాగారు.

లీడర్ దాసుగారు బయలుదేరారని 'ఫోన్' చేస్తే తెలిసింది.

పూర్ణానందంగారి చెవిలో ఏదో చెప్పాడు. ''తప్పదా'' అన్నట్లు ఆయన మొహం అదోలా పెట్టి 'సరే' అన్నారు. పావుగంటలో ఒక కలర్ బాటిల్స్' బండి వచ్చి ఆ హాలు ముందు ఆగింది.

పూర్ణానందం పుణ్యమా అని అయిదారు గురు దారిన పోయే బాటసార్యులు దాహం తీరి లోపలికి వచ్చి కూర్చున్నారు. కలరులు కొట్టి ఒక్కొక్కళ్ళకు ఇవ్వడం-బయటి బయటినుండి చాలా మంది చూశారు, లోపల అప్పటికే ముందుగా కూర్చున్న సభికులు ఏదో మరచి పోయినట్లుగాఅక్కడకు వచ్చి వాళ్ళ తల కొకటి రుచి చూశారు,

సభికుల సంఖ్య పదిహేనుకు పెరిగింది.

సీసాలు ఖాళీ అవుతున్నకొద్దీ హాలు హాలు భర్తీ కాసాగింది.

బ్రహ్మంగారు తృపిపడ్డారు. అయితే వెంటనే ఇంకొక ప్రమాదాన్ని ఆయన ఎదుర్కొనవలసి వచ్చింది. అయిదున్నరై ఇంకా కొద్ది సేపటిలో నాయకులు వస్తునారనగా 'కలరు' రుచి చూపిన వాళ్ళు నెమ్మదిగా ఒకరి తర్వాత ఒకరు జారుకో సాగారు.

పూర్ణానందం తెల్ల మొహం వల్లబడింది.

అయితే పూర్ణానందం అనుభవజ్ఞుడు. ఆశావాది. అందుకే మళ్ళా బ్రహ్మంగారి చెవులకు, బుర్రకు పని చెప్పాడు.

బ్రహ్మంగారి హుంకారం జవాబుగా భావించి, పూర్ణానందం పరుగుతీసి-పదినిమిషాలలో 'మిక్చర్' పొట్లాల సరంజామాతో వచ్చాడు. బయటకు పోతున్న వాళ్ళకు అవి కనబడేలా ప్రదర్శించాడు.

అనుకున్నట్లే అది 'అయస్కాంతం'లా పనిచేసింది.

అయితే పూర్ణానందం బుర్ర ఈసారి 'పాదరసం' అయికూర్చుంది. "సభ ముగి శాకే పొట్లాలని-దయచేసి తమరు సహక రించాలని" పొట్లాల వైపు ఆశగా చూస్తున్న వాళ్ళకు విన్నవించుకున్నాడు.

పూర్ణానందంమాటలు వాళ్ళకు నచ్చాయి అందరూ బుద్ధిగా కూర్చున్నారు.

ముందుగా ఎమ్. ఎల్. ఎ. బోసుగారు వచ్చారు. వెనువెంటనే 'లీడర్ దాసు'గారు వచ్చారు. సభ ప్రారంభమైంది.

"అ. ర. సమితి" ఉద్దేశ్యాలు-ప్రగతి వగైరాల గురించి. ఇంటి దగ్గర చక్కగా తయారు చేసుకున్న ఇంగ్లిషు ప్రసంగాన్ని కార్యదర్శి పూర్ణానందం చదవడానికి ఉద్యుక్తుడియ్యాడు.

సభలో కొంత గందరగోళం బయలు దేరింది.

"తెలుగు....తెలుగు....తెలుగులో ఏడ వండి....తెలుగుజిందాబాద్" అని కొన్ని గొంతుకలు సభలోంచి.

"సప్లిమెంటరీ క్వొశ్చన్ సార్" అని ఎమ్. ఎల్. ఎ బోసుగారు అనేసి నాలు క్కరుచుకున్నారు-ఆయన అసెంబ్లీనుండి వచ్చేసిన సంగతి మర్చిపోయి.

"సరే సార్....తెలుగులోనే మాట్లా డండి" బోసుగారు కూడా అనేటప్పటికి పూర్ణానందం గొంతులో పచ్చి వెల క్కాయ పడినంత పనయింది.

"సోదరీ సోదర మణులారా....మీ భాషాభిమానానికి నాకు చాలా సంతోషంగా వుంది. అవును....మన తెలుగులోనేమంచి "ఇది వుంది...."

"ఏమిటా ఇది...." సభలో కల కలం.

"అదే....ఇదంటే....అ దే....మన తెలుగుయొక్క ఇది!...." అలాగే ప్రసంగం కొనసాగించాడు పూర్ణా నందం.

చిట్టిబాబు నవ్వు నాపుకొంటూ బ్రహ్మం గారి వైపు చూశాడు.

బ్రహ్మంగారు దూరంగా ఎవరో ఫోటో గ్రాఫర్' ఏంగిల్‌కోసం - చూసు కొంటుంటే—తను తిన్నగా కూర్చు న్నాడు-ఏదోనని సరిచూసుకో సాగారు.

జాయింట్ సెక్రటరీ కోకిలమ్మవైపు చిత్తుగా చూస్తూ—మత్తుగా నవ్వ సాగాడు.

కోశాధికారి వాళ్ళావిడకోసం.మందులు కొనడానికి డబ్బు—ఎక్కడ ఎవరి దగ్గర దొరుకుతుందోనని ఆలోచించసాగాడు.

లీడర్ దాసుగారు తను పాల్గొనబోయే తర్వాత సమావేశంలో ఏం చెప్పాలా అని నుదుటినీ తలను కుగిచేత్తో ఇస్త్రీ చెయ్యసాగారు.

ఎమ్. ఎల్. ఎ.. బోసుగారు ఆవలిస్తూ కొద్దిగా తాము కూర్చున్న కుర్చీకి జేర బడ్డారు.



సభికుల్లో చాలా మంది ముందు కలర్ ఇచ్చి తర్వాత మిక్చర్ ఇవ్వబోవడ మేమిటని ఆ కారణాన్ని వెదకడంలో బుర్ర పదును చేసుకోసాగారు.

కార్యదర్శి ప్రసంగం అయింది.

బ్రహ్మంగారు తన సుడిగాలి. 'కవితా సంకలనాన్ని - 'లీడర్ దాసు' గారికి అంకితమిస్తున్నట్లు ప్రకటించి. ఒక ప్రతి సమర్పించగానే సభికులంతా చప్పట్లు కొట్టారు.

మాంసం ముక్కలకు ఎదురు చూస్తున్న కాకుల్లా, ఇద్దరు ఫొటోగ్రాఫర్లు చటుక్కున మెరుపులు మెరిపించారు.

లీడర్ దాసుగారు ప్రసంగం ప్రారంభించారు.

''బ్రహ్మంగారి నవల సుడిగాలి' చదివాక....నాకు చాలా,

"నవల కాదు సార్....కవితలు....కవితలు....', సెక్రటరీ నెమదిగా గొణిగాడు.

''ఆ....అదే....ఆయన కవితలు చదివాక....అదొక గొప్ప నవలగా భావించాము. అది ఆయన నాకు అంకిత మివ్వదలచుకొన్నట్లు చెప్పగానే....నాకు పరమానందమైంది ''

జాయంట్ సెక్రటరీ చప్పట్లు చేస్తూ-సభికులవైపు చూశాడు. అంతే మరుక్షణం కరతాళ ధ్వనులతో హాలు మారు మ్రోగింది.

లీడర్ దాసుగారులేచి వినమ్రతతో అందరికీ చేతులు జోడించి బ్రహ్మంగారి వైపు తిరిగి నవ్వు మొహంతో తన ప్రసంగాన్ని కొనసాగించారు.

ఎమ్. ఎల్. ఎ బోసుగారి వంతు వచ్చింది.

వెంటనే ఆవేశమైన దోరణిలో ఆయన ఉపన్యాసం మొదలు పెట్టారు.

''సోదర సోదరీ మణులారా....మన దేశం ఆర్థికంగా వెనుకబడివున్నదంటే-అందుకు కారణం ఒక్కొక్క భార్యా భర్తలకు అయిదారుగురేసి భార్యా భర్తలు సారీ....ఐమీన్... పిల్లలు వుండటమే. అలా కాకుండా....ఇద్దరులేక....ముగ్గురు పిల్లలు....ఆ ముగ్గురు కూడా కాదు....ఇద్దరే....ఇద్దరు,''

వేదికపై నున్నవారు, సభికులు గాభరా పడసాగారు ఎమ్ ఎల్. ఎ. గారి సెక్రటరీ....బ్రహ్మంగారి పుస్తకాన్ని బోసు గారికి కనబడేలా....చేతులు వూపుతూ ఒక ప్రక్కనుండి....అటూ ఇటూ వూపసాగాడు.

బోసుగారు తన బండి 'లూప్‌లైన్'లో పోతుందని గ్రహించారు. అయితే అదేమంత పెద్ద ప్రమాదం కాదు వారికి.

''....ఇలా....యెందుకు చెబుతున్నానంటే....ఎనెన్నో కవిత్వాలు ప్రయోజనం లేనివి....ప్రతీవారి దగ్గర్నుంచి పుట్టుకొచ్చేస్తున్నాయి. కాని బ్రహ్మంగారి 'సుడిగాలి' లాంటివి రెండు మూడు చాలు....మన సాహిత్యం అభివృద్ధి చెందడానికి.''

జా. సె. మళ్ళా మెరుపులా చప్పట్లు కొట్టి-అందరిచేత చరిపించాడు.

బ్రహ్మంగారు నిట్టూర్చారు.

ముందుగా కూర్చున్న చిట్టిబాబు తనవంకే చూస్తున్నాడని తెలుసుకొని, జేబు రుమాలుతో మొహాన్ని తుడుచుకోవడానికని, అది తీస్తూ.వాళ్ళఫోటో గ్రాఫర్‌చెయ్యి చూసి. ఆ ప్రయత్నాన్ని విరమించి-నిటారుగా కూర్చున్నాడు.

ఒక్క గంటలో సభ ముగిసింది.

నాయకులంతా నిష్క్రమించగనే - మిక్చర్ పొట్లాల్ని జ్ఞాపకం పెట్టుకున్న సభికులు.... పూర్ణానందాన్ని చుట్టు ముట్టారు.

బ్రహ్మంగారు చూస్తూ వుండగా.... ఒక పదిహేను పొట్లాలదాకా ఇచ్చాడు పూర్ణానందం.

ఆయన కనుమరుగు కాగానే- "అదిగో అటుప్రక్క స్వీట్స్ పొట్లాలు ఇస్తు న్నారు. అవి తీసుకున్నాక ఇవీ...." అని ఒక ప్రక్కకు చూపించాడు.

అందరూ ఉత్సాహంగా అటుప్రక్కకు పరుగెట్టారు.

అవకాశాన్ని వదులుకోకుండా— వెంటనే ఆ పొట్లాలను-ఒక పెద్ద సంచీలో వేసుకొని, ఇలాంటి వాటికోసం 'రెడీ'గా ఎదురు చూస్తుండే తన కొడుకు చేతికిచ్చి ఇంటికి పంపించేసి - తను మెల్లగా.... ఇంకొక ప్రక్కకు జారుకున్నాడు.

* * *

బ్రహ్మంగారు-చిట్టిబాబులు కూర్చున్న టాక్సీ, పురవీధులలో శరవేగంగా పోసా గింది.

"మొత్తానికి ఘటికుడివిరా" అని బ్రహ్మాన్ని అభినందించాడు చిట్టిబాబు. అయినా అతని మనసులో పెద్ద అను మాన మొకటి పీడించసాగింది! అడిగితే బాగోదని ఆన మనసులోనే సరిపెట్టు కున్నాడు.

"వారేయ్....ఎక్కడికిరా 'టాక్సీ పోయేది?"

స్టేషన్ దారిలోకి కాకుండా ఎక్కడికో పోతున్న టాక్సీని చూస్తూ బ్రహ్మాన్ని ప్రశ్నించాడు చిట్టిబాబు.

"ఉండరా....దారిలో 'బషీర్‌బాగ్'లో కాస్త పనుంది. పదినిమిషాలు ఓపికపట్టు" అన్నాడు బ్రహ్మం . టాక్సీ ఆగింది.

"ఇప్పుడే వస్తానుండు" అని టాక్సీ దిగి-ఎదురుగా వున్న భవంతిలోకి అడుగు పెట్టాడు బ్రహ్మం.

"దాసు నిలయం" అన్న బోర్డు చూసి చిట్టిబాబు కాస్త ఆశ్చర్యపడ్డాడు.

పది నిమిషాలలో - చిరాకుతో-విసుగ్గా వచ్చి టాక్సీలో కూర్చున్నాడు బ్రహ్మం. ఏమిటన్నట్లు చూశాడు చిట్టిబాబు.

'ప్రచురించి తనకు అకింత మిచ్చమని ఏడ్చి ఇప్పుడు డబ్బు ఇవ్వడానికి అఘో రిస్తున్నాడు వెధవ. ఇంకో-ఇరవై రూపా యలు ఎక్కువిస్తే- ఆ కలర్సు - మిక్చరు కైనా....సరిపోయేది....వెధవది....లాభం లేకపోయింది...." గొణుక్కోసాగాడు బ్రహ్మం.

చిట్టిబాబు సందేహం అడ్రసు లేకుండా ఎగిరిపోయింది. *

పనికిరాని పరిజ్ఞానం

1) 17వ శతాబ్దమున స్వీడిష్ శాస్త్రజ్ఞుడైన "కరోలియస్‌వాల్ లిన్నేయస్" అనునతడు జీవులన్నిటిని శాస్త్రీయముగా నామకరణం చేసి వర్గీకరించెను.

2) ఎవరెస్టును అధిరోహించు ఉద్దేశ్యం మొట్ట మొదట "సర్ ఫ్రాంసిస్‌యంగ్‌హాజ్ బెండుకు కలిగెను

3) వాటరెమన్ అను అమెరికా దేశస్తుడు ఫౌన్‌టెన్ పెన్‌ను కనిపెట్టెను

4) సర్పగంధి మొక్క వేరలు రక్త పీడనమును తగ్గించుటకు కుష్టు, చర్మ, వ్యాధు లని వారణకు మంచిది

5) భూమిమొక్క బరువు 600 మిలియన్లటన్నులు వైశాల్యము 199, 950 000 చ॥ మైళ్లు

6) సేమోపాల్ నుండి సాంటూస్ రేవునకు వేయబడ్డ రోడ్డును కాఫీరోడ్డు అందురు

7) శుద్ధిచేసిన లక్కను "షెల్లాక్" అందురు.

8) బంగారము క్వార్ట్జు అనురాతితో కలసి దొరుకును,

9) హిట్లర్‌కు ఫ్యూరర్ అనుబిరుదుకలదు.

10) పక్షులలో అతి వేగముగా ఎగురగల పక్షి స్విఫ్ట్ (Swift) ఇది గంటకు 200 మైళ్లు ఎగురును

11) ప్రపంచములో కెల్ల పెద్ద పట్టణములు-వైశాల్యంలో లండన్ (7,000 చ॥ మైళ్లు, జనాభాలో టోకియో)

12) ప్రపంచమున మొట్టమొదటి వార్తా పత్రిక 16వ శతాబ్దమున వెన్నీసు నగరమున ప్రకటింపబడినది.

సేకరణ

డి. జనార్ధన్

జ్యోతి చిన్నకథల పోటీలో గెలుపొందిన కథ

చివరకు మిగిలింది

నేనొక స్త్రీని. ఆధర్మాలకు ఆశయాలకు నిలయమైన పవిత్ర భారత భూమిలో పుట్టిన దురదృష్టవంతు రాలిని.

నా పేరు సుశీల! యవ్వనములోనే భర్తకు దూరమై నా అనే వాళ్లు లేక పూట గడవటమే దర్భరమైన పరిస్థితిలో మిత్రుడిగా నిలిచాడు శేఖర్.

నా యవ్వనానికి అండగా నిలిచి, తన నీడలో దాచుకునే నాధుడు లేక శత్రువుగా నిల్చింది నా అందము.

జాలి కరుణ హృదయము లేని ఈ సంఘము శేఖర్ చూపే ఆదరణకు రూప కల్పన చేసి కాకుల్లా పొడుచుకు తింటు న్నది. అయినా వీటన్నిటిని భరించాలి. ఈ హాలా హలాన్నీ నేను మ్రింగి, నా పిల్లలకు అమృతాన్ని పంచి పెట్టాలి. వారిని ఉన్నత స్థితికి తీసుకురావాలి ఇదే నా ధ్యేయము.

* * *

శేఖర్ వచ్చి వెళ్ళి వారము రోజులై

రచన : సక్కుబాయి

అపశృతి పలికిన నా జీవితములో శృతియై నిలిచారు ఇద్దరు పిల్లలు.

వాళ్ళిద్దరు నా ఆశా జ్యోతులు. వారికై జీవించాలి. కాని యేవో డిగ్రీలున్న వాళ్ళకే ఉద్యోగాలు కరువయ్యాయి. స్కూలు ఫైనల్ ప్యాసైన నాకు ఉద్యోగ మెవ రిస్తారు.

ఎక్కడైనా పనిమనిషిగా చేరుదా మంటే నా అందమొక పెద్ద డిస్ క్వాలిఫీ కేషన్

నది. ఇంట్లో బియ్యము నిండుకున్నవి. చేతిలో చిల్లిగవ్వ కూడా లేదు.

మిగిలిన చారెడు నూకలతో గంజిచేసి యిచ్చాను పిల్లలకు. రాత్రికి వాళ్ళకు పంపు నీళ్లే శరణ్యము "ఆకలి, ఆకలి" అంటూ యేడ్చే పసి వాళ్ళకు పట్టెడు మెతుకులు పెట్టలేని నిర్భాగ్యురాలిని.యేమి తోచని పరిస్థితిలో గుమ్మములో నిల్చు న్నాను.

"నా కొరకే నిల్చునావా?" అంటూ

వెకిలిగా నవ్వుతూ వచ్చాడు ఎదురింటి రామారావ్. నిస్సహాయురాలిని. గ్రుడ్లనీరు గ్రక్కు కుంటూ లోపలికి వచ్చాను.'!

మహా ప్రతివతలా నటిస్తున్నావ్. ఆ గుమస్తా శేఖర్ గాడికంటే తీసిపోయానా' అంటూ లోపలికి వచ్చి నా చేతిని పట్టు కున్నాడు. అప్పుడే వచ్చిన శేఖర్ వాడిని మెత్తగా తన్ని బయటికి గెంటాడు. వాడు పచ్చి బూతులు తిడ్తూ వెళ్ళాడు.

భూమి బ్రద్దలై అందులోకి వెళ్ళిన బావుండునని పించింది. తల నేల కేసి కొట్టుకుని యేడుస్తున్నాను.

"యేడుస్తున్నావా సుశీలా?" ప్రశ్నిం చాడు శేఖర్ నెమ్మదిగా.

నేను చేయ గల్గిం దొకటే శేఖర్. నా మూలంగా నీవు కూడ అవమానాల పాలౌతున్నావు" అన్నాను నేను.

"సుశీల మనమెంత పవిత్రంగా వున్నా లోకము నమ్మటము లేదు. వాళ్ళనే మాటనే మన మెందుకు నిజము చేయ కూడదు?" అన్నాడు శేఖర్ ఆవేశంగా.

ఆమాట వింటూనే నా తలపైన పోటు పడినట్టయినది.

"శేఖర్! కాని సమయములో త్రాడు కూడా పామై కరుస్తుందంటే ఇదేకాబోలు నీ వెంతో సంస్కార వంతుడివి అనుకు న్నాను. సహృదయముతో నాకు సహా యము చేస్తున్నావను కున్నాను. బ్రతుకు చెడిన ఓ సోదరిని ఆదుకుంటున్న సోద రుడ వనుకున్నాను. కాని, నీ మనస్సులో ఈ లాటి నీచమైన భావములున్న వని అనుకోలేదు" అన్నాను.

రామారావు మాటల కంటే ఎక్కు వగా వేదిస్తున్నవి శేఖర్ మాటలు.


"నన్ను అపార్థం చేసుకుంటున్నావు సుశీలా!" అన్నాడు శేఖర్.

"నే నెవరిని అపార్థము చేసుకోవటము లేద. శేఖర్! ఇదంతా నా దురదృష్టము ఒక్క విషయము చెప్తాను శేఖర్. నాకు జీవించాలనే ఆశ యే కోశానా లేదు. యే నాడైతే నా భర్తకు దూరమయ్యానో ఆ రోజు ఈ జీవితాన్ని త్యజించ వల సింది. కాని యే పాప మెరుగని ఈ పసి వాళ్ళకై బ్రతుకుతున్నాను. నా రక్తము లోని ప్రతి అణువునా నా భర్తనే ధ్యాని స్తుంది ప్రేమిస్తుంది శేఖర్. నా భర్తకు తప్ప ఇంకెవ్వరికి లేదు స్థానము. నా హృదయములో" అన్నాను.

"శాంతించు సుశీలా! నీవను కున్నంత నీచుడిని కాదు. ఇక్కడ దృశ్యములు చూచిన నేను, అప్రయత్నంగ ఆ మాట అన్నాను. అంతేకాని నీ విషయములో నాకేలాటి చెడు ఉదేశ్యము లేదు సుశీలా! నా మాట నమ్ము" అన్నాడు. శేఖర్ ప్రాదేయ పడుతున్నట్లు.

"నీవు ఎవరినైనా పెళ్లి చేసుకో

మరి అంత భయపడితే ఎలా
పిల్లాడేదో జోరు పేలుస్తున్నాడంటి



కూడదు శేఖర్. అప్పుడు ఈ నిందలు తప్పుతాయేమో'' అన్నాను నేను.

''అదంతా భ్రమ సుశీలా! ఇప్పుడు మనిద్దరము బాధ పడ్తున్నాము. నా పెళ్ళి యాక ముగ్గురు మౌతాము వేదన అనుభ వించుటకు. ఆమెకూడ మనల్ని అపార్థము చేసుకుంటుంది.

''సుశీలా! ఇదంతాఋణాను బంధము. పూర్వ జన్మలో మన కున్న అనుబంధ మేమిటో. అందుకే నేను మీ క్షేమముకై తహ తహ లాడుతున్నాను. ఇక్కడి నుంచి మన మెక్కడకైనా వెళ్ళి పోదాము నిన్ను నా చెల్లెలిగా చూచుకుంటాను. ఇద్దరు పసి వాళ్ళను పెంచి పెద్ద చేశానవే తృప్తియైనా మిగులు తుంది'' అన్నాడు.

నా మూలంగా శేఖర్ అవివాహితుడిగా

వుంటము ఇష్టము లేకపోయింది. ఎన్నో విధాల చెప్పి చూశాను. లాభములేక పోయింది. శేఖర్ మద్రాసుకు ట్రాన్సు ఫరు చేయించుకుని మమ్మల్ని తీసుకుని వెళ్ళాడు

* * *

కాల చక్రములో ఇరువై క్యాలెండర్లు చిరిగినవి. పిల్లలు పెద్ద వాళ్లు అయ్యారు. పెద్దవాడు డాక్టరయ్యాడు చిన్నవాడు ఎం.ఎస్.సి. చదువుతున్నాడు. వాళ్ళను చూచి శేఖరన్నయ్య ఉప్పొంగి పోతు న్నాడు, కాని వీళ్ళకై తన జీవితాన్ని మోటబార గొట్టుకున్నాడు.

పెద్ద వాడు ఓ అమ్మాయిని ప్రేమించా డట ఆ అమ్మాయి తల్లి దండ్రులు వీడి పుట్టు పుర్వోత్తరాలు తిరిగేసి నేను శేఖర ముతో లేచి పోయానని. నేను పతిత నని ముద్ర వేసి వాళ్ళమ్మాయిని మా వాడికి ఇవ్వనని చెప్పారట.

తన ప్రియురాలికి దూరమైన కొడుకు నా శీలాన్ని శంకించాడు నా దుస్థితిని వివరించాను.

"వాడిని మా మామయ్య అని చెప్పి నీ కోరికలని తీర్చుకున్నావు నువ్వు తల్లివి కాదు. నీ కడుపున పుట్టినందులకు సిగ్గుపడుతున్నా అన్నాడు'' పెద్ద వాడు.

''మమ్మల్ని పోషించటమే దుర్భరమై నప్పుడు అప్పుడే చంపి వేయవలసినది. నీ సుఖానికై మమ్మల్ని అడ్డు పెట్టుకుని ఈ నాటకమాడావు'' అన్నాడు చిన్న కొడకు.

వీళ్ళ భవిష్యత్తుకై నేను శేఖరన్నయ్యా పడరాని పాట్లు పడ్డాము.

చివరకు మిగలిందేమిటి? అవమానము. అపనింద.

కన్న కొడుకులు కృతజ్ఞత చూప కుండా కళంకాన్ని అంటగట్టారు. ఈ అవ మానాన్ని భరించలేక పాలలో విషము కలిపి వారిద్దరిని చంపివేశాను మైలార్డు.

నా లాంటి అభాగ్య సోదరులెంత మంది వున్నారో. నా జీవిత చరిత్ర చెప్పు కొనుటకే నేను విషము పుచ్చుకో లేదు. మైలార్డ్! మీరు యే శిక్ష విధించిన సంతో షంగా స్వీకరిస్తాను. కాని, నాదొక విన్న పము. ఈ మనుష్యులను మార్చండి. సాటి జీవి కష్టములను అర్థము చేసుకొను టకు ప్రయత్నించ మనండి' నా లాటి నిర్భాగ్యులకై దయ చూపిన వాళ్లపై రాళ్లు రువ్వనివ్వకండి. వాళ్ళను వేట కుక్కలను తరిమినట్లు తరుమనివ్వకండి. కన్న కొడుకులకు విషము పెట్టి చంపే దౌర్భాగ్యపు పరిస్థితులను కల్గించకండి.

మైలార్డు! నాకు ఉరిశిక్ష విధించండి సంతోషంగా స్వీకరిస్తాను.



రాత్రి తొమ్మిది గంటలకి హైదరాబాద్ నుండి బయలుదేరిన బస్సు తెలతెలవారే సమయానికి ఆలమూరు బ్రిడ్జిని సమీపిస్తొంది. రాత్రంతా వాన కురియడంతో, రోడ్డంతా కడిగిన నాప రాయిలా నల్లగా నున్నగా మెరుస్తొంది. ఆకాశం నిర్మలంగా వుంది. తూర్పు దిగంతం ఎర్రని బింబాన్ని అప్పుడే ప్రసవిస్తొంది.

విండోపక్క సీటులో వున్న ప్రసాదరావు ఒక్కసారి వళ్లు విరుచుకొని కళ్ళు తెరిచాడు. కనుచూపు మేరవరకు చిరుగాలితో ఆడుకుంటూన్న పచ్చని వరిచేలు, చేల మధ్యలో అక్కడక్కడ తాటాకు పాకలు, ఎగురుతోన్న పక్షులు అగుపించాయతనికి. విశాలమైన ఆ వరిచేలలో అక్కడక్కడ గుబురుగా పెరిగిన మామిడి చెట్లు, ధ్వజాల్లా నిలబడిన తాటిచెట్లు

హుందాగా తలలూపుతున్న కొబ్బరిచెట్లు ఆ వరిచేలకి అలంకారాలుగా వున్నాయి.

దాదాపు అయిదేళ్ళ క్రితం, గోదావరి మీద రోడ్ బ్రిడ్జికట్టే రోజుల్లో ప్రసాదరావు యింజనీర్‌గా పని చేశాడు. ఆ ప్రాంతం అంతా అతనికి సుపరిచితం. పరిచయమున్న ప్రాంతానికి అయిదేళ్ళ తర్వాత రావడంతో ఎందుకో అతనికి చూసినకొద్దీ చూడాలనిపిస్తోంది.

విండో డోర్ ఎత్తాడు ప్రసాదరావు. చలిగాలి కిటికీలోంచి రివ్వున వీచింది. పక్కనున్న తను, వెనుక సీటులో కూర్చున్న అమ్మాయి యిబ్బందిగా చూశారతన్ని. గాలి అతని కళ్ళకి సూదుల్లా వచ్చి తాకింది. అయినా, కళ్ళు చిట్లించి పరకాయించి చూస్తున్నాడు ప్రసాదరావు. బస్సు టాప్‌గేర్‌లో కష్టం మీద బ్రిడ్జి నెక్కుతోంది. ఆ బ్రిడ్జి అంటే ప్రసాదరావుకి వెర్రి అభిమానం. ఆ ప్రాంతం అంటే అతనికి చచ్చే యిష్టం. ఎదుటి నుంచి రెండెడ్ల బళ్లు రావడంతో, ఆ బళ్ళకు దారి ఇవ్వడంకోసం బస్సు రోడ్డు ప్రక్కకి తప్పుకోవలసి వచ్చింది. దాంతో చక్రాలు రోడ్డుప్రక్కనున్న నానిన పోత మట్టిలో దిగబడిపోయాయి.

డ్రైవర్ బస్సును రోడ్డెక్కించడానికి తాపత్రయపడ్డాడు. లాభం లేకపోగా ఏదో రాడ్ విరిగిన శబ్దం వచ్చింది.

"దిగండి సార్! యిదిప్పుడింక కదలదు మరో బస్సేదైనా వస్తే ఎక్కుదురుగాని" అన్నాడు డ్రైవర్.

జనం అంతా దిగేసారు. మరో బస్సు కోసం ఎదురుచూస్తున్నారంతా. ప్రసాదరావు అందరితోబాటూ దిగాడు. తను కట్టించిన బ్రిడ్జిని అప్యాయంగా చూస్తూ బ్రిడ్జిమీద నడిచాడు. కొంతదూరం బ్రిడ్జి మీదకి నడిచి చుట్టూచూసాడు. బ్రిడ్జి అడుగు నుంచి ప్రవహిస్తున్న గోదావరి అవలి గట్టు నుంచి యీవల గట్టు వరకు గోదావరికి అడ్డుగా నిలిచిన ఆ బ్రిడ్జి ఒక్క చిత్రంగ అగుపించాయి.

బ్రిడ్జి అడుగునుంచి ప్రవహిస్తున్న గోదావరి 'నువ్వే గెలిచావ్. అందుకే నీ కాళ్ళకిందనుంచి తలవంచుకొని ప్రవహిస్తున్నాను' అన్నట్టు అగుపించింది ప్రసాదరావుకి. అవలి ఒడ్డునున్న ఇసుక తిన్నెలను పరికించాడు. నిర్మానుష్యంగా వున్నాయి. ఉన్నట్టుండి ఒక్కసారి గతం అంతా అతని కళ్ళముందు కదిలింది ... ఆ యిసుకతిన్నెలమీద, బ్రిడ్జి కట్టేరోజుల్లో అక్కడ వెలిసిన టెంట్స్, కూలీజనం, పిల్లర్స్ దింపే హడావిడి, యింజన్లు ఏవి ఉంటో అతని కళ్ళకు కట్టినట్టనిపించింది.

'ప్రతి మనిషి జీవితంలోను ఎన్నో సంఘటనలు జరుగుతాయి. కాలం గడిచే కొద్దీ మరిచిపోతాడు. కాని కొన్ని సంఘటనలు మాత్రం హృదయానికి హత్తుకుపోతాయి, చెరగని ముద్రల్లా నిలిచిపో

తాయి' అనుకున్నాడు ప్రసాదరావు. అక్కడ తను పనిచేసే రోజుల్లో జరిగిన కొన్ని సంఘటనలు, ఆ స్థలం వదిలి అయిదేళ్ళయినా అప్పుడప్పు డతన్ని వేటాడుతూనే వుంటాయి.

ఆ వేళ కంట్రాక్టర్ గజపతిరావు తన టెంట్‌లోంచి బయట కొచ్చి, హుందాగా నిలబడి జరుగుతోన్న పనిని చూస్తున్నాడు. ఓ కూలీ వచ్చి 'అయ్యగారు తవర్ని రా మంటన్నారండి' అన్నాడుప్రసాదరావుతో. ప్రసాదరావు గజపతి దగ్గర కెడుతూ గజపతిని పరిశీలనగా చూసాడు.

నల్లని ఆఫ్ బూటుమీద పాలతరగలా ఆడుకుంటూన్న పిల్కులాల్చీ, ఒత్తయిన కనుబొమ్మలు, బలిసిన గంభీరమైన ముఖం అహంతో నిండిన నిర్లక్ష్యమైన చూపులు చూసేసరికి ప్రసాదరావుకు గజపతి 'నే నీ ప్రపంచంలో కొనలేనిదంటూఏదీలేదన్నట్టు అగుపించాడు.

'పిచిచారట' అన్నాడు ప్రసాదరావు సౌమ్యంగా.

'ఔను. చూడండీ. నాకు చీఫ్ ఇంజనీర్ దగ్గరనుంచి లెటర్ వచ్చింది. ఈ సమ్మర్ పూర్తయ్యేవరికి చాలా వర్క్ పూర్తి కావాలట. డిసెంబర్‌లో బ్రిడ్జి ఎట్టి పరిస్థితులలోను ఓపెన్‌కాక తప్పదుట. మనం ఇంకా నాలుగు పిల్లర్సు పూ చేయాల్సి ఉంది. అంతవరకు స్లేబ్‌వర్ ప్రారంభించలేం. ఎలాగో నాకేం పాలి పోవడం లేదు' అన్నాడు గజపతి ఓ నిర్ణయానికి రాలేకపోయినట్టు ముఖం పెట్టి.

ప్రసాదరావుకి ఉద్యోగంలో చేరిన కొత్తరోజులు కావడంతో ఏదో చేసెయ్యాలన్న తహ తహ వుండేది. దాంతో దాని దేముందండి! సి. యి. యే త్వరగా పని పూర్తి కావాలంటున్నారు కాబట్టి, బిల్స్ ఆలశ్యం కావు. గోడౌన్సునిండా కావలసినంత మెటీరియల్ వుంది. యింక లేబర్ సంగతేకదా? మన కూలీజనానికి పని దొరక్కపోవడం సమస్యగాని, పనుంటే కూలీలు దొరక్కపోవడం అనే సమస్య మనకి లేదుకదా. పనిస్తామంటే చేసే జనం కోకొల్లలు రేపటినుంచి మరో పిల్లర్ దింపడానికి ఏర్పాటు చేద్దాం' అన్నాడు ప్రసాదరావు హుషారుగా.

'సరే అయితే. మన కనకయ్యతో చెప్పి మరో వందమంది కూలీలను పెట్టించండి. పిల్లర్ దింపాలంటే యీ పాయ ప్రవాహాన్ని అటు మళ్ళించాలిగా ముందు' అన్నాడు గజపతి.

అంతలో కనకయ్య అక్కడకు వచ్చి 'దండాలు బాబుగారు' అన్నాడు.

'మాటలోనే వచ్చాడు మన కనకయ్య' అన్నాడు ఆప్యాయాన్ని చిరునవ్వులో రంగరించి పెదవులపై చిలికిస్తూ.

'యేం కనకయ్యా! పనిమీ దొచ్చావా యేటు' అన్నాడు ప్రసాదరావు.

'ఔను బాబూ! గజపతిబాబుగారితో ఓ మాట సెప్పుకుందావని....' అంటూ నసిగాడు కనకయ్య.

'చెప్పు కనకయ్యా?' అన్నాడు గజపతి వరాలిచ్చే దేవుడిలా.

'మన పనిలో నిరుడు పనిచేసిన పుల్లయ్య లేడండీ....'

'వుండే వుంటాడులే. ఊఁ ఏమిటో చెప్పు.'

'పదకొండో తంబానికి సిమెంటు సేసే టప్పుడు పరంజా బొంగిరిగి పడిపోనాడు కదండి. ఆడికింక కాలు రాదు పొమ్మన్నారట ఆసుపటాలునుంచి. అవిటోడుకందా దింక కాత్త మన కాడనే యేదో దారి సూపిత్తే బాగుంటదని తమకి మనవిసేసుకుందావని వచ్చానండి.'

'కాలు అవిటిగాని, చేతులూ, కళ్లూ వున్నాయిగా. పోపీ రమ్మను. మన గోడౌన్ దగ్గర వాచ్‌మన్‌గా పడుంటాడు' అన్నాడు గజపతి.

కనకయ్యకి చాటంత ముఖమైంది. 'దండాలు బాబు! మీ పేరు ఆడు సచ్చే దాకసెప్పుకుంటాడు' అన్నాడు కనకయ్య సంతోషంగా.

దూరంగా నిలబడిన పుల్లయ్యని దగ్గరకు రమ్మని చెయ్యూపి 'బాబుగారికి దణ్ణం పెట్టుకోరా సన్నాసి. నీకు పనిచ్చారు మల్లా' అన్నాడు కనకయ్య.

పుల్లయ్య కళ్ళు కృతజ్ఞతతో చెమ్మగిల్లాయి. గజపతి కాళ్ల మీద పడబోయాడు.

'చాల్చాల్లే, వెళ్లు. గోడౌన్‌దగ్గరుండు పో' అంటూ దూరంగా తొలిగి, సిగరెట్ ముట్టించి, 'చూడు కనకయ్యా! రేపటి నుంచి మరో వందమంది కూలీలని పిలుచుకు రావాలి. కొత్త పిల్లరు మొదలెట్టాలి. మరి ప్రవాహానికి అడ్డు కట్టి ఆటు మళ్ళించాలిగా' అన్నాడు గజపతి.

'కాని యీడ వడెక్కువగదా అడ్డా గుడ్డా లేదో?'


'నీ కెందుకా భయం? మన యింజనీరుగారంటే సామాన్యులనుకున్నావా? ఆయన కళ్లెర్ర చేస్తే సముద్రం కూడ దడుస్తుంది' అన్నాడు గజపతి.

ప్రసాదరావు భుజాలు అంగుళం పొంగాయి.

మర్నాడు అదనంగా వందమంది కూలీలు పనిలో కొచ్చారు. యిసుకబస్తాలు మోసుకొచ్చి నీళ్ళల్లోకి వేస్తున్నారు. కాని వడి ఎక్కువగా ఉండటంతో ఓ చోట బస్తా వేస్తే మరో చోటికి కొట్టుకుపోతోంది.

ప్రసాదరావు కేమీ తోచలేదు. చివరికి బాగా ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాడు.

'ఒక పడవని యిసుకబస్తాలతో లోడ్ చేసి ముంచేస్తేకాని లాభం లేదండి' అన్నాడు ప్రసాదరావు కాంట్రాక్టరు గజపతితో,



'అయితే ఓ ఓటి పడవని కొని అల్లాగే కానివ్వండి'' అన్నాడు గజపతి.

పడవను తెప్పించారు. యిసుకబస్తాలతో నింపారు. యింక నాలుగైదుబస్తాలు పడవలో వేస్తే పడవ మునుగుతుంది. యింక జనం దగ్గరకు వెళ్ళడానికి భయపడుతున్నారు.

ఎవరూ దగ్గరకు వెళ్ళకపోవడం చూసి "ఏమిటి కనకయ్యా! యిలాంటి పిరికి వాళ్ళని తెచ్చావు. యిదేవన్నా మెరక పొలంలో కలుపుతీతా? వీళ్ళలో పని. చేపల్లా చొచ్చుకుపోవాలిగాని అలానిలబడి గుడ్లప్పగిస్తే పనెల్లా అవుతుంది? ఊః కానివ్వండి' అని అధమాయించాడు. గజపతి.

'ప్రాణాలతో పని కదాండి. అందుకనీ' అన్నాడు కనకయ్య.

"నేనొత్తున్నా వుండండయ్యా'అంటూ ఓ బస్తా నెత్తికెత్తుకుని కాలు దెక్కుకుంటూ ముందు కొచ్చాడు పుల్లయ్య.

'అది! అలా వుండాలి. కుంటాడైనా ఆడికున్న గుండె మీ కెవరికీ లేదు. వనంచే ఏనుగుగున్నలా పరుగెత్తాడు పుల్లయ్య' అంటూ హుషారు చేసాడు గజపతి.

యజమాని మెప్పు వెనకవున్నస్వార్థం

తెలియలేదు పుల్లయ్యకి. తనకి ఓ కాలు అవిటిదే అయినా, పనికొస్తానని రుజువు చేసుకోవాలన్న తహతహ పుల్లయ్యని గుడ్డివాడిని చేసింది. పుల్లయ్య చక్క మీంచి పడవెక్కుతున్నాడు.

'పుల్లయ్యా, పుల్లయ్యా! సత్తావురా' అంటూనే వున్నాడు కనకయ్య.

పుల్లయ్య పడ వెక్కాడు. తూలాడు. నెత్తిమీద బస్తా తూలి గుండెలమీదకు జారింది. తూలి పడిపోయాడు పడవమీద. యిసుకబస్తా గుండెల మీద పడింది. కావాలని తాపత్రయపడ్డాడు. కాని పులయ్య బరువుతో, అ బస్తా బరువుతో పడవ అప్పటికే మునగడం ఆరంభమింది. పడవ మునిగి పోయింది. జనం అటూ యిటూ కంగారుగా గంతులేసారు. గజపతి నిశ్చలమైన మనసుతో కంగారు నటించాడు. లాభం లేకపోయింది.

పుల్లయ్య తేల్లేదు,

పుల్లయ్య మునిగిపోయినందుకు కూలీలు తల్లడిల్లిపోయారు. కనకయ్యకళ్ల చెమ్మగిల్లాయి. తను పుల్లయ్యకి మళ్ళీ పని యిప్పించింది పుల్లయ్యను యీ గోదావరికి వప్పచెప్పడానికే కామోసను కున్నాడు.

ప్రసాదరావు కొత్తగా వుద్యోగంలోకి చేరినవాడు కావడంతో తన కళ్ళముందు జరిగిన సంఘటనని తట్టుకోలేక విలవిల్లాడేడు.

యిదంతా గమనించిన గజపతి పని ఆగిపోయేలా వుందనుకుని, 'యిలాంటి మహా కార్యాల్లో యిలాంటి త్యాగాలు, సాహసాలు తప్పవు మరి. పుల్లయ్య ధన్యుడు. గొప్ప త్యాగి. పదిమందికి వుపకరించే పనిలో తన ప్రాణాల్నే త్యాగం చేసాడు' అన్నాడు గొప్ప రాజకీయ వేత్తలా.

అంతా నిశ్శబ్దంగా వుండి పోయారో నిముషం.

గజపతికి కావలసింది పుల్లయ్య కోసం సంతాప సభకాదు పని త్వరగా పూర్తి కావడం.

'అతని ఆత్మకి శాంతి దొరకాలంటే మనం యీ పనిని త్వరగా పూర్తి చెయ్యాలి. ఊఁ, కానివ్వండి' అన్నాడు గజపతి. కాదనలేక, పుల్లయ్య మనశ్శాంతి కోసమని, 'కానివ్వండి' అన్నాడు అమాయకుడైన కనకయ్య కూడ.

పని వేగంగా జరుగుతోంది.

'త్యాగం!' అనే పదాన్ని కనిపెట్టిన వాడు గొప్ప మేధావై వుండాలి అనుకున్నాడు గజపతి.

కట్ట పూర్తయింది. తన తెలివి సాధించిన గెలుపుకి ప్రసాదరావు మురిసిపోయాడు. తన యుక్తి, సమయస్ఫూర్తి తెచ్చిన విజయానికి గజపతి మీసాన్ని దువ్వుకుంటూ చిరునవ్వు నవ్వాడు.

ఇక పిల్లర్ పని ప్రారంభం కావాలి.

ముప్పై ఐదు అడుగుల పొడవు పదిహేనడుగుల వెడల్పున, దాదాపు నలభై అడుగుల లోతుగల గొయ్యి తియ్యాలి. ఆ గోతికి చుట్టూ సెంటరింగ్ కట్టి డ్రిల్స్ అమర్చి కాంక్రీట్‌తో నింపాలి.

గొయ్యి తియ్యడం ప్రారంభించారు. నాలుగైదడుగుల గొయ్యి తీసేసరికే! చుట్టూ నీరుండడంతో మొలలోతు నీళ్ళు వూరాయి. వూరిన నీటిని యింజను తోడుతూ వుంటుంది. కాని గొయ్యి యింకా లోతు కెళ్ళేసరికి మనిషి నీళ్ళలో మునిగి మట్టి తీయాల్సొస్తుంది, నదుల్లో కట్టే ప్రతి స్థంభానికి యిదేపద్ధతి.

నీళ్ళలో మునిగి మట్టి తీయడం అందరికీ చేతనైన పనికాదు కేరళనుంచి వచ్చిన పిళ్ళె, శంకర్, తంబి మాత్రమే ఆపనిలో నిపుణులు. వాళ్ళు ముగ్గురూ మరో స్థంభం దగ్గర పనిచేస్తున్నారు. యీ స్థంభం పని ప్రారంభించాలంటే వాళ్ళ లాంటి వాళ్లే మరో ముగ్గురో యిద్దరో కావాలి.

గజపతి శంకర్‌ని, పిళ్లేని తన టెంట్‌కి పిలిపించాడు.

'పిళ్లే! బ్రిడ్జి త్వరగా పూర్తి కావాలని మనకి పైనుంచి ఆర్డరు వచ్చింది! అంచేతనే మరో స్థంభం పని కూడా ప్రారంభించాం. మీరు కాస్త కష్టపడితే పని త్వరలో పూర్తవుతుంది.'

'యిప్పుడు పని చేస్తూనే ఉన్నాంగా సార్! ఆ స్తంభం పని వదిలి యీ స్థంభాని కొస్తే ఆ స్థంభం పని ఆగిపోతుంది సార్' అన్నాడు శంకర్.

'అదికాదు నేననేది. యిప్పుడు పగలు మాత్రమే పనిచేస్తున్నారు. యీ స్థంభం పని రాత్రిపూట మీరు చేస్తే, దానికి తగిన ప్రతిఫలం మీకు నేను ముట్టచెబుతాను. నా మాట కాదనక యీ పేళ నుంచి రాత్రిళ్ళు యీ స్థంభంపని మొదలెట్టండి' అన్నాడు గజపతి.

'రాత్రింబవళ్ళు యీ పని చెయ్యడం కష్టం సార్! మాస్క్ తగిలించుకొని ఆక్సిజన్ సిలిండర్ భుజాన వేసుకుని, నీళ్ళల్లో మునిగి మట్టి తియ్యడం అంటే, ప్రాణాలతో చెలగాటంసార్! రాత్రిళ్ళైనా రెస్టు లేకపోతే కష్టం సార్. పైగా నీళ్ళలో వున్న వాళ్ళ ప్రాణాలు గంట మోగగానే పై నుండి యింజను నడిపేవాడి చేతుల్లో వుంటాయి ఒడ్డునవున్న మనిషి కునుకుపాట్లు పడితే గోతిలో వున్నవాళ్ళ పని గోతిలోనే' అన్నాడు పిళ్ళే.

'మీ కష్టం నాకు తెలియంది కాదు పిళ్లై. యిన్నాళ్ళు అనుభవమున్న మీరే యిలా జంకితే ఎలా? అంత దూరంనించి మీ రొచ్చినందుకు వీలైనంత ఎక్కువ డబ్బు మీకే ముట్టచెబుదామనీ, త్వరగా పని పూర్తి చేయిద్దామనీగాని, మీలాంటి జనం నాకు దొరక్కా? కాకపోతే నాలుగు రోజులు ఆలశ్యం అవుతుందిగాని' అన్నాడు గజపతి, పిళ్లై కాదనలేనంత మెత్తగా, చనువుగా.

పిళ్లేకి తనకున్న అవసరాలు గుర్తు కొచ్చాయి. సేనిటోరియంలో అతని భార్య, చదువుకుంటోన్న కొడుకు, మిగిలిన పిల్లలు మనస్సులో మెదిలారు. తనకి డబ్బవసరం. వచ్చిన అవకాశాన్ని వదలు కోకూడదనుకున్నాడు.

'సరేనయ్యా! రాత్రినుంచే పని మొదలెడదాం' అని గజపతికి మాటిచ్చి. 'కష్ట పడందే డబ్బెట్లా వస్తుంది, శంకర్? నేనున్నానుగా నీ కెందుకు? సరే అను' అన్నాడు పిళ్లే.

శంకర్ కాదనలేక, సరే నన్నట్టుగా మౌనంగా వూరుకున్నాడు.

ఆ రాత్రి నుంచే పని అనుకున్నట్టుగా ప్రారంభమయింది. గజపతి అనుకున్న ప్రకారం పని సాగుతోన్నందుకు చాలా వుల్లాసంగా వున్నాడు. ప్రసాదరావు కష్ట పడి రాత్రింబవళ్ళు పని నంతవీ జాగ్రత్తగా సూపర్వైజ్ చేస్తున్నాడు.

ప్రసాదరావు యిచ్చిన కొలతల ప్రకారం గొయ్యి తవ్వడం మొదలెట్టారు కొంత లోతుకు వెళ్ళింది. యింజను వూరిన నీటిని తోడుతోంది. ఎంత నీరు తోడినా, చుట్టూ నీరుండడంతో. తోడినంతవేగంగా రలానీరు గోతి లోకి వూరుతూనే వుంది.

గొయ్యి బాగా లోతుకెళ్ళింది. గోతికి అడ్డంగా నాలుగైదు బలమైన యినుప కమ్ములు వేసారు. దాని మీద యింజను అమర్చారు. రెండు కప్పీలకి యినుప తాడు తగిల్చివుంది. యినుపతాడుకి ఒక చివర ఒక తొట్టె కట్టబడివుంది.

గోతిమీద యినుప కమ్మెలమీదున్న యింజన్ ముందు కూర్చున్న కనకయ్య

స్విచ్ నొక్కితే తొట్టి నీటిలోకి దిగుతుంది నీళ్ళలో వున్న పిళ్లే, శంకర్. మట్టితో తొట్టినినింపి: నీళ్ళలోకి వేలాడుతోన్న ఓ సన్నని తాడు లాగ్గానే పైన ఓ గంట మోగుతోంది. గంట మోగగానే కనకయ్య మళ్ళీ స్విచ్ ఆన్ చేస్తున్నాడు. నీళ్ళలో నుంచి మట్టితో నిండిన తొట్టె బయట కొస్తోంది. తొట్టిలో వున్న మట్టిని ఒడ్డున గుమ్మరించి మళ్ళీ తొట్టిని గోతిలోకివదులు తున్నారు యిద్దరు పనివాళ్ళు.

లోపలుండి పనిచేసేవాళ్ళు అలసిపోయి నప్పుడు అంటే ప్రతి అరగంటకి ఓసారి అదే తొట్టెలో కూర్చుని పైకొచ్చి, పది నిముషాలు రెస్టుతీసుకుని మళ్లీ గోతిలోకి దిగి పని ప్రారంభిస్తున్నారు. శంకర్ పిళ్లేగాని తొట్టిలోకి ఎక్కినప్పుడు కూడ అలాగే గంట మోగిస్తున్నారు. గంట మోగగానే స్విచ్ ఆన్ చేస్తే ఒడ్డుకు వచ్చే వారు.

ఇనుపకమ్మీల మీద కూర్చుని ఇంజన్ ఆపరేట్ చేసే అతను చాలా జాగ్రత్తగా వుండాలి. గంటమోగగానే స్విచ్ ఆన్ చెయ్యకపోతే లోపల పని చేసేవాళ్ళకి ప్రమాదం.

పగలుపనిచేసే ఆ యింజన్ డ్రైవర్ రాత్రిపూట పని చేయలేననడంతో గజపతి నమ్మిన బంటైన కనకయ్యకి ఆ పని తప్ప లేదు. పగటిపూట మామూలు మోటపని, రాత్రిపూట యింజన్ నడపడం కనకయ్యకి తప్పని పనులయ్యాయి.

పిళ్లే, శంకర్, తంబి చాలా పట్టు దలతో పని చేస్తున్నారు ఒక వారం రోజుల్లో పిల్లర్ దాదాపు దిగవలసినంత లోతూ దిగింది. యింకొక్క అడుగు దిగాలి.

వారం రోజులనుంచి ఆ పనిలో వున్న ఎవ్వరికీ నిద్రలేదు. పని లొంగుతోన్న కొద్దీ మరీ హుషారుగా పట్టుదలగా పని చేస్తున్నారు వాళ్లు.

ఆ రాత్రి శంకర్ పిళ్లె నీళ్ళలోకిదిగారు. తంబి ఒక గంటలో వస్తానని తనపాక దగ్గర కెళ్ళాడు. చాప మీద కూర్చుని బీడీ ముట్టించాడు. బీడీ కాలుతూనే వున్నా అతనికి నిద్దర ఆగక అల్లాగే చాపమీద ఒరిగాడు. నిద్దర పట్టేసింది

యింజన్ ముందున్న కనకయ్య యాంత్రికంగా గంట మోగి నప్పుడల్లా స్విచ్ఆన్ చేస్తున్నాడు: మట్టో మనుషులో తొట్టెలో పైకి వస్తున్నారు. మళ్ళీ తొట్టె మనుషులతోటో, ఖాళీ గానో గోతిలోని నీళ్ళలో మునుగుతోంది.

కనకయ్య కునికిపాట్లు పడుతున్నాడు. కూర్చుని చేసేపని కావడంతో ఎంత ఆపు కున్నా అతనికి నిద్ర ఆగటంలేదు.

ఇంతలో గంట మోగింది. స్విచ్ నొక్కబోయాడు కనకయ్య. కళ్ళు మూసు కునే. ముందుకి తూలిపోయాడు. నీళ్ళలో పడిపోయాడు. గంట మోగించింది లోప లున్న పిళ్లే, శంకర్ బయటకి రావడం కోశం. పైనుండి మట్టిని తొట్టిలోంచి

గుమ్మరంచే యిద్దరు పనివాళ్లు కంగారు పడ్డారు. వాళ్ళ ఆ యింజన్ ఆపరేట్ చేయడం తెలీదు. గజపతి కోసం పరుగెత్తారు, గజపతిని లేపుకొచ్చేసరికి గోతిలోని నీళ్లు నిశ్చలంగా వున్నాయి, ప్రసాదరావుకీ కబురంది పరుగెత్తుకొచ్చాడు. తంబీ యీ గొడవకి లేచి పరుగెత్తుకొచ్చాడు. స్విచ్ ఆన్ చేసాడు. నిశ్చలంగా వున్న నీళ్ళ లోంచి కాళీ తొట్టె బయట కొచ్చింది.

'శంకర్' అంటూ ఒక్కగావు కేక పెట్టి చేతుల్లో ముఖాన్ని దాచుకున్నాడు తంబి.

గజపతి పని ఆగిపోయిందేనని ఒక్క నిట్టూర్పు విడిచాడు.

'రూపాయి కోసం హత్య చేయడానికి కూడ కావలసినంత మంది దొరికేటంత పేదరికం వుంది యీ దేశంలో అన్నాడట వెనకటికి ఓ విదేశీయుడు. కాని ఒక లక్ష వున్నవాడు మరో లక్షకోసం నిలువునా ఎన్ని ప్రాణాలైనా తియ్యగలిగేవాళ్ళున్నారీ దేశంలో అని అతనికి తెలీదనుకుంటాను' అనుకున్నాడు గజపతిని చూస్తూ.

ఇంతలో కారుహారన్ మోగింది, అదే బస్సు బాగైంది. జనం ఎక్కుతున్నారు. బ్రిడ్జి మీదున్న ప్రసాదరావు వెనక్కి తిరిగి బస్సు దగ్గర కొచ్చాడు. బస్సు ఏక్కబోతూ ఒక్కసారి వెనక్కి తిరిగి బ్రిడ్జి వైపు చూసాడు.

నిగనిగలాడుతూ కుడివైపున ఎడం వైపున రెండు పాలరాళ్ళగుపించాయి. వాటిమీద బంగారుపూత పూసిన అక్షరాలు మెరుస్తున్నాయి. అక్షరాలను పరకాయించి చూసాడు ప్రసాదరావు.

మనుషుల పేర్లు....

కాని అక్కడున్న పేర్లు.... మెరుస్తోన్న పేర్లు.

కుంటికాలుతో అడ్డు నిలబెట్టడానికి ప్రాణాలొడ్డిన పుల్లయ్యది కాదు -

పని తొందరగా పూర్తి కావాలని రాత్రింబవళ్ళు పనిచేసి గోతిలో ప్రాణాలొడ్డిన శంకర్, పిళ్లే, కనకయ్యలవి కావు-

ఆ బ్రిడ్జి కట్టడానికి వెండి తాపీతో మెత్తని సిమెంటును పామివేయి చేతులతో చప్పట్లు కొట్టించుకుని, మెడ మోయలేనన్ని దండలు వేయించుకొని, బ్రిడ్జి పూర్తయ్యేదాకా ఆ ప్రాంతానికిరాని ఓ మహావ్యక్తి పేరు ఓ పాలరాతి మీద-

బ్రిడ్జి పూర్తికాగానే వెండి కత్తెరతో మెత్తని పట్టురిబ్బన్‌ను కత్తిరించడానికి శ్రమపడిన మహామనిషి పేరు మరో పాలరాతిమీద అగుపించాయి ప్రసాదరావుకి!

౦౦౦

జ్యోతి చిన్నకథల పోటీలలో గెలుపొందిన కథ

లోకం మరోమారు గెలిచింది

గౌరవ పీయులైన శేఖరుగారికి!

నమస్కారములు. నా దగ్గర నుండి వుత్తరం చూసి చాలా ఆశ్చర్యపడిపోతున్నట్టున్నారు. క్షమించండి నేను మిమల్ని కొంచెం విసిగించ వచ్చు కాని దయచేసి పూర్తిగా వినండి.

మీకు తెలుసు నేను ఎంత వున్నత కుటుంబం నుండి వచ్చానో. కాలేజీలో చదివే రోజులలో నేను మధు ప్రేమించుకున్నాం. కాని అందరి లాగే మాకూ అంతస్థులు అడ్డం వచ్చాయి కాని నేను ధైర్యం చేసి నాన్నగారిని, అన్నగారిని ఎదిరించి మధుని వివాహం చేసుకున్నాను. మధు చాలా వుదార హృదయుడు. అందు వల్ల తండ్రిని, అన్నని ఎదిరించి వచ్చేనన్న బాధ నన్ను యేమి చేయలేక ఎన్నాళ్ళకి పారిపోయింది మధు అంటుండేవాడు. "జీవిత మన్నాక బాధలు లేకుండా వుంటే యిక మన గొప్పతన మేముందని." కాని నాకు మట్టుకు మా వివాహం అయిన రెండు సంవత్సరాల దాకా యేబాధ లేక పోయినా మా సంసారం చూస్తే నాకు చాలా గొప్పగానే వుండేది. ఆర్థికంగా వున్నతులు కాక పోయినా పూర్తిగా అధోగతిని లేము. కట్ట బట్ట తినటానికి తిండి చాలు అనే భారత దేశ స్థితి మా వరకు బాగానే వుండేది.

"క్షమించండి శేఖరుగారు! యిది కొంచెం తల నొప్పి కల్గిస్తున్నా పూర్తిగా చదవ వలసినదని ప్రార్థిస్తున్నాను."

అలా మా వివాహ మయిన రెండు సంవత్సరాల వరకూ బాగానే వుండేది మా పరిస్థితి.

అప్పుడే మా పెద్దబాబు రవి జన్మించాడు! మాకు ఆర్థిక ఇబ్బంది అంటే అర్థమయ్యింది.

చంటి పిల్లవాడికి పాల డబ్బా అసలు ఖరీదు అయిదు రూపాయలైతే, బ్లాక్‌లో ఎనిమిది రూపాయలు. పోనీ మానేద్దామంటే వీలు కాని దాయె! మరి అటువంటి మహానుభావులున్నప్పుడు మధ్య తరగతి కుటుంబీకులు. చితికి పోవలసిందే

రచన : శాస్త్రి

పెద్ద పెద్ద వాళ్లు యింకా పెద్ద వాళ్లు కావల సింటే. యీ మాటే నేను మధుతో అన్నప్పుడు చిరునవ్వుతో "ఒకడు బాగు పడ్డాడని మనం యేడిస్తే లాభం యేముంది? మరి ఒకడు బాగు పడాలంటే మరొకడు చెడిపోవక తప్పదు. అందరూ పల్లకి ఎక్కేవారే అయితే మోసే వారెవరు? పిచ్చి దానా!" అంటూ చిరునవ్వుతో నా భుజం తట్టే వాడు. అందుకే అప్పుడు నేనను కొనే దాన్ని "భగవాన్! ఎన్ని జన్మల కయినా మధునే నా భర్తగా ప్రసాదించు తండ్రీ!" అంటూ

నేను మా రెండవ వాడిని కడుపుతో వున్నప్పుడు కాబోలు మీరు నాకు పరిచయ మయ్యారు ఒక రోజు సాయంత్రం నేను పనిలో వుండగా "సుశీలా!" అంటూ కేకేసు కుంటూ వచ్చారు. నేను అలానే వచ్చి చూస్తే యీవిడేనోయ్! మా ఆవిడ అని నన్ను పరిచయం చేశారు. అప్పుడు తెల్సింది నాకు శేఖరుగారు అంటే మధు ప్రాణ స్నేహితుడని.

నాకు రెండవ మారు పురుడు చాలా హడావిడి కల్గించింది. ముఖ్య కారణం మానసిక బలహీనత అని చెప్పింది డాక్టర్ కాని ఆ మానసిక బలహీనత ఎందుకు వచ్చిందో చెప్ప మంటారా? యేమని చెప్పను? మా తండ్రిగారు మరణించారు. ఆ మాట తెలియగానే నా హృదయము బ్రద్దలయ్యింది. గబ గబా యింటికి వెళ్ళగానే గుమ్మంలోనే ఆడ్డగించింది మా వదిన. నిండు చూలాలు తండ్రి పోయిన దుఃఖంలో వుందన్న మాట కూడా మర్చి పోయి అనరాని మాటలు అంది, కులటనట తన గుమ్మం తొక్కితే పాపమట యేం చెయ్యలేక నిస్సహాయురాలై యింటికి వచ్చి మధు హృదయం మీద తల ఆన్చి హృదయ విదారకంగా యేడ్చాను.

కాని యేది యేమయినా ఆ పురుడుతో మాత్రం మా ఆర్థిక స్థితి దిగ జారింది. మీరు వచ్చి ఒకటి రెండు మార్లు డబ్బు సర్దబోతే మధు అనే మాటలు జ్ఞాపకం మీకు వుండి వున్నా మరలా చెప్పడం నా విధి.

"ఒరేయ్ శేఖరు క్షమించరా! మన స్నేహం కల కాలం నిలవాలంటే యీ మారు యింట్లో అడగ కుండా సహాయం చేయకు"

ఆడదాని హృదయం అతి సున్నితం అంటారు మరి నా విషయం కాదేమో. లేకపోతే నా జీవిత భాగస్వామి నన్ను వదిలి వెళ్ళి పోయాడనే మాట విన్నప్పుడయిన నా హృదయం ముక్కలు చెక్కలు అయి వుండదా?

"దైవాప హతులన్ కడకు పోవు కదా ఆపదల్" అన్నట్టు భగవంతుడు నాకు ఎన్ని కష్టాలు కల్గించాడో నేనింకా ఎలా జీవించేది? దారిద్ర్యం తాండవిస్తుంది. యిద్దరూ చంటి పిల్లలు. ఆ సమయములో

వుడు లా మీరు వచ్చి ధైర్యం చెప్పేదే నన్ను మనిషిని చేశారు. యేదో చిన్న వుద్యోగం కూడా యిప్పించారు, అంతే కాదు! మధ్య మధ్యలో వచ్చి మా ఆలనా పాలనా చూస్తూండేవారు. లేకపోతే మేము ఏ నాడో 'మధు' దగ్గరకు చేరి వుండే వారము.

మీరు పెట్టిన బిక్ష మరువలేనిది యీ వుద్యోగం చేస్తూ నన్నా పిల్లలను పెద్ద వాళ్ళని చెద్దామని ఆశించాను. దానికి మరి ఏమాత్రం తప్పువుంది. దేవుడు మనల్ని ఎందుకు పరీక్ష చేస్తున్నాడు. అర్థం కావ దం లేదు. కొన్నాళ్ళ దాకా బాగానే వుంది కాని తర్వాత ఆఫీసులో నన్ను చూసి చాటు మాటుగా నవ్వుకోడం గమనించాను. కాని ధైర్యము వీడలేదు పేడలో రాయి వేస్తే మన మీదే చింది పడుతుంది. ఒక రోజు సాయంత్రం అందరూ ఆఫీసు నుండి వెళ్ళిపోతున్నారు. నేనూ బయల్దేరే సమయానికి మేనేజర్ దగ్గరనుండి కబురు వచ్చింది. లోపలికి వెళ్ళాను.

నన్ను కూర్చోమని, మేనేజర్ ప్యూన్ని పిలిచి కాఫీ తెమ్మని డబ్బులిచ్చి పంపాడు. మెల్లగా నాదగ్గరకు వచ్చి 'సుశీలా!' అంటూ చెయ్యి పట్టుకున్నాడు. నాకు వంటి మీద తేళ్ళు ప్రాకినట్లయ్యింది దుర్మా ర్గుడా! అని విదిలించుకున్నాను.

"శేఖరంగాడి కంటే తిసిపోనులే!" గార పళ్ళను బయట పెట్టి వెకిలిగా నవ్వుతూ మీదకు వచ్చాడు. నాకు ఎక్కడ నుండి వచ్చిందో తెలీదు గానీ, ధైర్యంగా వాడి లెంపలు వాయించి బయటకువచ్చాను

ఫలితం ఉద్యోగం వూడింది.

చుట్టు ప్రక్కల అమ్మలక్కలు కూడా చాటూమాటు వ్యవహారం మానేసి ముఖం మీద అనేస్తున్నారు "కులట" అని కారణం అడపా తడపా మీరు మా యింటికి రావడమే యేం చెయ్యను మన మనస్సు నిర్మలమని లోకాని కెట్లా చెప్ప గలము. పోనీ! మిమల్ని మా యింటికి రావద్దని చెపుదామని చాలా మార్లు ప్రయ త్నం చేశాను. కాని ఎలాచెప్పేది? యేమని చెప్పేది నాకేం అర్థం కాలేదు.

కానీ శేఖరంగారూ! యిన్నాళ్లు నేను ఎందుకు యింత కష్టపడ్డా నంటారు? మీకు తెలుసుకదా! కాని బిడ్డల భవిష్యత్ తీర్చి దిద్దాలనే నా తాపత్రాయం వారి భవి ష్యత్తు నాశనం చెయ్యబోతుంటే యేం చెయ్యను? నిన్న పెద్ద బాబు 'రవి' స్కూలు నుంచి యేడుస్తూ వచ్చాడు. నా కర్థం కాలేదు. మెల్లగా బుజ్జగించి కార ణం తెలుసుకునే టప్పటికి నా రక్త ప్రసారం ఆగినట్టని పించింది. యేం చెప్పను శేఖరంగారు! పురుషుడు,, స్త్రీ మధ్య సంబంధం ఒక్కటి తప్పితే యింకేంలేదని తలిచే యీలోకం విషయం యేం చెప్పను? వాడి హృదయం గాయ పడింది. "శేఖరంగారూ మీ నాన్నరా"

అని స్కూలు అంతా యేడిపించారట. యింకా నాకు యేం తోచడంలేదు. అందు వల్లనే యీ నిర్ణయానికి వచ్చాను,

ఆత్మహత్య చేసుకోవడం మూర్ఖత్వ మని నాకు తెలుసు కాని యేం చెయ్యను? నా బిడ్డల భవిష్యత్ నాశనం కాకూడదు. వారికి తల్లి పోయిందనే బాధ యీ వయ స్సులో ఎంత కాలం వుండదు. కాని నేను బ్రతికి వుంటే యీ లోకుల బాధ వారికి ఎన్నాళ్ళకూ తప్పదు. అందు వల్ల వెళ్లిపోవ డానిక్కి నిశ్చ యించు కున్నాను.

చివరి కోరిక ఒకటి తీరుస్తారు కదూ! దయచేసి మా బాబుల ఇద్దరిని క్రమశిక్ష ణలో మెలగే అనాద శరణాలయములో చేర్చండి. అది ఒక్కటే నాకు కాని మధుకి కాని మనశ్శాంతి యిచ్చేది. తెల్లవారితే మళ్ళి వారు పిలచే అమ్మా! అనే మాటలో నా నిశ్చయం మారిపోవచ్చు. మరో జన్మలో కూడా మీ వంటి మిత్రులుగా రావాలని హృదయ పూర్వకంగా ఆఖరి సారిగా భగ వంతుని ప్రార్థిస్తున్నాను,

కృతజ్ఞలతో

అభాగిని

సుశీల

ఉత్తరం చదిని నిశ్చేష్టు డయ్యాడు శేఖర్. వెంటనే తక్షణ కర్తవ్యం గుర్తు కొచ్చింది. ఈపాటికి అంతా అయిపోయి వుండ వచ్చు.

"ఎంతపని చేశావు సుశీలా? లోకం కోసం భయపడి ఆత్మహత్య చేసుకు న్నావా? అయినా ప్రస్తుతం నేను మీ కుటుంబానికి చేయగల సేవ ఒకటే మీ యిద్దరు బిడ్డలను వృద్ధిలోకి తేవడం వారి భవిష్యత్ కోసం పాటుపడ్డ మీ దంపతు లను గుర్తు చేసుకుంటూ నేనే వారిని పెంచి పెద్ద చేస్తాను. దృఢ నిశ్చ యానికి వచ్చి వారింటికి బయల్దేరాడు శేఖరం. అవును లోకం మరో మారు గెల్చింది.

* * *

ప్రళయ శిఖరాలు

(గత సంచిక తరువాయి)

ఆ రోజు—

ముఖ్యమైన కాగితాలమీద సుభద్రమ్మ గారిచేత సంతకాలు పెట్టించాల్సిన పని వుండి ఇంటికి వెళ్ళాను. నేను వెళ్ళేసరికి ఎవరో నలుగురైదుగురు ఆడవాళ్ళు కూర్చుని ఆవిడతో మాట్లాడుతున్నారు. సుభద్రమ్మగారు నన్ను కూర్చోమని వాళ్ళని పంపి తర్వాత నా దగ్గరకు వచ్చారు.

నేను కాగితాలు ఆవిడముందు పెట్టి వాటి ప్రాముఖ్యత వివరించాను.

ఆవిడ నా మాటలు సాంతం విన కుండానే 'సంతకాలు ఎక్కడ పెట్టాలో చెప్పు' అన్నారు.

నేను చూపించాను. ఆవిడ సంతకాలు చేసారు.

"మనిషిమీద ఒకసారి ఏర్పరచుకున్న అభిప్రాయాన్ని పదేపదే అనుమానించే మనస్తత్వం కాదు నాది" అన్నారు.

సంతకాలు పెట్టిన తర్వాత నేను ఊహించినట్టుగా ఆ కాగితాలు ఆవిడ నాకివ్వ లేదు.

"సాయంత్రం నీకేమైనా పనివుందా?" అన్నారు.

"మామూలు పనే! ఏం?" అన్నాను.

"అర్జెంట్ దేం కాదుగా."

"కాదు."

"ఈ కాగితాలు ఇక్కడ వుంచి వెళ్లు. సాయంత్రం నేను సత్యతో పంపిస్తాను"

నేను వులిక్కి పడ్డట్టు చూసాను.

ఆవిడ దృష్టి సాలోచనగా కాగితాలు వైపు చూస్తున్నట్టుగా వుంది.

"రవీ! నీ నుంచి కాణీ సహాయం కోరుతున్నాను."

నా గుండెలు వేగంగా కొట్టుకో సాగి నాయి.

"మీరు సహాయం అనటం నా చెవికి ఇంపుగాలేదు. అంతకంటే, ఈ పని చేసి పెట్టు రవీ అని చెప్పేస్తే బాగుంటుంది."

"సరే! అలాగే అంటాను. నువ్వు ఒకపని చేసిపెట్టాలి."

"చెప్పండి!"

"సత్యకి ఒక సంబంధం వచ్చింది. కుర్రాడు స్థితి మంతుడు! మంచి హోదాలో కూడా వున్నాడు, కానీ సత్య పెళ్ళికి ఒప్పుకోవడం లేదు. నువ్వు ఎలాగైనా సరే, దానికి నచ్చచెప్పి ఒప్పించాలి. అందరి ఆడపిల్లలా అదికూడా పెళ్ళి చేసుకుని ఒక యింటికి యిల్లాలు అయి భార్యగా - తల్లిగా కళకళలాడుతూ వుంటే కళ్లారా చూడాలని నేనెంత తపిస్తున్నానో నువ్వు దాని బుర్రకి ఎక్కించాలి! అర్థం కాని

"రవీ! సత్య భయం నాకు తెలుసు! తనకి పెళ్ళయి దూరంగా వెళ్ళిపోతే - ఈ వార్ధక్యంలో వంటరితనంతో నేను బాధ పడతానేమోనని, కానీ అది సుఖంగా సంతోషంగా వుంటే ఆ తృప్తితో యీ వంటరితనం నేను భరించగలను. రవీ! యీ బంధువులు ఎంత హృదయం లేని వాళ్లో తెలుసా? సత్య తండ్రి - నా అన్నగారు-నా స్వంత అన్నగారు మధ్యాహ్నం వచ్చి నామీద నిందవేసి వెళ్లాడు తెలుసా! సత్యకి పెళ్ళి కావటం నాకిష్టం లేదుట!

యద్దనపూడి సులోచనారాణి


ఆదర్శాలు పెట్టుకుని పండంటి జీవితం ఎడారిలా చేసుకుంటుంటే అంతకుమించిన ఆవేదన దుఃఖం నాకేది వుందదని తెలిసేలా వివరించాలి నువ్వు!"

నా గుండెలు వేగంగా కొట్టుకోవటం మెల్లగా తగ్గింది.

సత్యతో నేను పెళ్ళిని గురించి ప్రస్తావించటమా! వారమ్మాయి నామాట మన్నిస్తుందన్న నమ్మకం ఏమిటి! అసలు ఆడవాళ్ళతో అంత నేర్పుగా మాట్లాడే అలవాటే లేదే నాకు!

సుభద్రమ్మగారు నిట్టూర్పు విడుస్తూ అన్నారు,

దూరం అయిపోతుందనే భయంతో నేనే దాన్ని పెళ్ళికి విముఖురాలిని చేస్తున్నానట! ఇంతకంటే అన్యాయం ఇంకేదయినా వుంటుందా! నిజం చెప్పాలంటే ప్రసాదు బ్రతికి వున్నప్పుడు కూడా వాడికంటే ప్రాణంగా నేను దాన్ని చూసుకున్నాను.' ఆవిడ కళ్ళు చెమర్చినాయి. "అన్నయ్య అన్నాడని నేను అంత బాధపడలేదనుకో. వాళ్ళ కయిపుకోత వాళ్ళది. సత్యయీడు పిల్లలు అంతా లక్షణంగా పెళ్ళిళ్ళు చేసుకుని సుఖంగా కాపురాలు చేసుకుంటూంటే - ఇది ఇలా విరాగిలా ఉంటే వాళ్ళకి వేదన కాదామరి!"



"మీరు సత్యతో అనలేదా మరి!"

"అన్నాను. ఎన్నో విధాల చెప్పాను. నేను చెప్పిన మాట అసలు అది సాంతం వింటేగా! నేను మొదలు పెట్టగానే 'ఇంక చాలత్తయ్యా' అంటూ వెళ్ళిపోతుందయ్యో ఆయన బ్రతికి ఉన్నప్పుడన్నా కాస్త కఠినంగా ప్రవర్తించగలిగేదాన్నేమో - కానీ ఇప్పుడు నావల్ల అసలు కావటంలేదు. అందుకే నిన్ను ఆశ్రయిస్తున్నాను రవీ!" సత్య నేలాగైనా యీ పెళ్ళికి ఒప్పించే భారం నీది! అది చాలా మంచి సంబంధం అతను సత్యని చూసి ఇష్టపడ్డాడు. కట్నం కానుకలు కూడా పెద్దగా కోరటం లేదు."

ప్రాతఃకాలంలో పచ్చికమీద మెరిసే మంచుబిందువులా స్వచ్ఛంగా, నిర్మలంగా ఉండే సత్య అంటే ఎవరు ఇష్టపడరు! నిష్కపటమూ, నిరాడంబరమూ అయిన మనసు ఆ ముఖంలో ప్రతిబింబిస్తూ వుంటుంది! ఆడవాళ్ళలో అర్థంకాని ఆడంబరము. గడసరితనం చూసి చూసి విసిగిపోయినమగవాళ్ళకి స్త్రీత్వంమూర్తీభవించినట్టు ఉండే సత్య నిజంగా పెద్ద పెన్నిధిలాగానే కన్పిస్తుంది!

"ఏమిటి ఆలోచిస్తున్నావు రవీ!' ఆవిడ అడిగారు.

పరధ్యాసగా వున్న నేను ఉలికిపాటుగా తలెత్తాను.

"ఏం లేదు, సత్యతో నేను చెబుతాను

కానీ నామాట మన్నిస్తుందనే నమ్మకం ఏమిటి అని ఆలోచిస్తున్నాను."

"సత్యకి నీ మాటంటే కాస్త గురి వుంది. ఫలానప్పుడు అని స్పష్టంగా చెప్పలేను కాని. చాలాసార్లు నీ అభిప్రాయాలని తను బలపరిచింది.

బాగుంది! నేను చెప్పిన ఏవో మాటలు సత్య బలపరిస్తే ఇక నా మాటమీద గురి ఉన్నట్టా! ఏమో! సత్యకి నాకూ మధ్య ఉన్న పరిచయం ఎక్కువగా ఒకరిపట్ల ఒకరికి వున్న గౌరవపు సరిహద్దుల్లోనే ఉందని నా నమ్మకం! కానీ యీ పరిధులు దాటే అధికారం నాకు సుభద్రమ్మగారే యిస్తున్నారు.

సాయంత్రం 5 గంటలకి సత్యని ఆ కాగితాలు ఇచ్చి ఆఫీసుకి పంపిస్తానని- అప్పుడు సత్యని కూర్చోపెట్టి పెళ్ళి విషయం ఎత్తమన్నారు. అవసరమైతే మందలించటానికి కూడా వెనుతీయవద్దన్నారు నేను సరేనని చెప్పి వచ్చేసాను.

సత్య సాయంత్రం వస్తూంది, ఇంకా నాలుగైదు గంటల వ్యవధి వుంది! సుభద్రమ్మగారి ఇంటినుండి వచ్చిన తర్వాత నాకు ఈ ఆలోచనతో పనిమీదకి మనసే

పోలేదు. సత్యకి నేను పెళ్ళిగురించి నచ్చ చెప్పాలి! అవసరమైతే చాలా సీరియస్‌గా కూడా మాట్లాడాలి. సత్య ఏమనుకుంటుందోనని వెరవకూడదు. ఎలాగైనా సరే సత్యని ఒప్పించాలి. సుభద్రమ్మగారు నా మీద నమ్మకం పెట్టుకున్నారు. ఆ నమ్మకాన్ని నేను వమ్ము చేయకూడదు. నేను పదే పదే నన్ను నేను హెచ్చరించుకోసాగాను.

చేతికున్న వాచీలో ముళ్ళు 4.30నుంచి 5 గంటలకి మారే లోపల అప్రయత్నంగా నాకు తెలియకుండానే కనీసం ఓ ఏడెనిమిది సార్లయినా టైమ్ గమనించి వుంటాను. టేబిల్‌మీద నా కెదురుగా ఉన్న కాగితాల మీద ధ్యానం నిల్పాలని ఎంతగానో ప్రయత్నించాను. కానీ సాధ్యం గాలేదు. సంతకాలు పెట్టాల్సిన కాగితాలు తీసి అవి చూసి సంతకాలు పెట్టసాగాను. సంతకాలు పెడుతూనే మణికట్టు కొద్దిగా ఎత్తి టైమ్ చూస్తూనే వున్నాను. వయసు వచ్చిన కొత్తలో ఆడపిల్లతో వంటరిగా మాట్లాడటానికి తడబడే 18 సంవత్సరాల కుర్రాడి మనసులా తికమక పడ్తున్న నన్ను చూసి నాకే చిరాకు వేసింది.

ఈ రోజు సత్యని నేను కొత్తగా చూస్తున్నానా! ఆ అమ్మాయితో కొత్తగా మాట్లాడుతున్నానా? లేక ఆ అమ్మాయితో చెప్పేది నా స్వ విషయమా! ఎందుకు నాకీ తడబాటు! నన్ను నేనే మందలించుకున్నాను. సత్య వస్తుంది! నేను ఆరిందాలా ఆ అమ్మాయి పెళ్ళి చేసుకోకపోతే వచ్చే కష్ట నిష్టూరాల గురించి లెక్చరిస్తాను ఆ లెక్చర్ ఘాటుగా, సూటిగా వాడిగా వుండేట్టు పదాలు ఎంచుకోసాగాను.

ఉన్నట్టుండి నవ్వు వినిపించింది!

ఉలిక్కిపడి తలెత్తిచూసాను! ఎప్పుడు వచ్చిందో సత్య!

గుమ్మం లోపలకి అడుగుపెట్టి కాస్త పక్కగా బొమ్మలా నిలబడి నవ్వుతూ నేను తలెత్తి చూడగానే మళ్ళీ ఫక్కుమని నవ్వింది.

"భలేవారే! మీరు పనిలో మునిగిపోతే ఇక మీకేం గుర్తుండదన్న మాట!" నవ్వుతూ నా కెదురుగా వచ్చి టేబిల్‌కి అటువైపు నిలబడ్డింది. నేను క్షణంలో సగంసేపు ఖంగారు పడ్డాను.

సత్య రావటం, నేను ఎంత మర్యాదగా రమ్మని ఆహ్వానించాలనుకోవటం అన్నీ గాలి కెగిరిపోయినాయి. సత్య రాకకోసం రెండు గంటలనుంచి ఎదురు చూస్తున్నానని బహుశా నేను చెప్పినా నమ్మదేమో! నా ముఖంలో కలవరపాటు చూసేమో సత్య అనునయంగా అంది.

"సారీ! మిమ్మల్ని డిస్టర్బ్ చేసినట్టున్నాను. ఎక్స్యూజ్‌మీ! ఒక్క నిముషం కంటే ఎక్కువ వుండను. ఇవిగో! ఆంటీ మీకీ కాగితాలు ఇచ్చిరమ్మంటే వచ్చాను" టేబిల్‌మీద బాగ్ పెట్టి తెరుస్తూ అంది.

నేను సంతకాలు పెడుతున్న కాగితాలు వదిలేసాను.

"కూర్చోండి!" అంటూ సత్యకి కుర్చీ చూపించి టేబిల్‌మీద (డోంట్ డిస్టర్బ్) అనే బోర్డ్ తీసుకుని బైటకి వెళ్ళాను. అది బైట తగిలించి తలుపులు దగ్గరేసి వచ్చాను.

సత్య నావైపు ఆశ్చర్యంగా చూసింది. కానీ నన్నేం ప్రశ్నించలేదు.

'మీకోసం రెండు మూడు గంటల నుంచి ఎదురు చూస్తున్నాను.

"ఐమీన్ ఈ కాగితాలకోసం" అంటూ ఆ కాగితాలు తీసుకున్నాను.

"నేను వెళతాను" అంది సత్య.

"కూర్చోండి. మీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి."

"నాతోనా!" ఆ మాట సత్య నోటితో అనలేదు. కానీ సోగగావున్న ఆ కళ్ళు చురుగ్గా ప్రశ్నించాయి నన్ను.

"ముందిది చెప్పండి. మీకు కాఫీ తెప్పించనా! టీ తెప్పించనా!"

"ఏమీవద్దు. నేనిప్పుడే త్రాగివచ్చాను."

"ఆల్‌రైట్! సరే. తాగమని బలవంతం చేయను. ఇంకో విషయంలో ఎలాగు మిమ్మల్ని బలవంతం చేయబోతున్నాను."

సత్య కళ్ళు రెపరెపలాడినాయి. ముఖం కొద్దిగా సీరియస్‌గా అయింది.

అయినా నవ్వుతూనే "ఏమిటి విశేషం? ఈ రోజు మీరు చాలా హుషారుగా వున్నారు." అంది.

"నిజంగానే హుషారుగా వుంది. ఎందుకంటే ఇవాళ నాకు ప్రమోషన్ వచ్చింది."

ప్రమోషనా!" ఆశ్చర్యంగా చూసింది.

"అవును. సుభద్రమ్మగారు యిచ్చారు."

"ఆంటీయా!" సత్య కళ్ళలో ఆశ్చర్యం రెట్టింపు అయింది.

"అవును. ఆంటీయే!"

"ఏమిటో నేను తెలుసుకోవచ్చునా!" ఆ కళ్ళలో కుతూహలం నాకు వక్రంగా చక్కలిగింతలు పెట్టినట్టే వుంది.

"ఆ! మిమ్మల్ని చివాట్లు పెట్టే అధికారం నాకు అప్పగించా రావిడ!"

"నన్నా! చివాట్లా!" సత్య నమ్మలేనట్టు చూసింది.

"అవును. మిమ్మల్నే; సత్యా-" క్షణం సేపు ఆగాను.

నాకెంత నవ్వులాటగా మాట్లాడాలను కున్నా నా కంఠం సీరియస్‌గానే పల్కింది.

"ఊ! ఆగారే! కానివ్వండి! మొదలు పెట్టేయండి: ఎంతసేపు? పావుగంటా? అరగంటా-గంటా! అరె! నేను బాగ్‌లో కాసిని చాకలెట్లువోసి తెచ్చుకున్నా బాగుండేదే! తింటూ కూర్చుకొంటే" సత్య కళ్ళలో నేనెప్పుడూ చూడని కంటి తీవ్రత కనిపించింది.

"చీవాట్లు ఎందుకో మొదట కారణం తెలుసుకోవాలని మీకు లేదా?"

"ఊహూ! అత్తయ్యా కాని, మీరుకాని కారణం లేందే ఏపనీ చేయరని నాకు తెలుసు! నన్నానిడ చివాట్లు వేయమనడం అందుకు మీరు వెంటనే సమ్మతించడం జరిగిందంటే తప్పకుండా నావల్ల ఏదో పొరపాటే జరిగివుంటుంది."

"థాంక్స్!"

"ఎందుకు?"

"మీ ఆంటీతో సమానమైన హోదా యిచ్చి నన్ను గౌరవిస్తున్నందుకు" సత్య కళ్లు ఎందుకో కాని నా ముఖంలోకి క్షణం సేపు పరిశీలనగా చూశాయి. ఆ తర్వాత మెల్లగా చేతిలోవున్న బాగ్‌మీదకి మళ్ళి నాయి.

"సత్యా! నువ్వు ఇచ్చిన ఆ అధికారం లోనే ఈ పూట నీకీ మాట చెప్పాలను కుంటున్నాను."

"చెప్పండి. దానికింత ఉపోద్ఘాతం దేనికి?"

"సత్యా! బొంబాయినుంచి వచ్చిన సంబంధం అంగీకరించేలా చేస్తావని మీ ఆంటీకి మాట యిచ్చాను."

సత్య చివ్వున తలెత్తి చూసింది!

నేను గతుక్కు మన్నాను! సత్య ముఖంలో ఉన్న వుల్లాసం వూదేశినట్టు ఆరిపోయింది. పరధ్యానగా వున్న వాడిని చాచి చెంపమీద కొడితె లిప్తపాటు దిమ్మెరపోయి విమూఢులై చూసినట్టుంది ఆ! చూపు!

నేను క్షణంసేపు మాటల కోసం తడుముకోవాల్సి వచ్చింది.

కుర్చీలోనుంచి లేచివచ్చి సత్యకి కాస్త దగ్గరగా టేబిల్ మీద కూర్చున్నాను నేను.

"సత్యా! మనద్దరం స్నేహితులంగా- అరమరికలు లేకుండా. హృదయాలు విప్పి మాట్లాడుకుందాం! బొంబాయి నుంచి వచ్చిన సంబంధం చాలా మంచిదని చెబు తున్నారావిడ! నీకేమిటి అభ్యంతరం? పెళ్ళిమీద నీ కసలు విముఖత్వం దేనికి?"

సత్య తనకి అభిముఖంగా వున్న ఖాళీ కుర్చీ వైపు చూస్తోంది. ఆ చూపులు శూన్యంలో చిక్కడినట్టుగా వున్నాయి.

ఆ అమ్మాయి చేతిని నా చేతిలోకి తీసుకోవాల్న కోర్కె-ని-అదిమిపట్టి నిగ్ర హించుకున్నాను. మళ్ళి మళ్ళీ అదే భావం సత్య కూర్చోవటంలో, మాట్లాడంలో - మూర్తీభవించిన స్త్రీత్వం. ఈ అమ్మాయి పెద్ద సౌందర్యవతి కానిమాట నిజమే కానీ ఆ రూపులో గులాబీపువ్వులాటి నాజూకుతనం వుంది.

"చెప్పు సత్యా! పెళ్ళి వద్దనడానికి అసలు కారణం ఏమిటి?"

"అత్తయ్యకు దూరం కావటం ఇష్టం లేదు" అంది. గత స్మృతులు వేటిల్లోనో చిక్కడిపోయి వాటిల్లో మరీ యివతలకి రావడానికి పెనుగులాడుతున్న మనిషిలా అంది.

"యిది ఒక కారణం మాత్రమే అని పిస్తోంది. నీకు పెళ్ళయినంత మాత్రాన ఆవిడ ఎందుకు దూరం అవుతారు? ఆవిడ నీ దగ్గర వచ్చి వుండవచ్చు. అప్పుడప్పుడు నువ్వు ఆవిడ దగ్గరికి వస్తూ వుండవచ్చు."

సత్య నా వైపు తిరిగింది. నా ముఖం లోకి చూస్తూ వుదాసీనంగా అంది -

"ఆవిడ ఒక్కరూ అయితే అలాగే చేసేదేమో. కానీ యీ ప్రెస్, యీ గొడవ వున్నంతకాలం ఆవిడ యీ వూరు వదిలి పెట్టి ఎక్కడికీ రాదు. నే నందుకే మొన్న శాంతి కొంటానంటే ప్రోత్సాహించాను. మీరు పత్రికని అమ్మకుండా చేసి ఆ మార్గం మూసేశారు."

నేను నిశ్చేష్టుడినయ్యాను.

ఒక్క నిముషం సమాధానం చెప్పలే నట్టు చూసాను.

సత్య నాకు వివరిస్తున్నట్టుగా అంది -

"అంతేకాదు. నేను కోరుకునేది యింకోటి కూడ వుంది. నేను పెళ్ళి అనేది చేసుకుంటే నాకు కాబోయే భర్త అత్తయ్యని కన్నతల్లిలా చూసుకోగలిగి వుండాలి. ఆ వ్యక్తి పెళ్ళి చేసుకోబోయేముందు నాలో జీర్ణించుకుపోయిన బావ జ్ఞాపకాలు తుడిచిపెట్టేయగలిగిన సమర్థుడై వుండాలి. మనసులో ఒకరి జ్ఞాపకాలు వేధిస్తూంటే యింకొకరితో శారీరకంగా, యాంత్రికంగా జీవించడం నావల్ల అయ్యే పని కాదు. మీరే చెప్పండి - యిది సబబే నంటారా. అవతలి వ్యక్తిని అన్యాయం చేయడం కాదా?"

"సత్యా!"

"అత్తయ్యకి యివేవీ అర్థం కావు, పెళ్ళి అయితే యివన్నీ పోతాయంటుంది. కాని పెళ్ళయితే లేని సమస్యలు ఎదురౌతాయని నా భయం. అత్తయ్య, అమ్మా-నాన్న అందరూ సాటి ఆడపిల్లలతో పోల్చుకుంటారే తప్ప - ఆ సాటి ఆడ పిల్లలకి నాకూ ఎంత వ్యత్యాసముందో గమనించరు. అంతేకాదు. బావా-నేనూ కలిసి కొన్ని పనులు చేయాలనుకున్నాం, వాటిల్లో ముఖ్యమైంది నర్సింగ్ హోమ్ తెరిచి బీద-సాదలకి వైద్యం చేయటం. ఇప్పుడు బావ లేడు. ఆ బాధ్యత, ఆ భారం నా మీద రెట్టింపుగా ఉన్నాయని, బావ కలలు కన్న ధ్యేయం నిర్వర్తించ డం నా కర్తవ్యంగా భావిస్తున్నానని వాళ్ళెందుకు అర్థం చేసుకోరు. నేను ఎన్నిసార్లు చెప్తాను. పెళ్ళి విషయంలో పదేపదే నన్ను యిరుకున పెట్టవద్దని. నా అభిప్రాయం అంత స్పష్టంగా చెప్పినా కూడ ఎవరెవరినో పిలుస్తారు. వాళ్లు కాస్త ఊ అనగానే యిక నా మీద దండయాత్ర మొదలుపెడ్తారు. యిదివరకు అంటి దగ్గర నాకు కాస్త చనువు వుండేది యీ విషయాలు చెప్పటానికి. ఇప్పుడు ఆవిడ కూడ అమ్మ-నాన్నలతో కల్సిపోయింది."

"సత్యా! ఆవిడ కోరేది నీ సుఖం అన్న సంగతి మరచిపోకు."

"తెలుసు. కాని నా మనసు కూడా అంటీ అర్థం చేసుకుంటే బాగుండునని పిస్తుంది."

"ఆవిడ అర్థంచేసుకోలేక కాదు సత్యా! కానీ ఆవిడ కర్తవ్యం కూడా కొంత వుంది కదా!"

సత్య నవ్వింది. కొద్దిసేపటిక్రితం పాలిపోయినట్లున్న ఆ ముఖంలోకి కాస్త మళ్ళీ కాంతి తిరిగి వచ్చింది.

"సరే. అత్తయ్య కర్తవ్యం నెర వేరింది. మీ కర్తవ్యం మీరు నెరవేర్చారు అయినాయా మీ చివాట్లు. మరి నేను వెళ్ళనా?"

"సత్యా! యిందులో నన్ను పొర పాటుగా అర్థం చేసుకోవు గదా?"

"మిమ్మల్నా, ఎందుకు? అత్తయ్యకి మీరె నా యీ బాధని కాస్త విడమర్చి చెబితే సంతోషిస్తాను, మీకు ఆజన్మాంతం కృతజ్ఞురాలిగా వుంటాను."

"నా శక్తిమేర ప్రయత్నిస్తానుసత్యా."

"అలాగే నా కేమటో నిజంగా నీర సంగా అనిపిస్తోంది. మీరు కాఫీ యిప్పిస్తే ఆనందంగా తాగుతాను."

"ఇప్పుడే ఒక్క క్షణం కూర్చో" నేను లేచి బైటకి వెళ్ళాను.

(యింకా వుంది,)

జ్యోతి చిన్న కథల పోటి

నేటి నాగరికతా ప్రపంచంలో స్త్రీ విలువ ఎంత వరకు ఎదిగింది?
స్త్రీ పాత్ర వివిధ కోణాల్లో సాటి స్త్రీల పురోభివృద్ధికి తోడ్పడుతూందా?
లేక నిరోధకశక్తిగా అడ్డు తగులుతూందా?

ఎలా?

పవిత్ర దేవాలయాలు, వినోదాన్నిచ్చే సినిమా హాలులు. శుభకార్యాలను సూచించే పేరంటములు. విలువైన కాలం వృధాకాకుండా వుండే క్లబ్బులు స్వజాతిని గురించి ముచ్చటించుకునేందుకు స్త్రీలకు తోడ్పడంలో ఎంత వరకు సహకరిస్తున్నాయి?

ఇదే యీతి వృత్తం!

నిబంధనలు మామూలే! —మేనేజింగ్ ఎడిటర్.

సినిమా

పెళ్ళికుమారుడు నాగేశ్వరరావుకు
కారు ప్రమాదం

పచ్చని తోరణాలతో, పెళ్ళి సందడితో ఆ యిల్లంతా కళకళ లాడుతోంది. ఒక్కగా నొక్క కూతురికి నచ్చిన, మెచ్చిన వరుడు లభించాడన్న మహదానందంతో శేఖర్ మురిసి, మైమరచి పోతున్నాడు.

రతీదేవిలాటి అందాల రాధ—పెళ్ళి కూతురుగా ముచ్చటగా ముస్తాబై వికసిత మందారంలా వుంది. తన తియ్యని కలలు నిజమయ్యే ఘడియలు క్షణాల్లో రానున్న వన్న ఆశా, ఆనందాలతో మురిసిపోతోంది.

విధి బలీయమైంది.

పెళ్ళికి వస్తూన్న వరుడు రాజా—దారిలో కారు ప్రమాదంలో చనిపోయా డన్న దుర్వార్తకు — మిన్ను విరిగి మీద పడినట్లయింది రాధకు. కెవ్వున కేకవేసి శిలా ప్రతి మలా శూన్యంలోకి చూస్తూండి పోయింది.

ఆ చూపుల్లో....తన చినాటి బొమ్మల పెళ్ళిలో రాజాకూ తనకూజ రిగిన పెళ్ళి- ఆ పెళ్ళికి పల్లకిలో ముసి ముసి నవ్వులతో వచ్చిన పెళ్ళికొడుకు రాజా—మధుర స్మృతులు తరంగాలుగా ఉవ్వెత్తున స్ఫురణకు రాగా-ఆనాడు పాడిన బొమ్మల పెళ్ళి పాట—తనకు తెలీకుండానే రాధ పెదిమల నుండి వెలువడింది. గుండె వ్రయ్యలయి కుమిలిపోతున్న తండ్రి శేఖర్ 'అమ్మా' అంటూ రాధను గుండెకు హత్తుకున్నాడు.

రాతి గుండెను సైతం ద్రవింపజేసే ఈ విషాద దృశ్యం—విశ్వ భారతి ప్రొడక్షన్స్‌వారి తొలి చిత్రం "శ్రీమంతుడు" లోనిది.

రాధగా జమున. రాజాగా నాగేశ్వర రావు, శేఖర్‌గా గుమ్మడి అద్భుతంగా నటిస్తున్న ఈ సన్నివేశాన్ని ప్రేక్షకుల హృదయాల్లో హత్తుకుపోయేలా— కాంగ్రొత్త పోకడల్లో దర్శకులు ప్రత్యగాత్మ ప్రతిభావంతంగా చిత్రీకరించారు

శరవేగంతో నిర్మిత మవుతున్న యీ చిత్రం—ఫిబ్రవరిలో జరిగిన షూటింగ్‌తో 12 రీళ్లు పూర్తయింది. ఇప్పటికి చిత్రీక

చల్లనివెన్నెలలో నా ఒడిలో నిదురపో-అల్లరి మానుకొని నా మదిలో ఒదిగిపో



విశ్వభారతి ప్రొడక్షన్స్‌వారి "శ్రీమంతుడు" లో జమున, నాగేశ్వరరావు.

రింపబడిన ఆరుపాటలు గాక మరో రెండు పాటలను మార్చి నెలలో చిత్రీకరించ నున్నారు. సంగీత దర్శకులు టి. చలపతి రావు—పసందైన నరాగాలను కూర్చు న్నారు.


వినూత్న కథా సంవిధానికి—చక్కని సెంటిమెంటును మేళవించి—నవరస భరి తంగా మలుచుతున్న ఈ చిత్రంలో—

నాగేశ్వరరావు. జమున, గుమ్మడి, సూర్యకాంతం. రమణారెడ్డి, రాజబాబు, జయకుమారి, ఝాన్సీ, రావి కొండలరావు. సాక్షి రంగారావు, మాష్టర్ ఆదినారాయణ బేబి శ్రీదేవి మున్నగువారు ప్రధాన తారా గణం.

కథ, మాటలు: ముళ్ళపూడి వెంకట రమణ; పాటలు: దాశరథి. ఆరుద్ర. కొస రాజు. పి. నారాయణ రెడ్డి, సంగీతం: టి, చలపతిరావు; ఛాయ: కె. ఎస్. రామకృష్ణ, కూర్పు: పి. శ్రీహరిరావు: అసోపియేట్ డైరెక్టర్: కె. సుబ్బారావు: నిర్మాత: జి రాధాకృష్ణమూర్తి, దర్శకులు: కె. ప్రత్య గాత్మ: విడుదల: నవయుగ.

సవితచిత్ర "చిట్టి తల్లి"

జి కె మూర్తి దర్శకత్వంలో తయా



అన్నపూర్ణా ఆర్ట్స్ 'అమాయకురాలు' లో శారద, రమణమూర్తి.

రవుతున్న సాంఘిక చిత్రం తొమ్మిది రీళ్ళకు పైగా పూర్తయింది ఏప్రిల్ నెలా ఖరులో విడుదల కానున్న ఈ చిత్రంలో బేబిరాణి చిట్టితల్లిగా నటిస్తుంది. హరనాధ్, భారతి నాయక నాయకులుగా నటిస్తున్న ఈ చిత్రంలో కె. వి. నాగేశ్వరరావు, త్యాగరాజు, రాజబాబు, పెరుమాళ్లు, సాక్షి రంగారావు, రమాప్రభ, ఛాయాదేవి, జయకుమారి, ఉషాకుమారి మున్నగువారు నటించారు. నారాయణరెడ్డి, జి. కె. మూర్తి రచించిన గీతాలకు విజయకృష్ణమూర్తి సంగీతం— ఆంధ్రలో యీ చిత్రాన్ని కుమారస్వామి పిక్చర్స్ వారు విడుదల చేస్తున్నారు. నిర్మాతలు: కె. అప్పయ్య శాస్త్రి.

వాణీ మూవీస్

నిర్మాత అరుణాచలం నిర్మిస్తున్న ఈ సాంఘికం దాదాపు అయిదు రీళ్ళకు పైగా పూర్తయింది. హరనాథ్, రాజశ్రీ ముఖ్య పాత్రలలో నున్న యీ చిత్రంలో రమణమూర్తి, చంద్రమోహన్, కె. వి. నాగేశ్వరరావు, కె. వి. చలం. సాక్షి రంగారావు, నాగయ్య, సంధ్యారాణి. అనిత, జూ॥ కాంచన మొదలయినవారు నటిస్తున్నారు. రచన దర్శకత్వం! జి. కె. మూర్తి, కెమెరా: మోహన్, సంగీతం



సవిత చిత్ర "చిట్టి తల్లి" లో కె. వి. నాగేశ్వరరావు, జయకుమారి.

విజయా క్రిష్ణమూర్తి, నిర్మాణ పర్యవేక్షణ: పి. యస్. విజయకుమార్

జగత్ మొనగాళ్ళు

భారతదేశ సరిహద్దుల్లో శత్రుసేనలు పొంచి యున్నాయి. దేశంలో దుష్టశక్తులు ప్రబలిపోయాయి. హత్యలు బ్యాంకు దోపిడీలు, రైళ్ళను కొల్లగొట్టడం లాంటి అనే అరాచకాలు విలయతాండవం చేస్తున్నాయి. ప్రాణాలను సైతం లెక్కచేయక శత్రువుల దాడి నెదుర్కొంటున్న భారతీయ సైనికులకు ఆహార పదార్థాలు మోసుకు వెళ్తున్న రైలు ప్రతాప్ జగ్గు, మధు జాని మొదలగు బృందం కళ్ళ బడింది. డైనమైట్ పెట్టి ఆ గూడ్సు బండిని పేల్చి వేయటానికి ప్రయత్నాలు చేస్తున్నారు ఈ విషయం ముందుగానే గ్రహించిన సీత అవిటిదైనా



యుగంధర్ ఆర్ట్స్ సమర్పించు
"జగత్ మొనగాళ్ళు" లో
కాంచన (జూనియర్)

ధైర్యంగా వెళ్ళి వారి ప్రయత్నాలు భగ్నం చేస్తుంది. భారతదేశం స్వాతంత్ర్య సిద్ధి పొందటానికి ఎవరెవరు త్యాగాలు చేసి ఆత్మార్పణ మొనర్చుకున్నారో వివరిస్తుంది. దేశభక్తికున్న విలువ ఎంత గొప్పదో తెలుపుతుంది.

"ధాత్రిని ప్రియ జననిగ తలచరా
మంచియె మానవుడని తెలియురా
ఇది రమ్య మాతృభూమి
ఇది ధర్మ జన్మభూమి,
ఈ పుడమి దోచు స్వార్థపరుల
గుండె దూసి పేల్చరా
దుష్టజనుల పీచమడచి
గుంపు పేల్చి కూల్చరా ॥ఇది రమ్య॥

ఈ దేశభక్తి ప్రబోధాత్మక గేయం శ్రీశ్రీ రచించగా వసంత వీనులవిందుగా గానం చేశారు. సంగీత దర్శకులు సత్యం ఈ పాటను యుగంధర్ ఆర్ట్సువారి "జగత్ మొనగాళ్ళు" చిత్రానికి గాను ప్రత్యేక శ్రద్ధతో స్వరపరిచారు. కథ: ఎ. ఎల్. ఎ. నాయుడు, మాటలు: అనిసెట్టి, పాటలు: శ్రీశ్రీ. కూర్పు: హరినారాయణ: సహనిర్మాత; కొసరాజు సుబ్బారావు, నిర్మాత: వై. సుశీల్‌చౌదరి, దర్శకత్వం: గోపీనాథ్.

అందాల అందగాడు
చక్కదనాల చిన్నది

అందాల పూలతోటలో ఓ అందగాడు. చెట్లకు నీళ్ళు పోస్తున్నాడు. చందమామలాటి చక్కదనాల చిన్నది సోయగాలు చిమ్ముతూ వచ్చింది. చిరునవ్వుగ చూశాడు చిన్నవాడు. ఏం కావాలంటు చిలిపిగా ప్రశ్నించింది చిన్నది.

"నవ్వు కావాలి, నీ నవ్వు కావాలి'
రాగయుక్తంగా అన్నాడు అందగాడు.

"నీ తోటి వుండాలి, నీ నవ్వు తుండాలి"

గొంతు కలిపింది - ఆ అమ్మాయి కమ్మని కోకిల స్వరంతో. ఆ ప్రేమ పాట కలిసినట్లే ఆ ఇద్దరు హత్తుకు పోయారు అలా....అలా....

మనోజ్ఞమైన ఈ సమ్మోహన సన్నివేశం - భానూ మూవీస్ వారి "మాతృ ప్రేమ" చిత్రంలోనిది.

చిన్నవాడుగా శోభన్‌బాబు, చిన్నదిగా చంద్రకళ మనోహరంగా అభినయించిన ఈ దృశ్యాన్ని అవుట్‌డోర్‌లో దర్శకులు టి. మాధవరావు మనోరంజకంగా చిత్రీకరించారు. ఈ యుగళ గీతికకు తంగప్ప నృత్యదర్శకత్వం వహించారు.

ఆత్రేయ పసందుగా రచించిన ఈ గీతానికి ఆబాలగోపాలం - ఆలాపించేంత చక్కని సరాగాలను సంగీత దర్శకులు కె. వి. మహదేవన్ ఏర్పరచుకూర్చారు. మధుర గాయనీగాయకులు సుశీల, ఘంటసాల పాడగా విజయా గార్డెన్స్‌లో రికార్డు చేశారు,


ఫిబ్రవరి మూడవ వారంలో జరిగిన యీ అవుట్‌డోర్ షూటింగ్‌లో - హాస్య జంటగా రాజబాబు. సంధ్యారాణిపై చక్కని నవ్వుల దృశ్యాన్ని ప్రేక్షకులు కడుపుబ్బ నవ్వేలా దృశ్యీకరించారు. పెరుమాళ్లు: ఇంటర. బేబి సెల్వంలు యీ షెడ్యూలులో పాల్గొన్నారు.

విలువైన ప్రతి నిముషాన్ని వృధా కానీయకుండా ప్రతి ఫ్రేమ్‌లోనూ సహజత్వం వుట్టిపడేలా చిత్రించడమే గాక ఒక యుగళ గీతిని - ఒకే ఒక కాల్ షీట్‌లో సమర్ధవంతంగా చిత్రీకరించిన ఘనత దర్శకులు మాధవరావుకే దక్కుతుంది. ఆయన ప్రతిభకు మరో తార్కాణం. అతి తక్కువ వ్యవధిలో సగం నిర్మాణమైన ఈ చిత్రం తదుపరి షెడ్యూలు మార్చి రెండవ వారంలో జరుగుతుంది.



పి. యస్. ఆర్. పిక్చర్స్
'విక్రమార్క విజయం' లో ధనశ్రీ.

శ్రీ పొతకమూరి సుబ్బారాయుడు సమర్పిస్తున్న ఈ చిత్రంలో ప్రధాన తారాగణం: సావిత్రి. శోభన్‌బాబు, చంద్రకళ నాగభూషణం, ప్రభాకరరెడ్డి, రాజబాబు,



వాణీ మూవీస్‌వారి తొలిచిత్రంలో నాయక నాయికలు హరనాథ్-రాజశ్రీ.

ఎ. హెచ్. నారాయణరావు, రాధా కుమారి. పెరుమాళ్ళు, పొతకమూరి నాగభూషణం, మాష్టర్ విశ్వేశ్వరరావు మొదలగువారు.

కథ: మద్దిమట్ల సూరి; ట్రీట్‌మెంటు: ఎన్. జగన్నాథ్. మాటలు, పాటలు: ఆచార్య ఆత్రేయ; సంగీతం: కె. వి. మహదేవన్: ఛాయ: ఎం. కె. రాజు; మునీర్ అహ్మద్: ప్రొడక్షన్ మేనేజర్: కె చలపతిరావు: నిర్మాణ నిర్వహణ: పొతకమూరి నాగభూషణం: సహకార దర్శకులు: జి. రామమోహనరావు, నిర్మాతలు: డి. వివేకానందరెడ్డి, రుద్రరాజు

సీతారామరాజు, దర్శకులు. టి. మాధవ రావు.

రివాల్వర్ రాణి


అనగనగా ముగ్గు రన్నదములు. నాగు, జగ్గు శేషు మస్తుగా తింటారు. మజాగా, పోట్లాడతారు కాస్త ఖాళీ దొరికితే, మధువు మగువలతో మత్తెక్కి పోతుంటారు అడ్డ దారులలో అర్జించడం, అలవాటయి పోయింది. రాజ బటులకు దూరంగా ఉంటారు.


వాళ్లకో బావగారు—విక్రమ్ పేరకు తగ్గట్టే ధైర్య సాహసాలు కలవా డు. బావమరదులను ఒక తాటిమీద నడిపిస్తుంటాడు. అతని మాట వాళ్ళకు రాజాజ్ఞ.

గుట్టుగా, గౌరవంగా కాలంగడుపుతూ ఉన్న ఒక తమ్ముడ్ని పదిలంగా పెంచుతూ ఒక ఇంటివాడ్ని చేయాలని తాపత్రాయ పడుతోంది రాణి ఆ కన్నెపడుచు కొంగు పట్టుకుని కోరిగాలాడారు అన్నదమ్ములు ముగ్గురు ఆమె తమ్ముడు చిన్నాజీ అదును కొచ్చి అదుకున్నాడు కాని.

కాల సర్పాలముందు పసికుంక ఎం

జి. ఆర్. ప్రొడక్షన్స్ 'రాజకోట రహస్యం'లో
నాగయ్య. రామారావు. దేవిక





విశ్వభారతి ప్రకపాన్సు వారి చిత్రం 'శ్రీమంతుడు'' లో
సూర్యకాంతం, గుమ్మడి, ఝాన్సీ

కాటేశాయి. కాల గర్భంలో కలిసిపో యాడు చిన్నాజీ. ఆ కిరాతక దృశ్యాన్ని కళ్లారా చూసింది రాణి. కక్ష తీర్చుకుంటా నని కంకణం కట్టింది.


కన్నెపడుచు రాణి, రివాల్వర్ రాణిగా మారిపోయింది. ఆమె పగ సాధించ గలదా?....

ఈ పాత్రలు శ్రీ వై. వి. రావు రవి చిత్ర ఫిల్మ్స్ బేనర్లో నిర్మిస్తున్న 'రివా ల్వర్ రాణి' లో కనిపిస్తాయి. రాణిగా విజయలలిత. విక్రమ్‌గా సత్యనారాయణ! అన్నదములు నాగు, జగ్గు, శేషులుగా, రావు గోపాలరావు. యస్. వి. రామదాస్ జగ్గరావు పాత్రలు పోషిస్తున్నారు.

యీ చిత్రానికి దర్శకుడు కె. వి. యస్ కుటుంబరావు కెమెరా: దేవరాజు: సంగీతం సత్యం:

'సిసింద్రి చిట్టిబాబు'

జమిందారు, బంగారు గాజులు ధర్మ దాత వంటి ఉత్తమ శతదినోత్సవ చిత్రాల నిర్మాతగా ఆంధ్ర ప్రజల అభినందనలు పొందిన శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి తదు



లక్ష్మీకళా చిత్ర 'రైతు బిడ్డ' లో జగ్గయ్య, సత్యనారాయణ, రామారావు.

వరి చిత్రంగా "పిసిండ్రి చిట్టి బాబు" ను నిర్మిస్తున్నారు.

రవీంద్ర ఆర్టు బేనరుతో నిర్మిస్తున్న ఈ చిత్రం పాటల రికార్డింగ్ వాహినీ స్టూడియోస్‌లో ఫిబ్రవరిలో 15 న అత్యుత్సాహంగా ప్రారంభమయింది. పి. నారాయణ రెడ్డి వ్రాసిన.. "చిట్టిబాబు చిన్నారి బాబు కలలు పండుగని నిదురించరా' అనే పాటకు సంగీత దర్శకుడు టివి చలపతిరావు హాయిని గొల్పే సరిగమలు కూర్చారు. నేపద్య గాయని పి. సుశీల హృదయ రంజకంగా పాడింది. పి, నారాయణరెడ్డి వ్రాసిన ఆరు పాటల్లోను మూడు పాటలను ఘంటసాల. పి సుశీల, ఎల్ ఆర్. ఈశ్వరి పాడగా సౌండ్ ఇంజనీర్ వి. శివరాం రికార్డింగ్ చేశారు.

తొలి షెడ్యూలు షూటింగ్—ఫిబ్రవరి 20 నుండి అవుట్‌డోర్‌లో ప్రారంభమవుతుంది. మూడు రోజులు జరిగే యీ షెడ్యూలు-శ్రీశ్రీ రెండు పాటలను హీరో శోభన్‌బాబు, హీరోయిన్ శారదలపై రంగు రంగుల్లో నేత్ర పర్వంగా చిత్రీకరిస్తున్నారు.

తరతరాలుగా తీరని సందేహంగావున్న మనిషి పునర్జన్మ సమస్య—అతి చక్కని గ్రామీణ ఇతివృత్తంగల యీ చిత్రానికి దర్శకులు ఎ. సంజీవి.

జూన్ 15 నాటికి విడుదల చేయాలని నిర్మాత శరవేగంతో సన్నాహాలు గావిస్తున్నారు.

శోభన్‌బాబు, శారదా, గుమ్మడి సూర్యకాంతం, అల్లు రామలింగయ్య, జ్యోతిలక్ష్మి. మాస్టర్ ప్రభాకర్- బాలరాజు కథ ఫేం—మొదలగువారు నటీనటులు.

కథ మాటలు పినిసెట్టి పాటలు: పి. నారాయణరెడ్డి, సంగీతం చలపతిరావు ఛాయ ఎస్. వెంకటరత్నం: సహాయ నిర్మాత టి ఎల్ బాబు నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి దర్శకులు: ఎ. సంజీవి.

రామకృష్ణ పరమహంస సూక్తులు

దేవుడు రెండుసార్లు నవ్వాడు. ఒకనాడు ఒక అబ్బాయికి జబ్బు చేసింది. వైద్యుణ్ణి పిలిచారు. ఏడుస్తున్న వాళ్ళమ్మతో "మీ అబ్బాయికేం భయం లేదు. నేను మందిచ్చి నయం చేస్తాకద" అన్నాడు వైద్యుడు. "వాడి ప్రాణాలు నేను తీసుకు వెళదామనుకుంటే అంతా వీడి చేతుల్లోనే ఉన్నట్లు ఏమిటిలా పిచ్చిగా ఈ వైద్యుడు" అని నవ్వుకున్నాడు దేవుడు.

ఒకనాడు ఒక ఇద్దరన్నదమ్ములు పొలం పంచుకోటానికి తగాదా పడుతున్నారు. చివరకి "ఈ పక్క నాది ఆ పక్క నీది" అని పంచుకున్నారు. ఇది విన్న దేముడు "మొత్తం ప్రపంచమంతా నాదైతే అజ్ఞానంలోపడి వాళ్ళు వీళ్ళు ఇలా తన్నుకుంటారేమిటి" అని మరోసారి నవ్వుకున్నాడు దేముడు.

సేకరణ

కీ॥ శే॥ వి. వి. రాఘవయ్య